శ్రీ సద్గురుభ్యోనమః

శక్తిత్రయ విలాసకంబైన

ద్ధనిర్గుణతత్త్వ - పరమతత్త్వ - ప్రబోధము

ఆగమ నిగమోపనిషద్ సాగర సంశోధితులు

కందపద్య - కందార్థ గ్రంథ రచయిత

మద్రాజాధిరాజ మహారాజయోగీంద్రులు - శ్రీమద్భాగవతుల కృష్ణప్రభువులు



భావార్థ - విశేషార్థ రచయిత

సమిష్టి బోధానంద శ్రీ ఉప్పలంచి కృష్ణమూర్తి



పరిచయం

సమిష్టి బోధానంద

శ్రీ ఉప్పలంచి కృష్ణమూర్తి గారు

లాలాపేట, సికింద్రాబాద్.

శ్రీమతి గౌరమాంబ సమేత బోధానంద శ్రీ ఉప్పలంచి రామయ్యార్యుంవారి గర్భవానమున తే. 6-8-1943లో జన్మించారు. విద్యాభ్యాసం చేస్తూ బి.కాం. పట్టాపొంది. హైదరాబాదు ఏజెబెస్టాస్ సెమ్మెంట్ ప్రొడక్ట్ డివిజినల్ మేనేజరుకు పెర్సనల్ అసిస్టెంటుగా చేరారు. మాతా పితరుల ఆధ్యాత్మికత పసితనం నుంచే అలవర్చుకొని తే. 8-11-1963 కార్తీక శుద్ధ పౌర్ణమి రోజున విద్యానంద శ్రీ కొండూరి సీతయ్యార్యుల వద్ద ఉపదేశం పొందారు. అటుపైన అష్టతను నిరసనానంద శ్రీ పల్లెం కోటిలింగార్యుల బోధలో సుశిక్షితులై, తే. 27-7-1974లో బోధాధికారం పొందారు. శ్రీ మత్కల్యాణ లక్ష్మణ ప్రభు మందిర నిర్వాహకత్వంలో ట్రస్టుబోర్డు మెంబరుగా తే. 12-8-1973లో చేరి, స్వచ్ఛమైన సేవలందిస్తూ సభా నిర్వాహకులుగా గ్రంథ ప్రచురణ సంపాదకులుగా, ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ తే. 19-4-1998లో అధ్యక్షులయ్యారు. మందిర జీర్ణోద్ధరణకు పూనుకున్న సమయంలో తే 19-1-2004లో జరిగిన సర్వసభ్య సమావేశంలో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

అచల పరిపూర్ణసిద్ధాంత సాంప్రదాయానికి సేవచేయాలనే సంకల్పంతో 1983లో ఉద్యోగానికి రాజీనామా చేసి, మందిరానికి సేవలు అందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాక, రాష్ట్రాంతరంగా పర్యటించి 9 సూత్రాలు ప్రణాళికను క్రమబద్ధంచేశారు. వీరి గురుసేవకు, సాంప్రదాయక పరిరక్షణకు, మందిర జీర్ణోద్ధరణకు చేసిన కృషిని అభినందించి అనేక సన్మానాలు, సత్కారాలు పొందారు.

మన గురుసాంప్రదాయక పరిరక్షణలో శ్రీ లక్ష్మణ ప్రభువు మందిరము శిక్షణా నిలయంగా తీర్చిదిద్దడానికై ప్రస్తుతం సాంప్రదాయక పురాతన అచల గ్రంథాలు, రచనలు, పరిశోధించి ప్రబోధలు సాగిస్తూ, శిక్షణా తరగతులు, జ్ఞానయోగాభ్యాసం చేయిస్తున్నారు. సాంప్రదాయం ఉచ్ఛస్థితిలో నిలుపడానికి పాటుపడుతున్నారు.

శ్రీమద్భాగవత శ్రీ కృష్ణదేశికప్రభు - శతవార్షికారాధన సందర్భము

తే॥ 1-11-1976 నుండి 5-11-1976

రాజమండ్రి శ్రీ రామేన ఆదినారాయణ గారి అధ్యక్షతన సభా కార్యక్రమము



వేదికపైనున్న ముఖ్యులు - శ్రీ గుండా ఈశ్వరయ్య, శ్రీ కొండోజు బ్రహ్మానందం,
శ్రీ పోతెల్లి బాలదాసు, శ్రీ ఉప్పలంచి కృష్ణమూర్తి, శ్రీ వినంశెట్టి యాదగిరి





శ్రీ పల్లెల కోటిలింగ ఆర్యుల అధ్యక్షతన శ్రీ ఉప్పలంచి కృష్ణమూర్తి ప్రసంగము



కమిటీ ముఖ్యులు శ్రీ గుండా ఈశ్వరయ్య, శ్రీ కొండోజు బ్రహ్మానందం, శ్రీ బొజ్జల వెంకటేశ
శ్రీ ఉప్పలంచి కృష్ణమూర్తి, కూరెళ్ల లింగయ్య, కొండోజు లక్ష్మీనారాయణ, వినంశెట్టి యాదగిరి

శ్రీమద్బ్రహ్మవిద్యాశిష్ట సిద్ధాంత నిర్ధారణోద్ధారకులు



॥ శ్రీ సద్గురు భ్యోనమః ॥

శక్తి ద్వయనిరాసకంబైన

శుద్ధనిర్గుణతత్త్వ - పరమతత్త్వ - ప్రబోధము

ఆగమ నిగమోపనిషద్ సాగర సంశోధితులు

కంద - కంధార్థ గ్రంథరచయిత శ్రీమద్రాజాధిరాజ

మహారాజయోగీంద్రులు

శ్రీమద్భాగవతుల కృష్ణప్రభువులు

భావార్థ- విషేషార్థరచయిత

శ్రీ సమిష్టిబోధానంద ఉప్పలంచి క్రిష్ణమూర్తి

లాలాపేట - సికింద్రాబాద్ - 17

శక్తి ద్వయనిరాసకంబైన

శుద్ధనిర్గుణతత్త్వ - పరమతత్త్వ - ప్రబోధము

విరోధినామ సంవత్సర చైత్ర శుద్ధ తదియ

ఆదివారం తేది : 29-3-2009

ప్రథమ ముద్రణ

ప్రతులు : 1000

వెల : రూ॥

ప్రాప్తి స్థానము :
సమిష్టిబోధానంద శ్రీ ఉప్పలంచి కృష్ణమూర్తి
డోర్ నెం. 12-1-282 లాలాపేట, (కోటలోపల)
సికింద్రాబాద్-17
ఫోన్ : 94403 81041, 27000445

శ్రీ గురుపరంపర ధ్యానం

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుఃర్గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్పర బ్రహ్మా తస్మై శ్రీ గురువేనమః ॥

శ్లో॥ ఓంనమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యాసాంప్రదాయ ।
కర్తృభ్యోవంశఋషిభ్యో మహద్భ్యో నమోగురుభ్యః ॥

శ్లో॥ అచలపరిపూర్ణ సిద్ధాంతం బ్రహ్మా విద్యోపదేశికం ।
శ్రీమన్నారాయణం సూర్యం సద్గురుభ్యోనమః ॥

శ్లో॥ శ్రీ యాజ్ఞ వల్క్యంచ జనకం శుకసాందీపమీశ్వరం ।
కృష్ణం అర్జున సంయుక్తం ఉద్ధవంచ నమోనమః ॥

శ్లో॥ అంబికా శివయోగీశం వేమనయోగి సద్గురుం ।
నిరంజనం వెంకయార్యం తిరువెంగళ గురుంభజే ॥

శ్లో॥ శ్రీధరస్వామి యోగీంద్రం శివరామాఖ్య దీక్షితం ।
కంబలూరి అప్పబ్రహ్మం సద్గురుభ్యోనమః ॥

శ్లో॥ పరశురామ సీతారామ భాగవత కృష్ణయోగిస్య ।
ఫీలుఖాన లక్ష్మణార్య సద్గురుభ్యోనమః ॥

శ్లో॥ శ్రీబృహద్వాశిష్ఠ సిద్ధాంతం పూర్ణబోధోపదేశికం ।
వెంకటేశ్వర యోగీంద్ర సద్గురుభ్యోనమః ॥

శ్లో॥ పరిపూర్ణభావ సిద్ధాంతం సన్మార్గంచ ప్రవర్తనం ।
శ్రీ నిత్యానంద కొండోజు సీతయార్య గురుంభజే ॥

శ్లో॥ శ్రీ ఉప్పలంచిరామయార్య జఠర జనితం
శ్రీ కొండోజు సీతయార్య చరణసేవితం
శ్రీ పల్లెల కోటిలింగార్య అనుభవగ్రోలితం
శ్రీ ఉప్పలంచి క్రిష్ణమూర్తి గురుంభజే ॥

శక్తిద్వయ నిరాసకంబైన శుద్ధనిర్గుణతత్వకందార్థ ధరువులు
అనేక సదృష్టాంత ప్రకాశిక

క్షరాక్షరోపాది ద్వయదోషరహిత పరమతత్వ
కందపద్యములు అను బృహత్ గ్రంథరాజము

ఆగామీ కథ ఎట్లన బాగుగ వినిపింతు చెవుల పండువు గాగన్ - ఆగమ-నీగమ- ఉపనిషద్ అనుసాగరమును తరచి శోధించి విచారించగా తేలిన నిగ్గు అనుసారము ఆదినుండి ఋషులు-వేద వేదాంగ పారంగతులు సంశోధించి తేల్చిన నిర్ణయములు - నాగురుదేవులైన శ్రీమత్పరశురామ సీతారామస్వామి కృపాకటాక్షేక్షణముల ద్వారా పొందిన అనుభవమును జతపరచి ఈ గ్రంధము వ్రాయనైనదని శ్రీమద్రాజాదిరాజ మహారాజయోగీంద్ర చంద్రశ్రీమద్భాగవతుల కృష్ణప్రభువులు పేర్కొన్నారు.

అట్టి గ్రంథమునకు అనేకులు అచలగురు సాంప్రదాయక పెద్దలు వారి అనుభవమును కందార్థములకు తాత్పర్య - కొన్ని విషేషార్థములతో ప్రచురించి అందించారు. మరి ఈనాడు ముఖ్యంగా విశాఖపట్నంలోని శ్రీశివరామ దీక్షిత అచలగురుభక్త మండలి మరియు శ్రీ భీంపల్లి గడ్డె యార్య కేంద్ర భక్త సమాజము రాజమండ్రి, తాడెపల్లిగూడెం శ్రీ సచ్చిదానంద పగడాల వేంకటేశ్వర అవధూత స్వామి ఆశ్రమ గురుమండలి, కోరికమేరకు, కందార్థము విభజన-నిజార్థము శ్రీమత్ ఫీల్కాన లక్ష్మణప్రభువుల ద్వారా పొందిన నిజార్థము మత్ గురుదేవులైన శ్రీ నిత్యానంద కొండోజు సీతాయార్యుల ద్వారా విన్నది - మరియు శ్రీవారి ప్రియశిష్యులు శ్రీ అష్ఠతను నిరసనానంద పల్లేల కోటిలింగమార్యుల శిక్షణలో పొందినది - మరియు మాతండ్రి గారైన శ్రీ భోధానంద ఉప్పలంచి రామయార్యుల ద్వారా కన్నది = యదార్థమని అదే పద్ధతిని అనుసరించి ప్రభోదిస్తున్న ప్రభోదనలువిని - ఆపద్ధతిని గ్రంథరూపమున రచించి పెట్టిన అందరికి ఉపయోగకారికాగలదని

విశాఖపట్నం మహిళాగురుభక్త మండలి శ్రీ భీంపల్లి గడ్డె యార్యదేశిక కేంద్రసమాజం వారు ముద్రణ చేయుంచుటకు ఆసక్తికనపరచినందున - నేను అనగా సమిష్టిబోధానంద ఉప్పలంచి క్రిష్ణమూర్తి ఈ గ్రంథరచనకు పూను కొంటిని ఇందు నాస్వంత కల్పితములు లేవు.

గ్రంథనామధేయములోనే విశేషమైన అర్థము వున్నది. మొదట శక్తి ద్వయమనఏమో- దాని నిరాసకమెట్లో తెలియవలసిన అవసర మెంతైన వున్నది = అది తెలియనిదే శుద్ధనిర్గుణ మెరుకపడదు= అందుకే శక్తి ద్వయ నిరాసకంబైన శుద్ధ నిర్గుణమని పేరిడినారు - అట్టితత్వార్థమును గూర్చిబోధించేవి ఈ కందార్థ కందపద్యములు = శక్తి అనగా భౌతికముగా ఒక వస్తువుపై ఏది తనబలమును ప్రయోగించునో దానికి శక్తి అనిపేరు - అనగా కదలిక ఆ కదలిక చేతనమగు ప్రాణ పద్ధతి గలది- ఆ ప్రాణశక్తి = క్రియాశక్తి జ్ఞానశక్తి అనిరెండు విధములుగా తెలియబడుచున్నది= ముడివడి కర్మము (క్రియాశక్తి), జ్ఞానము (జ్ఞానశక్తి) విడువక నారెండు గలసి వెలసినదే విశ్వము ఎరుకన సత్వగుణంబని, మరుపన తామసమటంచు మరియీ రెండున్ కూడికైన రాజసంబని జనులెన్నిరి. పిండాండమందు, బ్రహ్మాండమందు, అధిష్ఠానమందు, ఈ ప్రాణము సమిష్ఠి రూపముగా తెలియబడుచున్నది. పిండాండమునకు బ్రహ్మాండము బ్రహ్మాండమునకు అధిష్ఠానము ఆధారమైయున్నది. అధిష్ఠాన బ్రహ్మమునందు ఈ శక్తి ద్వయము పరాప్రకృతి అపరా ప్రకృతులుగా చెప్పబడుచున్నవి. వస్తు నిరూపణయందు పైరెండు ప్రకృతులను ఆవరణ విక్షేపశక్తులుగా విషదీకరించి - పై ఆవరణ విక్షేపముల యొక్క అవరోధముల వల్లనే అచల పరిపూర్ణము యొక్క ఉనికి తెలియంబడుకున్నదని - ఈ రెంటి యొక్క నిరసనమువల్లనే పరిపూర్ణమపరోక్షమని - దీనినే శక్తి ద్వయ నిరాసకంబైన శుద్ధ నిర్గుణమని అట్టి నిరసనము కొరకై ఈ గ్రంథము వ్రాయనైనదని అభిప్రాయము. ఇందు ఆవరణ రహితము కొరకై ద్వాదశి భావము విక్షేపరహితము కొరకు లక్ష్యార్థము నిర్దేశించు షోడశిభావము - వీటిని అనుభావార్థముగా దృష్ఠ ద్రాష్ఠాంత పద్ధతిగా దృఢముచేయుట కొరకు శ్రీశివరామ దీక్షితులవారు బృహద్వాసిష్ఠ సిద్ధాంతమను

ప్రతిపాదించి నిర్ధారణ జేసిరి. ఈ సృష్టికి కారణమైన వస్తువు ఏకరూపద్వంద్వముగాను, ద్వంద్వ రూప ఏకముగాను వున్నదని, దాని నిరసనయందె పరిపూర్ణము అపరోక్షమని ఇందు సగుణ-నిర్గుణ-శుద్ధనిర్గుణములలో - సగుణము పిండాండమందు తెలియబడును. నిర్గుణము బ్రహ్మాండమందు తెలియబడును. ఈ సగుణ నిర్గుణములు రెండు అధిష్ఠానమందు బీజరూపముగా తెలియబడుచున్నవి. శుద్ధ నిర్గుణమనగా తెలివికిగాని దానికి కారణ రూపమైన వస్తువ గాని యేమాత్రము లేక స్వతః సిద్ధమైయున్న కేవల అచలపరిపూర్ణ బ్రహ్మమును సూచించుచున్నది.

కం॥ లింగము విక్షేపంబన- నంగం బావరణమనిన నగునీరెండే-
లింగ శరీరము దీనికి భంగము తనమూల మరయబడినప్పుడగున్ ॥

లింగమనగా విక్షేపరూపమగు శుద్ధలింగము - వ్యాప్యము అదే శివస్వరూపము- అంగమనగా ఆవరణము- వ్యాపకము అదే విష్ణు స్వరూపము - యాఏకైక ద్వంద్వ స్వరూపమగు ఎరుకకు భంగము పరిపూర్ణ దర్శణము వలన సంభవించును. శివుడే ద్వాదశీ స్వరూపుడు, విష్ణువేషోడశీ స్వరూపుడు, వీటి యదార్థము తెలియని మతకర్తలు మనలను భ్రాంతిలో ముంచినారు. వీటి పూర్తి నిజనిర్ణయము ద్వాదశీ షోడషుల నిజగురువుల సన్నిధిని చేరి గ్రహించవలసి వున్నది. ఇది సాంప్రదాయక గురురహస్యము.

1. శక్తి అనగా అధిష్ఠాన చైతన్యబ్రహ్మమే. సృష్టి నిర్ణయమున ద్వయరూపముగా అనగా పరమాత్మ మాయయగు పదార్థమును తానుగా గుర్తించి - యాగుర్తించిన దానిచే శుద్ధ నిర్గుణమైన దానిని దర్శించి - యాదర్శించిన యెఱుకను నిరసించును- అట్టి నిర్ణయమే సహజామనస్కరాజయోగమని - తురీయాతీతమును ప్రతిపాదించె నిశ్శబ్ద మార్గమని శ్రీపరశురామ నరసింహదాసుగారు పరిపూర్ణ బోధ పద్యముల ఆరంభమున సూత్రీకరించినారు.

2. పరిపూర్ణ భావము చెప్పకపోతెపుడతారు- చెప్పితెచెడతారు- సాధన సంపత్తిలోగల ఆంతర్యభావ లక్షణయుతుడై యున్న వారికే

పరిపూర్ణమెరిగించవచ్చును- అట్లు లేనివారికి పరిపూర్ణ సూచన చేసిన వాచా వాగాడంభరుడై నిజనిర్ధారణ పొందలేక నాస్తికుడై చెడతాడు.

కం॥ సాధారణముగ దెల్పకు యాధర మానవుల బిలచినీనిజబోధన్ "మూలంలేని యాగుర్తెరిగె శరీరమై యున్నవారికి చెప్పవద్దన్నారు " సూచన చెయ్యగానే కనుక్కునే వారికి చెప్పుమన్నారు"
దీక్షితీయములో అనధికారులు అని 24 గురికి చెప్పవద్దనె నీమమున్నది. అందుకు విరుద్ధముగా చెప్పినంతమాత్రమున స్థితికుదరక - మునుపటి గాడిద వాలకము పోక - అజ్ఞానమనె అడుసులోబడి, భ్రాంతిఅనే ఆవరణము తొలగక చావుపుట్టుకల చెందును.

258 కం॥ పాటసుమీ భక్తులకిది - బాటసుమీబోధజెంద - భ్రమరాకుండన్ కోటసుమీ కందములను - తోట సుమీ దీన్నితొలగ ద్రోయక వినుడీ॥

కనుక ఇట్టి గ్రంథములో కొన్ని ముఖ్యమైన కందార్థ కంద పద్యములకు పదవిభజనతో పాటు - పాఠకులకు భావార్థములను తెలుప నిర్ణయించుకొన్నాను. చదివి గ్రహించగలరు.

సద్గురుదత్

సమిష్టి బోధానంద ఉప్పలంచి క్రిష్ణమూర్తి

ఇ.నెం. 12-1-282, లాలాపేట - సికింద్రాబాద్-17.

శ్రీ గురుభ్యోనమః

అభినందన మాల

శ్రీ భాగవత కృష్ణదేశికేంద్రులు వ్రాసిన "శక్తి ద్వయ నిరాసంబైన శుద్ధ నిర్గుణ తత్వ కందార్థములకు" ఇప్పటివరకు చాలామంది పెద్దలు తాత్పర్యము. భావార్థము వ్రాసి ప్రచురించివున్నారు. ఇప్పుడు సమిష్టిబోధానందశ్రీ ఉప్పలంచి కృష్ణమూర్తి స్వామి మరికొంత విపులంగా భావార్థానికి విశేషార్థము జోడించి, ప్రతి పదములో నున్న నిగూఢ భావాలు చర్చించి, సోదాహరణముగా వివరించి వ్రాశారు. ఇంతటి విస్తృత భావాలతో ఇంతవరకు ఎవరూ వ్రాయలేదు. అందుచేత ఇది ప్రతి గురుభక్తునకు పఠనీయ గ్రంథము కాగలదు.

శ్రీ భాగవతులవారు ఎన్నాళ్ళు శ్రమపడి ఈ కందార్థాలు వ్రాశారోకాని, అవి ఈనాడు అచలగురు సాంప్రదాయకులకు ఆణిముత్యాలై నిర్దేశిక భావనా ద్యుతులతో ప్రతి గురుభక్తునకూ స్వచ్ఛమైన భావనాపటిమ అందిస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే బృహద్వాశిష్ఠ సిద్ధాంతాన్ని నిర్ధారణ చేసి, ఉద్ధరించిన మహనీయుడు శ్రీరామడుగు శివరామదీక్షితుల వారి "అచల గ్రంథము'' తరువాత ఈ "శుద్ధనిర్గుణ తత్వ కందార్థాలే" పఠనీయ గ్రంథముగా విరాజిల్లుతుంది. తుదకు బోధకు హద్దులునిర్మించి "అథారిటి" గ్రంథమైనది. ఆత్మభావులకు "భగవద్గీత" ఎంత ప్రామాణిక గ్రంథమైనదో, ఆత్మాతీత భావజ్ఞులకు ఈ కందార్థాలు అంతటి ప్రామాణిక ప్రాశస్త్యము సంపాదించుకున్నది. అచ్చమైన తెలుగుభాషలో అందరికీ అర్థమైనంత విపులంగా సంప్రదాయ విషయ పరిజ్ఞానము అందిచ్చారు. అందుకే అచలగురు భక్తులు దీనిని పఠనీయ గ్రంథముగా స్వీకరించారు. ఈనాడు భాగవతులవారి కందార్థాలు కనీసం పది-పదిహేనైనా కంఠస్థము చేయని గురుభక్తుడు ఎవరూ ఉండరు శిష్యునికి ఉపదేశించదానికీ వేదాంత సభలలో బోధనా నైపుణ్యముతో రంజింపచేయడానికీ ఈ కందార్థాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అయితే కొంతమంది ప్రచురణ కర్తలు ప్రచురించిన వాటిలో కొన్ని మార్పులు కనబడతున్నాయి. సభలలోకూడా కందార్థపద చ్ఛేదన పద విభజన చెయ్యలేక విరుద్ధ భావాలు కూడా కొంతమంది చెబుతున్నారు. ఇది

మంచిపని కాదు! ఆదిపీఠమైన లక్ష్మణ ప్రభు మందిర ప్రచురణలు మాత్రమే "శుద్ధప్రతి"గా స్వీకరించినపుడు ఇటువంటి విరుద్ధభావాలకు - విరుద్ధమైన అర్థాలకు తావు వుండదు. కాలగమనంలోని కాలుష్యాన్ని మనము స్వీకరించకూడదు.

ఇక సాహితీ పరంగా ఆలోచిస్తే - శ్రీవేమనయోగి తరువాత సరళమైన తెలుగుభాషలో ఇంత స్వచ్ఛమైన కవిత్వము చెప్పినవారు శ్రీ కృష్ణప్రభువులువారే కనబడుతున్నారు. వీరి కవిత్వంలో కవితాలక్షణాలు వ్యాకరణ నిబంధనలు ఉల్లంఘించబడలేదు! పదప్రౌఢిమ తగ్గించలేదు ! అలతి అలతి పదాలతో అశేషమైన భావగర్భితము నింపారు. అయితే సాహితీ లక్షణ గ్రంథాల దృక్పథములో "కంధార్థము" అనే ఛందస్సు లేదు ! కాని, జానపద సాహిత్యంలో కందార్థము కనబడుతుంది. దీని వివరణలోనికి వెళ్ళినట్లయితే కందము + దర్వు = కందార్థర్వు అయింది. ఒక కందపద్యము, ఒక దరువూ కలిపితే కంధార్థము అవుతుంది విడివిడిగా తీసుకొంటే పద్యము వినిపించడానికి ఒక్క రాగము మాత్రమే కావాలి ! దరువులు అంటే పాట వినిపించడానికి మాత్రము - రాగముతో పాటు తాళము - లయ తప్పకుండా వుండాలి. ఈ రెండూ మిళితముచేసి వినిపిస్తే ఇంకా మధురముగా ఉంటుందని కందార్థము తయారు చేశారు పెద్దలు. ఆవిధంగా పద్యానికి దరువు జోడించి జానపద సాహిత్యములో వీధి భాగవతులు కందార్థాలు గీతార్థాలు పాడుతూ ఆడుతూ సభికులను మెప్పిస్తుండేవారు ఒక పద్యానికి ఒక దరువు కలపడమన్నది శాస్త్రీయము కాకపోయినా, పదుగురికి పనికొచ్చి పదిమంది మెచ్చినట్లు ఉన్నందున జనసామాన్యము అంగీకరించి ఆదరించారు. అదే ఇపుడు కమనీయ కవిత్వమై- లక్షణ గ్రంథాలను అధిగమించి, అమోఘమైన పద్యపదకవితగా పండిత ప్రకాండులను కూడా ఆకర్షించింది. ఇంతటి మధుర కవితను అందిచ్చిన శ్రీ భాగవత కృష్ణప్రభువులు వారు అజరామర ఆరాధనీయులు.

శ్రీ కృష్ణ ప్రభువుల వారి కందార్థాలు భావ గర్భితమైనది. పదవిభజన- వాక్య పరిచ్ఛేదన - చేయలేనివారు అందులోని మాధుర్యము గ్రోలలేరు. ప్రతి పదములోనూ అంతర్భావము నిక్షిప్తమైవున్నది. పథలాలిత్యమే కాకుండా, పదార్థము కూడా గ్రహించడము పాఠకునికి ఎంతో అవసరమైవున్నది. అందుచేత కందార్థాలకు విస్తృత భావము వ్రాయమని, ప్రతి పదములోనూ ఇమిడియున్న లోతైన భావాలు

బైటకు తీయమని, సమిష్టి బోధానంద శ్రీ ఉప్పలంచి కృష్ణమూర్తి స్వామివారికి ఎన్నోసార్లు మేము కోరియుంటిమి. వ్యవధి చిక్కినపుడు తప్పకుండా వ్రాస్తానని మాట ఇచ్చారు. వారెంత శ్రమ పడ్డారో కాని, వారియొక్క అవిరళ కృషివలన యీ గ్రంథము తయారైనది. ఇక్కడ సమిష్టి బోధానందులవారి గురించి కొంత చెప్పవలసి వున్నది వారితో మాకు సుమారు పాతిక సంవత్సరాల నుండి పరిచయమున్నది. వారు అతి పిన్న వయస్సు నుంచే ఈ అచలగురు సంప్రదాయానికి అంకితమైపోయారు. ఉన్నత చదువుల చదివి. ఉన్నతమైన ఉద్యోగము చేస్తూ- ఆధ్యాత్మికత కోసం అన్నీ వదులుకున్నారు. జీవనరంగం సద్గురార్పణం చేస్తూ జీవిత పరమావధి కోసం ఉద్యమించిన త్యాగధనులు వీరు! అదే పట్టుదలతో అలనాటి పెద్దలకు సేవచేస్తూ - వారి నడవడిక అలవర్చుకొని, అశేషమైన అనుభవము గడించారు. అందులో ముఖ్యముగా సికింద్రాబాదులోని శ్రీమత్పిల్లాన లక్ష్మణ ప్రభు మందిరమునకు ఆరాధ్యులైన మహాపెద్దలతో సన్నిహితము కలిగించుకొని, బోధనాపటిమ పెంచుకున్నారు. ఆంధ్రదేశములో ఆదిపీఠమైన ఆమందిర నిర్వాహకులు ప్రచురించిన గ్రంథాలు భక్తులకు ఎంతో ఉపయోగ పడ్డాయి. అప్పట్లో కాలగర్భములో కరిగిపోయిన పెద్దల గ్రంథాలలో కొన్ని పేజీలు జీర్ణమైపోయి, కొన్ని పరహస్త గతమై, మరికొందరు స్వంత భావాలతో ప్రచురించి మూల గ్రంథాలకే ముప్పుతెస్తున్న సమయంలో, పెద్దలు "గ్రంథప్రచురణ కమిటీ" వేసి శ్రీ సమిష్టి బోధానంద స్వామికి దాని నిర్వాహణ భారము అప్పగించారు. అది వీరి సాహితీ సామర్థ్యానికి గీటురాయి అయింది. శుద్ధ ప్రతులకు నిబద్ధత కల్పించారు. వాస్తవ రూపురేఖలు తీర్చిదిద్దారు. గ్రంథాధ్యయనంలో సంపూర్ణ ప్రతిభాశీలులయ్యారు. అందుకే ఈనాడు అందరి మన్ననలు పొందగలుగుతున్నారు.

శ్రీ కృష్ణమూర్తి గారిలో ఉన్న సంప్రదాయ అనుభవము మరుగున పడిపోకూడదని రాబోయే తరాలవారికి పనికివచ్చే రీతిలో గ్రంథస్థము చెయ్యాలని ఎన్నోసార్లు మా కోరిక వెలిబుచ్చాము భాగవతులవారి కందార్థములకు విశేషభావార్థము వ్రాయమని కోరినాము. అది ఇపుడు వాస్తవ రూపం దాల్చి "భావార్థ-విశేషార్థ గ్రంథముగా మనహస్తాలను అలంకరించింది.

వారి విశేష భావార్థాలు వివరించాలంటే - మచ్చుకు కొన్ని వివరిస్తాను గ్రంథానికి మకుటమైన "శక్తి ద్వయ నిరాసకంబు" అనే వాక్యానికి "శక్తి" అనగా ఏమిటి? అది "ద్వయం" ఎలా అయింది? దానిని "నిరాసక్త" ఎలా కలిగిస్తే "శుద్ధ నిర్గుణము" బైటికి వస్తుంది అని విపులంగా వివరించారు.

2. సభావిజ్ఞాపనలో "జనులారా" అనే సంభోదనా పదము విశ్లేషిస్తూ మానవోపాధి లక్షణాలనుంచి మానవతా మనుగడ వరకు తీసుకొనివెళ్ళి ఈ కందార్థాలు మానవునికే ఎందుకు బోధించాలో వివరించారు.

3. "ఆగామీకథలో..... వేద వేదాంగ విభజన, ఉపవేదాలు, ఉపవేదాంగాలు, ఉపనిషత్తులు, వివరంగా తెలియజేస్తూ" వేదవాఙ్మయ మథితార్థమే యీ కందార్థములని విపులీకరించారు. ఇంత వివరంగా ఇంతకు ముందెవరూ చెప్పియుండలేదు.

4. ఏసాధన నీకెందుకు... లో సాధన అంటే ఏమిటి? సాధనా పేక్ష ఏమిటి? సాధన లేనిదేది? తెలియక వాసనా తాపత్రయమైన ఘోర సంసారంలో మునిగేవారికి ఊరట కలిగించే మార్గమైన ఈ రాజయోగ మార్గములో భక్తి-కర్మ-జ్ఞానము ఎంతవరకు అవసరమో, అంతవరకు ఆచరించి అటుపైని విడుచుటే బోధలక్షణమని చెబుతూ, సాధనల జోలికి వెళ్ళకుండా కేవలం మూడు మంత్రాలతో భక్తులను మభ్యపెట్టే వాచాడంబరులకు తగిన జవాబు యిచ్చారు. ఇంకా గురుస్వరూపము అచ్ఛేద్య-అదాహ్య-అక్లేద్య-అశోష్యమైనదని నిర్ధారణ చేసి చెప్పారు.

5. వన్నియులైదొకచోటను-పిండ బ్రహ్మాండంబులు-బిందుతనువందు-బయలెప్పుడు పుట్టి గిట్టదు- ఈ విధమైన అనేక కందార్థములకు లోతైన విశ్లేషణ, వివరణ ఇచ్చారు. వీటిని ఇంకా ప్రస్తావిస్తూ వెళ్తే పేజీలు నిండిపోతాయి. అందుకే తినబోతూ రుచి అడగడం ఎందుకు ? చదువుతూ వెళ్తే సారాంశం దానంతట అదే వస్తుంది అని మిగతా విషయాలు పాఠకునికే విడచిపెట్టారు.

చివరగా ఒక మాట : ఈ గ్రంథ విశ్లేషణలో శ్రీకృష్ణమూర్తి స్వామిగారు విశేషమైన ప్రతిభ చూపారు. కందార్థాలు వ్రాయడానికి శ్రీకృష్ణ ప్రభువులవారు ఎన్ని ఉత్తమమైన గ్రంథాల సారాంశము క్రోడీకరించారో "సద్భృష్టాంత ప్రకాశిక" లో సమన్వయము చేసి చూపినట్లు ఈ గ్రంథములో భాగవతులవారి కందపద్యాలు- భద్రాద్రిరామ

శతకము నుంచి పద్యాలు – అవధూతవారి మహాద్వైత కందార్థాలు– సూక్తులు– సూనృత వాక్యాలు– దీక్షితులవారి సాందీప వాక్యాలు – మరికొన్ని ఉత్తమ గ్రంథముల నుంచి సంగ్రహించి, సందర్భానుసారంగా అక్కడక్కడా సమన్వయముచేస్తూ సోదాహరణముగా వివరించారు. అందువలన పాఠకునికి ఈ బోధ మరింత దృఢపడుతుంది.

భక్తసోదరులా! భాగవతుల కృష్ణప్రభువుల వారి కందార్థాలలోని మాధుర్యము ఉప్పలంచి కృష్ణమూర్తి గారి నోటినుంచే వినాలని ఎందరో-ఎన్నోసార్లు అన్నారు. మధురమైన కంఠం-స్వచ్ఛమైన పలుకులు – మనోహరమైన బోధ – నిశితవిమర్శ – నిగూఢమైన భావార్థాలు – వారి నోటి నుంచే వెలువడాలి. అని ఎందరో అన్నారు. అవి ఇపుడు వారి కలమునుంచి వెలువడ్డాయి. గ్రంథరూపము ధరించింది. ఇక వాటిని ఆస్వాధించడమే మనవంతు! ప్రతి భక్తుడు తనవితీరా చదవవలసిన గ్రంథమిది. చదివి హృదయములో నిలుపుకోవలసిన కావ్యము ! దీనిని సహృదయంతో స్వీకరించి ఇంకా మిగిలియున్న కందార్థాలను కూడా విశేషార్థాలు వ్రాసి పాఠకులను రంజింప జేయాలని కోరుకుందాము.

స్వరము సద్గురు చరణారవిందార్పణమస్తు

భక్తజన శ్రేయోభిలాషులు

తేది 1-6-2008

ప్రజ్ఞాన విలక్షణ భీంపల్లి గోపాల్ బాబు (అధ్యక్షులు)

క్షరాక్షర విలక్షణ మోసా చక్రపాణి ఆచార్యులు (కార్యదర్శి)

(అచలబోధాచార్య శ్రీ భీంపల్లి గడ్డెయార్య కేంద్రభక్త సమాజం)

రిజిష్టర్డు నెంబరు : 118/76, విశాఖపట్నం.

విషయ సూచిక

శ్రీ సద్గురుభ్యోనమః

శక్తిద్వయ నిరాసకంబైన

శుద్ధనిర్గుణతత్త్వ-పరమతత్త్వ-ప్రబోధము

శ్రీమద్భాగవత కృష్ణదేశిక ప్రభు పరమేష్ఠిగురవేనమః

1. సభావిజ్ఞాపన

1.కం॥ జనులారా జననమరణము లనుదొలగన్ ద్రోయజాలు లక్షణ యుతమై-వినువారికి కనువారికి - తనలావెరిగించు దీని -తప్పాక వింటే= అప్పుడెవార-లెప్పుడు గంటే = కనుకా వినబుద్ధైతెవినుడీ చదివెద మీకె-కనుగొన మనసైతే కనుడీపుస్తకమంత తప్పాకవింటే - అప్పుడెవారలెప్పుడు గంటే ॥ 1

భావము: జనన మరణ దుఃఖము- మానవోపాధియందె కలిగినది. రాకపోకలుగల ఆగామి సంచిత ప్రారబ్ధములకు అనుసరించి జన్మకారణ వస్తువను గురించి - చింతించి అందుకు నివారణోపాయము లేదా? కర్మముననుసరించి జన్మము తప్పదని అందుకు వుత్తమ కర్మల నాచరించి అనగా యజ్ఞయాగవ్రత తపజప తీర్థాటనలు దానధర్మములు మోక్షము గలుగ జేయునని - తత్ఫలము ఉత్తమ జన్మలు సుఖసంతోషములను కలిగించునని కర్మకాండ ఉపాసనా కాండలే అందుకు శరణ్యమని బోధింప - అందుకు ఎన్నిచేసినా తత్ఫల నిజము తనువిడిచెదులోపల ఎవరికిని తెలియబడుట లేదని - మూఢవిశ్వాసమును మూఢముగా నమ్మి జీవించడమే తప్ప గత్యంతరములేదా ? అనితపించువారికి బృహద్వాసిష్ఠ అచలసిద్ధాంత అశరీర నిజగురువు - ఈ దుఃఖము 84 లక్షల రకముల జీవోపాదులలో మానవోపాదికే కలిగినది గనుక జనులకు సంబోధించుట జరిగినది. ఇతర సిద్ధాంతములవారు జననమరణములు తప్పవని కర్మవిధానమే శరణ్యమని

బోధింప ఓ జనులారా జననమరణములను తొలగజేయు పద్ధతి గలదు - ఇది మానవోపాధికే కలదు దేవతలునైనను వచ్చి మానవోపాధికి వచ్చి సద్గురువులను జేరుకొని, వారిని సేవించి తరించినట్లు ఇతిహాస పురాణములు తెలియజేయు చున్నవి. శ్రీరామునికీ వసిష్టులవారు శ్రీకృష్ణునికి సాందీపులవారు శుకమహర్షి జనకమహారాజు జనకునకు యాజ్ఞవల్కికి యజ్ఞవల్కికి సూర్యుడు సూర్యునికి మహావిష్ణువు శ్రీమహావిష్ణువునకు దక్షిణామూర్తి గురువులు కాలేదా? ఆగురు కృపకు పాత్రులై పూజనీయులైనారు. గనుక జనులకు సంబోధించుట జరిగినది.

లక్షణయుతులై వినువారికి కనువారికి తనలావెరిగించు **"అథాతో బ్రహ్మజిజ్ఞాస"** అనగా అటుపిమ్మట బ్రహ్మమును గూర్చి జిజ్ఞాస ఏర్పడును. అటుపిమ్మట అన్నపుడు సాధనచతుష్టయ సంపత్యనంతరము, పరిపూర్ణబోధ సద్గురువును ఆశ్రయించు వారు విద్యావంతులుగా వున్నను అవిద్యా వంతులుగా వున్నను కర్తృత్వాభిమానము వదలి-గురుభక్తి గురుసేవ గురునిష్ఠయందు మనోవాక్ కాయముల త్రికరణ శుద్ధి వర్తనుడై యున్నవారే పరిపూర్ణబోధవినుటకు లక్షణయుతులు. లక్షణయుతుడైన మానవుడు తాను ఉత్తమ పురుష స్వరూపుడై దానికతీతమైన పరాత్పరరూపమగు అచలపరిపూర్ణము దర్శించును. ఈ స్థితియందు పరిపూర్ణుడు క్షరపురుష పద్ధతులైన బాల్య యౌవన కౌమార వార్ధైక్య జరామరణాదులను మరియు అక్షరపురుష పద్ధతులగు సృష్టి స్థితిలయ విస్తీర్ణ ఆకర్షణాది క్రియలనెరుగక కేవలము అస్పర్శయోగ పద్ధతుల నవలంబించి యెరుకను అహం కేవలము, భ్రాంతి మాత్రమని గుర్తించి అశరీరుడుడై లోకహితార్థముతో మెలగును.

శ్లో॥ విద్యాంతం బ్రహ్మవిద్యాంతం - వార్తీకాంత మగోచరం-
పూర్ణబోధం ప్రవక్ష్యామి - శృణు శిష్యమహోత్తమం ॥

వేదాంతము వాచ్యార్థము - వార్తీకము లక్ష్యార్థము - వార్తీకాంతం అగోచర అశరీర నిర్ణయ పద్ధతి నిర్ణయార్థము అట్టి నిర్ణయార్థపరులే పూర్ణబోధవినుటకు లక్షణయుతులు. అట్టి లక్షణయుతులై వినువారికి కనువారికి - తనలావెరిగించు - అనగా - తనులావుగ పెరిగి సృష్ట్యాకారము ధరించినది ఏమిపదార్థమో ఆపదార్థనిర్ణయ జ్ఞానము తెలియజేయును అటుపై శక్తి ద్వయ నిరాసకంబైన శుద్ధ నిర్గుణమునగు కేవలాత్మనుదర్శించును. క్షరాక్షరోపాదిద్వయదోషరహిత వుత్తమ పురుషుడై పరమ పురుషుని జాడెరుగును. తప్పక వింటే అప్పుడే వార లెప్పుడుగంటే

- అంతవరకు లాభము లేదు. కనుక మీకు వినబుద్ధైతె వినుడీ నేవినజేసెద - మీకే కనుగొన మనసైతె యీ పుస్తకమంతా విచారణ ద్వారా నిజనిర్ణయము పొందండి అని గ్రంథకర్త అభిప్రాయము.

2. కం॥ వినవలెనని కనవలెనని మనసందున కోర్కెగల్గు మనుజులె వినుడీ -
వినజేసెద కనజేసెద - ఘనమగు యీబోధ వినకన నొల్లనట్టీ =
మనుజులు చనుడొచ్చిన త్రోవబట్టీ=తినుమంటె పులివల్లదని
లోకులన వింటీ - గనుకానె వినవాలె ననన్నోరాదదు-వినకన
నొల్లానట్టి = మనుజులు చనుడొచ్చిన త్రోవబట్టీ ॥ 2

భావము: జననమరణ భవసాగరము నుండి దాటింపజేయు అచల పరిపూర్ణప్రబోధ వినవలెనని అపేక్షగలవారికి వినజేసెదను. జనన మరణములు లేని అశరీర నిజగురు బోధా క్రమమును కనవలెనని కోర్కెగల మనుజులకు ప్రత్యక్షముగా కనజేసెదను. అట్టి వున్నదానిని వున్నట్లు లేనిదానిని లేనట్లు యెరుకపరచెడు ఘనబోధను వినకన నొల్లనివారు చనుడు వొచ్చినదారినే. అనగా ముందు ఒకప్పుడు చేసిన కర్మకు ఈజన్మవచ్చినదని - ఈ జన్మలో చేసిన కర్మ అనుభవించినది పోను మిగిలినది ఆగామి జన్మకు కారణమగునని కర్మసిద్ధాంతము నమ్మియున్న మీరు ఆ మార్గమునే అనుసరించుడీయని - అందుకు లోకములో క్రూర బుద్ధిగల మాంసభక్షణ జేయుపులికి ముందర పంచభక్షపరమాన్నములు పెట్టిన ఎట్లురుచింపదో అట్లు జననమరణ విధానమునందు వుత్తమగతులకై కర్మమార్గముల కలవాటు పడ్డ మీకు - జననమరణముల భ్రాంతిదొలగజేయు అచలపరిపూర్ణ నిజగురుబోధ విధానము రుచింపదు అట్టి మిమ్ములను వినుమనుటకు నాకు నోరురాదు.

3. కం॥ నను మిమునేగని పుస్తకమును జేసితి - దీన్నిమీరు ముదమున విను
డంచనుటయు - మిమునను మీరలు - గనుగొని వినిపించు
మనుట-కల యిట్టి మాటా = బోధను మేల్కొ- గనలేదె చ్చోటా=
ఘనులారా యిటువంటి కలలో ముచ్చటలాడి - గొనకొని మీరు
మేల్కొని మేల్కొల్పుడినన్ను - కల యిట్టి మాటా = బోధనుమేల్కొ
గనలేదెచ్చోటా ॥ 3

భావము: లక్షణ యుతులైన జనులారా ! నన్ను మిమ్ము నేగని యీ పుస్తకమును జేసితిని అని అనుటలో అంతరార్థము ఏమనగా పిపీలికాది సకలచరాచర జంతు జాలములున్ను అనగా క్రిమికీటకాదులు పశుపక్షి జంతువులు మానవులు చెట్లు చేమలు రాల్లురప్పలు మొదలగునవి. అక్షరపురుషరూపమగు పంచభూతములున్నూ సూర్యచంద్ర నవగ్రహ నక్షత్రములు దేనిసత్తామాత్రము చేత ఏర్పడి గతులను పొందు చున్నవో, తిరిగి మహాప్రళయమున దేనియందు తమ ఉనికిని కోల్పోవుచున్నవో ఆ మూలవస్తువే బ్రహ్మమని అదే నేనని గుర్తెరిగితిని. పరబ్రహ్మస్వరూపమగు ఆసర్వదృక్కే పిండాండమందు వ్యష్ఠి దృగ్రూపమై

సాక్షిత్వమువహిస్తుంది. విశ్వాండమందు సమిష్ఠి దృగ్రూపమున సూత్రాత్మగా వ్యవహరిస్తూంది. పిండ బ్రహ్మాండములకు అతీతముగా కేవలజ్ఞాన స్వరూపియై సకలదేశ సకలకాల సకల వస్తువుల యందు పరిపూర్ణముగానిండి ఉపాది ద్వయదోషరహితమై అధిష్ఠాన చేతన బ్రహ్మమై సర్వమూతానై మూలము లేని గుర్తేరిగే శరీరమెమీలేనిదై గురురూపమైవున్నది.

అట్టి విధాన పద్ధతి సద్గురుమూలముగా యెరిగి ఈ గ్రంధము వ్రాసితిని. అట్టి వస్తు నిర్ణయజ్ఞానము మిము వినుమ నడము- విని వినుపించు మనడము కలవంటిది. ఎట్లన మిము నను మీరలు మీరలుగా గనుగొని తెలుసుకొని నాకు తెలియజేయుమనడము కలలో మాటేకాని మేలుకువ జెందిన వాక్యము కాదు. సద్గురు కృపాకటాక్షమునను అఖండ యెరుక నిర్ణయము పొందిన ఘనులారా యెరుకను కలలోని క్షరాక్షర పురుష ప్రత్యగాత్మ ద్విపుటి త్రిపుటులు నిరసన జెంది – పరిపూర్ణబోద పొందడమే మెలుకువ అదే గురు మేల్క ఆ మేల్కలో గురువులేదు శిష్యుడు లేడు – కలలో వచ్చిన శిష్యునికి ఆకలలోనే గురువు వచ్చి శిష్యుని మేల్కోల్పిన యావెనుక తదుపరి గురువుమేల్కొనును. ఇదె గురుశిష్య ఉభయరహితము.

4. కం॥ ఒరులొరులు నేనునేనని – యొరులను తన నెన్న దెరుగుకున్న
బయలులో – నరుదెంచి తనను తాగని పరులను గని లెస్సనేను
పరులానియనుచూ = యెరిగే యెరుకే బయలుండ గనుచూ=
నిరతాముతానెందు నిలువాకుండుటకూనై – విరచిస్తి దీన్నెరుకా –
వినెనా నిల్వాదు – నేను పరులానియనుచూ= యెరిగె యెరుకే
బయలుండగనుచూ॥ 4

భావము: యొరులనిగాని నేననిగాని యొరులను తనను యెన్నడెరుగనిది బయలు. అట్టి అచలపరిపూర్ణపరబయలులో నేనీవనెడు యెరుక వచ్చుచు వుండుచూ పోవుచున్నట్లుగా గుర్తెరిగి, తానుసర్వమునకు కారణముగా తెలసి, - నేను సత్యముగ నిర్ణయించుకొని - తనకు వేరుగా తెలియబడు సమస్తము పరులని గుర్తెరిగిన యెరుక - అచలపరిపూర్ణగురుకృప వలన పరబయలును దర్శించెనా - నిరతము నేనీవనుచు పలికెడు తాను తననెరుగని ఘానినిగని - తనకలిమి మృషను దెలిసి తానెచ్చట నిల్వకుండాబోవును.

5. కం॥ యెరుకనుకలలోపల నేనరుదెంచితి - మీరలట్లయరు దెంచితిరీ -
యెరుకజన నేనుమీరలు- యెరుకతొజనువారమనుచూ- యెరిగేటి
కొరకూ= గ్రంథముజేస్తి నెరిగీ యీ వరకూ= గురుబోధంచను
మేల్కు - నరులారా చేకొంటె -యెరుకానె కలజోలి - నెరిగున్న -
నిల్వదంచెరిగేటి కొరకూ = గ్రంథము జేస్తి నెరిగీ యీవరకూ॥ 5

భావము: యెరుకను కలలో నేను ఎట్లు వచ్చితినో, మీరుకూడా అట్లేవచ్చితిరి. అనగా అచలపరిపూర్ణపరబయలులో లేకతోచిన సచ్చిదానంద మాయాశబలిత బ్రహ్మమే యెరుకను కల-అట్టి అధిష్ఠాన బ్రహ్మములో కలిగిన కదిలికకే మాయయని పేరు. ఆమాయా కార్యరూపముధరించుటలో విశ్వాండ పిండాండము లేర్పడి అందు సూత్రాత్మ ప్రత్యగాత్మలుగా వ్యవహరించుచున్నది యెరుకే. అది జీవేశులు, నేనుమేను, లెరుక మరుపులు, తల్లిదండ్రులుగా యెరుకే పరిణమించినది దానికే యెరుకను కలలో నెను నావలెనే మీరు వచ్చితిరని - యెరుకనుకలబోవ ఆ యెరుకతో వచ్చిన మీరు నేను ఆకలతో పాటు లేకపోవువారని యెరిగేటి కొరకు నేను గ్రంథమును వ్రాయనైనదని భాగవత కృష్ణప్రభు అభిప్రాయము.

గురుబోధను మేల్కు సద్గురువు ద్వారా ఏ నరుడైతే పొందునో అట్టివారికి యెరుకనే ప్రపంచము వున్నట్లు తెలియబడుచున్ననూ- గురుసూచనైన మెలుకువలోనిలకడైన వారికి అది భ్రాంతిమాత్రమని సత్యము గాదని యెరిగేటి కొరకు గ్రంథము జేస్తినని అన్నారు. లోపల వెలుపల అంతటా నిండి నిబిడీకృతమైన పరిపూర్ణమందు సంకల్పజాలమను ప్రతి బంధకముగా తోచిన యెరుక - తనను

తాను విచారించు కొనగా తానే లేకుండాబోవును. పాచితీగకు మూలము వెదుకగా దొరకనట్లు - అంతర తామర దానిమూలము విచారించగా నీళ్లయందు వున్నట్లుతో చినదేగాని - నీరుదానికి మూలము కానట్లుగా - పరిపూర్ణమందు యెరుక తనకు తానే దోచి సకలము అయినట్లు తనమూలమును వున్న పరిపూర్ణమందు విచారించు కొనగా తనకు తానే లేక పోవును.

6. కం॥ శ్రీమించునచలబోధను - యేమహానీయుండుజేసి -యెగజల్లె
నొయీ - భూమిన్‌సుజనుల కొరకా - రామదుగన్వయజశివ -
రామాదీక్షతులన్ = తలచియప్పారావ్ - గుణతతులన్ = ప్రేమా
తొబొగడీనేభూమినిర్జరుపరశు - రామాసీతారామస్వామికి మ్రొక్కి
శివరామదీక్షతులన్ - తలచియప్పారావ్- గుణతతులన్ ॥ 6

భావము: శ్రీమించు అనగా లక్ష్మీకరమైన సంపత్కరమైన సృష్టికిమూలకారణమైన అధిష్ఠానబ్రహ్మమగు యెరుకను మీరినది- యెరుకలేని - యెరుకగాని - యీగుర్తెరిగే శరీరము ఏమీలేనిదగు అచల బోధ యేమహానీయుడు బృహద్వాసిష్ఠంబను శ్రీ శివరామదీక్షితీయమను అచలగ్రంథము అను వచన కావ్యము రచించి సుజన బృందమునకు యెగజల్లినారో- ఆ మహానీయుడు బృహద్వాసిష్ఠ సిద్ధాంత నిర్ధారణోద్ధారకులు శ్రీమద్రామడుగు శ్రీశివరామ దీక్షితులవారిని తలచి - తద్బోధనాలకించి నాగురుదేవులవారికి అందించిన శ్రీమత్కంబాలూరి అప్పారావు గుణాతీతుని బొగడుచూ- వారి శిష్యుడు ఈ భూమండలములో పుట్టుచావులులేని పరశురామాసీతారామస్వామికి మ్రొక్కి శ్రీ శివరామ దీక్షితులవారి బృహద్వాసిష్ఠ సిద్ధాంత గ్రంథము జనన మరణములను తొలగజేయునది. గనుకనే - రాక పోకలుగల యెరుక యొక్క రాపాటంబుల బాపునది శ్రీమించు నచలబోధ అని నిర్ణయము.

7. శ్రీమత్సీతారామ - స్వామికృపన్ జెప్పనయ్యె సద
సద్రహితం బేమి పదార్థమో - దానిని యీమహికందార్థములుగా -
నివివినరయ్యా = ఓ జనులారా యిటు గనరయ్యా = వేమారునే
మిమ్ము వేడేదింతియ సుమ్మీ- నామీద కృపజేసి ననుజదువుమని
మీర-లివివినరయ్యా=వో జనులారా యిటుగనరయ్యా ॥ 7

భావము: మత్ గురుదేవులైన శ్రీమత్ సీతారామ స్వాములవారి కృపాకటాక్షేక్షణముల చేతనేజెప్పబూనిన అచలబోధ - సదసద్రహితంబైనది. అదియేమి పదార్థమో దానిని కందార్థములుగా రచించినాను వినవలయునని - యెందుకనగా ఇది సభా విజ్ఞాపన సభలో వేదాంతార్థతీత వేత్తలు నైన మిమ్ము నేవేడుకొంటూన్నాను - నామీద కృపవుంచి నేను రచించిన గ్రంథము ఆసాంతము వినవలయునని - గ్రంథకర్త సభను కోరనైనది. సత్-అసత్-సదసద్రహితం బేమిపదార్థమో అనగా దేశకృత-కాలకృత - వస్తుకృత బేధములుగా తెలియబడునది అసత్తు అనాత్మ దేశకాలవస్తుబేధ రహితమైనది అనంతమని - అది ఒకదాని చేత తెలియబడక ఇతరసహాయము లేక సర్వమందు తెలుసుకొను తెలివిరూపమై జ్ఞాన మనబడుచూ- అట్టి జ్ఞానమును ప్రకాశింపజేయుచూ కేవలజ్ఞాన మనబడుచూ అదె సత్యజ్ఞాన అనంతములుగా ప్రబలిత్రిపుటి ద్విపుటులుగా వ్యవహరిస్తూ జగద్రూపముగా పిండబ్రహ్మాండములుగా ప్రత్యగాత్మ సూత్రాత్మలుగా పరిణమించినది.

శ్లో॥ ఇంద్రజాలమిదం సర్వం - యదామరుమరీచికా।
అఖండితమనాకారం - వర్తతే కేవలం శివం ॥

ఈ జగత్తంతయు కనపడునదంతయు ఇంద్రజాలము వంటిది. అనగా యెండమావుల వంటిది- వాస్తవము కాదు వాస్తవమునకు నిత్యమైనది సత్యమైనది ఆకారవికారములు లేనిది అది కేవలము శివస్వరూపమైనది. దానికే **"నిత్య సర్వగత స్థాణు రచలోయం సనాతన"** అనగా మిద్యా స్వరూపములను మాయకాయముచేత చూచి సత్యమని భ్రమించుచున్నావు-అనగా చావు పుట్టుకలచెందు చున్నావు. సర్వభ్రాంతులకు కారణము మూలంలేని యీగుర్తెరిగే శరీరమే- అదివున్నంతవరకు చావుపుట్టుకలు తప్పవు- యిది దేనియందు లేదో దానిని గురుకృపచేత యెరిగి, యెరిగిన యెరక యేమిలేదని యెరుగడమే మేల్కొ-గనుక పలుమారులు మిమ్ము వేడుకొనుచున్నాను.

"సత్ = రస-బ్రహ్మ"
"అసత్ = బలము-కర్మ"

సృష్టికి పూర్వము సత్తులేదు- అసత్తులేదు- సదసద్రహితంబేమి పదార్థమో దానిని శుద్ధనిర్గుణ మనిన్ని-క్షరాక్షరోపాది ద్వయదోష రహిత పరమ తత్వమని - పరమపురుషుడనిన్నీ - అశరీరనిజగురు స్వరూపమనిన్నీ - భూమయనిన్నీ పెద్దలు నిర్ణయించిరి. అందులేక కలిగిన కదిలికకే మాయయనిన్ని -ఆమాయెశక్తి ద్వయముగా క్షరాక్షరములుగా - రసబలములుగా - నిర్గుణ సగుణములుగా- పురుష ప్రకృతులుగా - సదసత్తులుగా -జ్ఞానాజ్ఞానములుగా - ఎరుకమరుపులుగా- వెలుగు చీకటులుగా ద్వంద్వలక్షణములతో విశ్వరూపముధరించినది.

పదార్థతత్వము సత్తు అసత్తు- సదసత్తులు అనుమూడు భాగములుగా పరిశీలనలోనికి వచ్చినది. కం॥ తెలుపు మృధుత్వము మధురము గల వస్తువు చక్కరనుచు గనుగొన్నట్లా - తెలివి శరీర జగంబులు గలవస్తువు బింధువని గనుగొనమని పదార్థ నిర్ణయము చేసారు శ్రీ భాగవతుల కృష్ణ ప్రభువులు - నిజనిర్ణయము తెలియపరచుటలో కం॥ రసమనదగనిది వస్తువ బసవన్న కదెట్టు లెరుక ప్రభువుకు దెలుసున్ బసవేశ్వరులకు దెలియపడలేదు గురువుగారైనా అల్లమాప్రభువు ద్వారా తెలుసుకొన్నాడు. అనగా రసమనదగనిది సదసద్రహితంబైనది శుద్ధనిర్గుణతత్వము దేహదారియైన అదో ముఖముగా ప్రాణేంద్రియములనెక్కి జ్ఞానేంద్రియముల ద్వారాగా విషయలోలుడై కర్మేంద్రియముల ద్వారాగా కర్మలొనర్చె బసవడికి తెలియబడదు. దాని నెక్కి ఊర్ధ్వముఖముగా నిరంతరము నిలకడైన ఈశ్వరునికి తప్ప మిగతావారందరికి విషముతో సమానము. విషముతో సమానమైన విషయవాసనలతో తిరుగాడేవానికెన్నడు తెలియబడదు.

**8. కం॥ తనగొప్ప నెంచరేమో జనులని - తలపోసిసాధుజన కృత కవితల్
వినడి - తరులు వినగోరిన వినకనరాదనుచు-మనసువిరుచూ
దుర్జనుడూ=వినివినిపించు వేడ్క సజ్జనుడూ= కన్నవొచ్చెముంజేతి
కంకణాలకు వేరే-ఘననిల్వుటద్దాము- గావెలెనా మనసు - విరుచూ
దుర్జనుడూ= వినివినిపించు వేడ్కసజ్జనుడూ ॥ 18**

భావము: తన గొప్పతనమునకు అనగా వునికికి భంగము కలుగునని స్వార్థ వ్యక్తిగత అభిమానపరుడు సాధు జనకృత కవితల్ వినడు- ఇతరులు వినగోరిన వినకనరాదనుచూ - వినగోరిన మనుజుల ఆటంక పరుస్తూ మనసు విరిచే ప్రయత్నము చేయువాడు ధూర్జనుడూ- కనవొచ్చె ముంజేతి కంకణాల జూచుటకు మరియొక నిలువుటద్దాము కావలెనా అని ధ్వని ముఖతన్మాత్రలతో కూడిన మిశ్రమభూతబయలునే పరిపూర్ణ పరబయలని తాచెద్దకోతి వనమంతా చెరుచునట్లు గురుభక్తులందరిని దారిమళ్ళించి గురూక్త మార్గమునకు దూరము చేస్తాడు ధూర్జనుడూ సజ్జనుడు పెద్దలు చేయు ప్రసంగములను వింటూ ఇటువంటి గొప్ప వాక్యములు జాగ్రత్తగా వినండి అని వినెవారిని ప్రోత్సహిస్తాడు. కనుల యెదుట కానపడు బయలులో పంచభూతములు మిశ్రముగావున్నదని వాటిని వేరుచేపరచెదు యుక్తి గురుధర్మపద్ధతిగా గ్రహించవలసినదని - అట్లు కానిచో యెరుక భ్రాంతి తొలగదని- బోధజేయుచూ గురుభక్తి కుదుర్చును.

9 కం॥ ఆగామీకథయెట్లన బాగుగ వివరింతు చెవుల పండువుగాగన్ -
ఆగమ నిగమో పనిషత్సా గర మధితార్థమవల-సాంగో పాంగము
గాన్=దయతో వినుడీసాంగోపాంగముగాన్=ప్రాగర్థ చరమార్థ
యోగాములకును - సంయోగాముగావించి నేగుర్తెరిగిన దంతా
సాంగోపాంగము గాన్= దయతో వినుడీ సాంగోపాంగముగాన్॥ 19

భావము: ఈ గ్రంథములో ముందు చెప్పబూనిన కథా విధానము ఎట్లనగా - ఆగమములు - నిగమములు - ఉపనిషత్తులు ఒకసాగరముగా చేసి తరచగా తేలిన సారము మరియు మత్ గురుదేవుల కృపాకటాక్షే క్షణముల ద్వారా పొందిన అచలపరిపూర్ణపరబయలును అగు ప్రాగార్థ చరమార్థములకు సంయోగముగావించి నేగుర్తెరిగిన దంతా - మధితార్థము మీ చెవులకు ఇంపుగా సంపూర్ణముగా వినజేసెదనని - మీరు దయతో వినుడని సంబోధించినారు.

వేదములు

ఋగ్వేదము	యజుర్వేదము	సామవేదము	అధర్వణవేదము
21 శాఖలు	109 శాఖలు	1000 శాఖలు	50 శాఖలు
పాదచరణవ్యవస్తగలవి మంత్రములు - ఋక్కులు	గద్యరూపముననుండు మంత్రము యజుస్సులు	గాయిత్ర్యాదిసామములచే గానము చేయబడునవి. ఋక్కులు సామములు	మంత్రములు-ఛందస్సులతో కూడిన మంత్రములు - యధర్వణములు

బ్రాహ్మణములు

వేద మంత్రముల అర్థము నెరుగజాలని వారికి వేదార్థము భోదపడుటకు మహర్షులు రచించినవారికి బ్రాహ్మణములని పేరు

ఐతరేయము	శథపతము	తాండ్యము	గోపథము

కాంఢములు

ఉపాసనకాండము	కర్మకాండము	జ్ఞానకాండము
232 ఉపనిషత్తులు ధ్యేయ బ్రహ్మమును బోధించును	840 ఉపనిషత్తులు- కర్మములబోధించును	108 ఉపనిషత్తులు జ్ఞేయబ్రహ్మమును బోధించును

ఉపవేదములు

ఆయుర్వేదము	ధనుర్వేదము	గాంధర్వవేదము	అర్థవేదములు
చరకము - వాగ్భట్టము మొదలగు చికిత్సాగ్రంధములు బ్రహ్మ-ప్రజాపతి - అశ్వినీకుమారులు ధన్వంతరి మొదలైనవారు రచించినవి.	ముక్తిము - అముక్తము- ముక్తాముక్తము - యంత్రముక్తము ఖడ్గము - బల్లెము - గుండు ఇవి బ్రహ్మ- ప్రజాపతి - అగ్ని వరుణాది దేవతలతో విశ్వామిత్రుడు పొందినాడు.	స్వర్గ-తాళ-నృత్యవాద్యకళలచే ఆరాధన ద్వారా పరమాత్మజ్ఞానము పొందుట భరతునిచే	నీతిశాస్త్రము- అశ్వశాస్త్రము శిల్పి శాస్త్రము - పాకిశాస్త్రము ధనసంపాదనోపాయములు

వేదవేదాంగములు

శిక్ష	వ్యాకరణము	కల్ప సూత్రములు	నిరుక్తము యాస్కులు	జ్యోతిషము	పింగళము
పాణిణి	పాణిణీ	కాత్యాయనుడు	వైదిక కర్మల	ఆదిత్యుడు	పింగళముని
వేదశబోధచ్ఛా రణవిధము	వేదశబ్దంబుల శుద్ధ జ్ఞానము వ్యాకరణము సూత్రముగా వ్రాయబడినది.	అశ్వలాయనుడు వేదమునందు బోధింప బడెడి కర్మంబుల ననుష్టించెడి యజ్ఞముల చేయించెడివి	ననుష్ఠించెడు విధము. కాలము నిఘంటు గ్రంధము	గార్గి వైదిక ప్రసిద్ధి పదంబుల అర్ధ జ్ఞానముసంజ్ఞల తెలియజేయునవి	వేదమునందుచెప్పబడిన గాయిత్రి మొదలగు ఛందస్సు యొక్క జ్ఞానము తెలుపు గ్రంధము

ఉపవేదాంగములు

న్యాయము	వైశేషికము	సాంఖ్యము	యోగము	పూర్వమిమాంస	ఉత్తర మీమాంస
గౌతమమహర్షి	కణాదుడు	కపిలుడు	పతంజలి	జైమినిముని	వేదవ్యాసుడు
ప్రమాణ వివేచన న్యాయసూత్రములు అనుసరించి బుద్ధి వివేకమున జన్యము	కాల ప్రాముఖ్యము పదార్థస్వరూప నిర్ణయము	మూలతత్వ విచారణ ప్రకృతి పురుష వివేకము	జ్ఞానసిద్ధికై వలయు యోగ సూత్రములు	కర్మకాండ పద్ధతిని ఉపాసనాకాండమున ధర్మ వివేచనము	బ్రహ్మ జ్ఞాన ప్రత్యక్షమునకై జ్ఞానోపాసన సాధనములు

ఉపనిషత్తులు

కర్మకాండమునకు సంబంధించినవి	840	ఆగమములు
ఉపాసనాకాండమునకు సంబందించినవి	232	28 ఆగమశాస్త్రములు
జ్ఞానకాండమునకు సంబంధించినవి	108	4 వేదములు నిగమములు
	1180	1180 ఉపనిషత్తులు

వీటి నన్నింటని సాగరముగా జేసి అందుపొందిన అనుభవము+గురుకృప కటాక్షము విశేషము ఈ కందార్థములో పొందుపరచనైనది అందుచేత దయతో వినుడి అని గ్రంథకర్త అభిప్రాయము.

2. గురుశిష్యాన్యోన్యదర్శనం

10 కం॥ సాధన సంపత్తియుగల సాధకుడొకనరుడు - ఘోర సంసారము
నన్ - బాధపడలేక తనపుణ్యోదయమున గురునిగాంచి యురుతర
భక్తిన్=శరణని మ్రొక్కిమరిమారి యుక్తిన్=బోధాజేయుము
పుణ్యపురుషామాబోంట్లాకు - సాధించదగు ముఖ్య సాధనాని పల్కె
నురుతర భక్తిన్= శరణనిమ్రొక్కి మరిమారి యుక్తిన్ = 22

భావము: సాధన సంపత్తి యుగల సాధకుడొకనరుడు ఘోరసంసారమున బాధపడలేక ఆఘోరసంసారము నుండి విముక్తి ప్రసాదించె సద్గురువును అన్వేషించి దర్శించి ద్వాదశ నమస్కారములు భక్తి పూర్వకముగా జేసి - ఓపుణ్యపురుషా మాబోటి జననమరణము పున:పున: చెందజాలక మీదాపున జేరిన మాబోటి వారిని ఏ విధమున తరింపజేయుదురో అందుకు తగినబోధ అందచేసి- అందుకుతగు ముఖ్యసాధన తెలుపమని వేడుకొనెను.

భద్రాద్రిరామ శతకములో కూడా సాధన చత్వారి సంపత్తి గలిగిన సాధకుడు ఒకానొకడు పరిపూర్ణబోధ గురువును జేరి ద్వాదశనమస్కారములు జేసి - తనుమన: ప్రాణముల మనోవాక్కాయ కర్మల చతుర్విధ శుశ్రూషలు జేసి ఘోర సంసార బాధనివృత్తి కోరినట్లున్నది.

బృహద్వాసిష్ఠము శ్రీ శివరామదీక్షతీయము అధసంకల్ప నివృత్తి ప్రకరణములో ఇట్లు వివరణ ఇచ్చారు. ఈ లోకమందు ఒకానొక అధికారి - అనేక జన్మాలనుండి ఈశ్వరార్పణంగా జేసిన - నిత్య నైమిత్తికాల చేతనున్నూ - సగుణోపాస్తి చేతనున్నూ శుద్ధాంతకరుణుడైన వాడున్నూ యీమనుష్యులు మొదలుకొని బ్రహ్మలోక పర్యంతర మున్నూ సర్వకర్మనిర్మితము అనిత్యమని యెరింగి - యీ జరామరణ రూపమైన సంకల్ప సంసారము నుండి భయపడ్డవాడై నిత్యానిత్యవస్తు వివేకమున్నూ - ఇహమూత్రార్థఫలభోగ విరాగమున్నూ - శమాధిషట్క సంపత్తిన్ని - ముముక్షత్వ మున్నూ యీ నాలుగు సాధనములతో కూడుకొన్న వాడై - కానుకలు చేతపట్టుకొన్నవాడై - వేదవేదాంత శాస్త్రజ్ఞుడై అనుభవనిష్ఠుడై - వుపశాంతికి సిద్ధియైన సద్గురువును శరణుబొంది - సాష్టాంగ ద్వాదశనమస్కారములు చేసి శిష్యుడు అడుగుచున్నాడు.

హేస్వామి ! పరమగురో యీ సంసారమునందు అధ్యాత్మిక - అదిభౌతిక అదిదైవిక తాపత్రయముల చేతనున్నూ - మిక్కిలి కొట్టు బడ్డ వాడనైతిని - గనుక యీ సంసార భయమువల్ల నుండి - ఆపన్న ప్రయాసల నుండిన్ని - సులభంగా యేరీతి సత్కరింతురో ఆరీతిని - సకలవేదాంతాల యొక్క తాత్పర్యముగా సంక్షేపముగా నాయందు కరుణా కటాక్షముచాత అనుగ్రహం చేయండి అని శిష్యుడు అడుగంగా గురువులు అనుగ్రహంచేస్తువున్నారు = శిష్యావిను యీ సంసారం బంధం నుండి విముక్తి అయ్యే మార్గముచెబుతాను. రావోయీ శిష్యుడా! మహావాక్యాల అర్థవిచారం వల్ల పుట్టినటువంటి జీవపరమాత్మలయొక్క ఐక్య అర్థజ్ఞానము ఏదిగలదో అదే మోక్షసాధనమని సకలవేదాంతాలయందు నిర్ణయింపబడ్డటువంటి అర్థము అనగా హేగురుస్వామి నేను యేమహావాక్యాలను యెరుగను - వాక్యార్థవిచారమున్ను యెరుగను- ఈ శ్వరున్నీ యెరుగను జీవున్ని యెరుగను - జీవేశ్వర ఐక్యసంధానమూయెరుగను- నేను నాకుబంధం యెందుచాతవచ్చినదో అదిన్నీ మోక్షము పొందే ప్రకారం యెరుగను- గనుక పరమదయామూర్తివి గనుక నాయందు దయచాతను లెస్సగా విస్తరించి అనుగ్రహం చెయ్యండి.

శ్లో॥ శ్రీ పుష్పశైలవాసాయ - పూర్ణాయ పరమాత్మనే ।
సమ్యజ్ఞాన ప్రభోధాయ - సద్గురు బ్రహ్మణేనమః ॥

శ్లో॥ మహావాక్యార్థ విజ్ఞాన - వివర్ణ గురుబోధతః ।
యదాబుద్ధి సమాలోక్య - శిష్యాభిజ్ఞాన హేతవే ॥

శ్లో॥ యస్య ప్రసాదా దహమేవ తత్వం - బ్రహ్మేతివిజానామి నిరస్థమోహః ।
తమేవ నిత్యం ప్రభుమాత్మతత్వం - శ్రీ వాసుదేవం శిరసానమామి॥

11 కం॥ శరణాగతుడగు శిష్యుని కరుణామృత-దృష్టిచాతగని-మోదము
ముప్పిరిగొన మృదువాక్యములను పరమ దయాళుండు గురుడూ-
భక్తావినుమనెనూ=సంశయమిక బాధింపదనెనూ = పరిపూర్ణ మొకటి
లేనెరుకానె దొకటుండు-పరిపూర్ణ మెరుకాల నెరిగీ యెరుకనుమాను-
భక్తావినుమనెనూ = సంశయమిక బాధింపదనెనూ॥ 23

భావము: సాధన చతుష్టయ సంపన్నుడైన మహావాక్య చతుష్ఠయ బ్రహ్మానుభవము పొందిన సాధకుడు పునరభిజననం పునరభిమరణం - **జనరేజనరే జఠరే శయనం- ఇహాసంసారే బహుదుస్సారే-** అని పరితపించుచూ మీచాటు జొచ్చితిని అని వచ్చి శరణాగతుడైన శిష్యుని వినయ విధేయతలకు సంతసించి - పరిపూర్ణ పరబయలు సూచనచేయగానే కనుక్కోనే సూక్ష్మ గ్రాహి అని కరుణామృత దృష్టి చేత వీక్షించి తనలోని ఆనందము పెల్లుబికి ముప్పిరిగొని మృధుమధురమైన వాక్యముల పరము ప్రసాదించు పరమదయాళువు గురుడు శిష్యుని భక్తా వినుమనెనూ - ఇవి వినికని నంతలో ఇంతవరకు నిన్ను కలవరపరచిన సంశయములు ఇకనిన్ను బాధింపవు అనెనూ.

నేను తెలియజేయు విధానమెట్లనగా స్వతః సిద్ధమైన పరిపూర్ణ పరబయలనెదొకటి - జననమరణములు గలిగిన యెరుకనే దొకటి యెరిగిన యెరుకను విడుచుటే గురుబోధలోని ఆంతర్యము. పరిపూర్ణ మెరిగినది యెరుకే- యెరుకనెరిగినదెరుకే- పరిపూర్ణ పరబయలుకు యెరుక కెట్టి సంబంధము లేదని యెరిగి యెరుక నిడచినది యెరుకే. ఇవే ముప్పిరిగొను మృదువాక్యములని గురుడెరిగించ శిష్యుడు జననమరణ రూపమైన సంశయమిడిచి యుండెను.

12.కం॥ ఏ సాధన నీకెందుకు వీసానికి బనికిరాదు - వినుమాయయ్యా -
నేసాధులచే విన్నది యేసాధన లేనిబోధ నెరిగింతుపోకూ = సాధన
లందుమరిగితెరాకూ=యేసాధనల జోలి యేనొల్లననినీవు బాసా
జేసితివేనీ పరిపూర్ణాబోధనేనెరిగింతు పోకూ= సాధనలందు
మరిగీతేరాకూ= కం=24

భావము: ఈ కందార్ధమందు ఏసాధననీకెందుకు వీసానికిబనికిరాదు అనుటలో- ఇది అందరికి సంబంధించన వాక్యమా ! ఎవరిని ఉద్దేశించి వ్రాయనైనది- సాధనసంపత్తి గలిగుండియు పూర్వమీమాంస మందు **"అధాతోధర్మజిజ్ఞాస"** అనుసూత్రముననుసరించి వేదనిర్ణయపద్ధతిని యజ్ఞయాగాది క్రతువులు కర్మకాండలు చేయనిచో ప్రకృతినుండి విమోచనము జరుగదని చతుర్విధ కర్మలలో నిత్యనైమిత్తికకర్మలు ఆచరించిన మోక్షము సిద్దించునని బోధింప ఒక ప్రక్క వాటిని ఆచరిస్తూ - మరొకప్రక్కన ఉత్తరమీమాంసలో వ్యాస ప్రతిపాదిత

బ్రహ్మసూత్రములలో **"అథాతో బ్రహ్మజిజ్ఞాస"** అనగా వేదములు సంపూర్ణ అధ్యయనము తరువాత వేదపద్ధతిని కర్మలా చరించువారికి తత్ ఫలము - సాధన చతుష్టయ సంపత్తి కలుగును. తత్స్థితి పరునికి" **బ్రహ్మవిద్ బ్రహ్మైవభవతి బ్రహ్మవిధాప్నోతిపరం"** అనె పరమును గూర్చి చింతన ఏర్పడును.

ఎట్లనగా బీజమునందు అణగివున్న వృక్షము- బీజాకారముగా వుండి వృక్షాకారముపొంది- తిరిగి వృక్షమునందు కలుగు ఫలములయందు తిరిగి భీజరూపముగా వచ్చుచున్నది. జన్మకారణమగు మూలము భీజము నశించుటలేదు. ఇందు బీజనాశణము కానిదే జననమరణములు తప్పవు. కనుక **ఇహసంసారే బహుధుస్సారే** అని ఘోరసంసార నివృత్తికై పరితపించు విధానముతో అచల పరిపూర్ణబోధగురుని జేరినట్లున్నది. అట్టి సాధకునికి ఏ సాధన నీకెందుకని అన్నట్లు తిరిగి సాధన మార్గముల జోలివల్లనని నాకు బాస చేసినచో సృష్టికి పూర్వము సృష్టికి పరమందు సృష్టివున్నపుడు చావు పుట్టుకలులేక సకలదేశంబుల సకలకాలంబుల సకలవస్తువుల చలనలేక చావు పుట్టుకలులేని అచలపరిపూర్ణ పరబయలు వుండజూపి - అందులేక వున్నట్లుగాతోచుచున్న మూలంలేని యీగుర్తేరిగే శరీరము యేమీలేదని యెరుకజోలివిడిపించెదను. ఇందు యేసాధన మార్గము వీసానికి పనికిరాదు- **అష్టాంగయోగములచే కష్టించె ప్రజలవలె కష్టించక - యీ స్పష్టమగు బోధవినుము** - విన్నట్లైతె మీమునుపటి కష్టములన్ని తొలగి కడకేగుజుమీ - కనుక ఇది సాధనాంతర నిరపేక్ష్యము. మిగతాసామాన్యులందరు గురుసాంప్రదాయక ధర్మపద్ధతిని అనుసరించవలసినదే.

భక్తి కర్మ జ్ఞానయోగాదులన్నియు అచలపరిపూర్ణ రాజయోగ పద్ధతియందు అంతర్భాగమే. గురూపాసనము విధిగా చేయవలెను. ఇది భక్తి మార్గము త్రికరణశుద్ధితో మనోవాక్కాయముల కర్మలు చేయవలె కనుక కర్మమార్గము. గురువు దర్శింప జేసిన ఆత్మవస్తువును తెలిసి తానే అఖండ యెరుక స్వరూపుడనని యెరిగి ధ్యానించ ధ్యానయోగమార్గము.

అఖండ యెరుకనే గాక పరిపూర్ణ పరబయలు గూడా సద్గురు మూలముగా తెలిసి దానియందు లేనెరుకకు మూలంగాని స్థానముగాని లేదని బోధించు బోధగనుక అతీతజ్ఞానమార్గము అని కూడా అన్నారు. అఖండ స్వరూపమగు యెరుకేతానని ఆరూఢమగువరకు యీ బోధయందు అన్నిసాధనములు కలవు.

అటుపిమ్మట యెరుకను విడచి పరిపూర్ణము తెలియుటకు యెట్టి సాధనములు అవసరములేదు. పరిపూర్ణబోధ యెంమెలుకువ కాని పరిపూర్ణము మెలుకువగాదు. అట్టివానికే ఏసాధన నీకెందుకు వీసానికి పనికిరావన్నారు. పరిపూర్ణబోధకేవలవిహంగ మార్గము మాత్రము కాదు. కొందరు ఎట్టిసాధన సంపంత్తులు లేకనే సూచనకాలమందే యెరుకపోయినది. మేము పరిపూర్ణులము అచలులము అని ఆత్మవంచన చేసుకొంటున్నారు.

3. అచలలక్షణము

13. కం॥ పుట్టుట గిట్టుటలేకను- పుట్టే గిట్టేటి యెరుక పోడిమెరుగకన్-
చట్టువలె కదల కుందును బట్టబయల్ - యిట్టిదెరిగి
భావింప దగునూ= యెరుక లేక సేవింపదగునూ= వట్టియాశలచాత
పట్టూ బడకను-యీగుట్టూ దేశికు నోట ఘట్టిగ దెలుసూక-భావింప
దగునూ= యెరుకలేక సేవింపదగునూ॥ 32

భావము: పుట్టుట గిట్టుటలు లేనిది - పుట్టేగిట్టేది యెరుక జోలి యెరుగనిది - నీటిలోని చట్రాయికియెంత నీరు అలలువచ్చి తాకి యెగసినా చట్టుబండకెట్లు తెలియక కదలకుండునో అట్టిది బట్టబయలని- యెరిగి భావించి ధ్యానించదగునూ

అచలవాక్యము : పుట్టునిది చావనిది - మొదలు కొనాలేనిది - ఒకటైనా మహాత్తులేనిది- సర్వకాలం ఒక్క తీరుగా వున్నది - స్వజాతి విజాతి స్వగతబేధాలులేనిది శరీరం లేనిది-జ్ఞానకర్మలు లేనిది - నామరూపాలు లేనిది- శరీరాకారాలు కానిది- మూలంలేని యీగుర్తెరిగే శరీరం రాకమునుపు ఉన్నప్పుడూ ఏమీలేదు అని అన్నప్పుడు చచ్చినా ఒక్క తీరుగావున్నది - మూలం లేని యీగుర్తెరిగే శరీరం తోటి ఏమాత్రం సంబందము లేనిది - నీళ్లల్లో పరువుబండ వున్నట్లు వున్నది- శరీరం వున్నా శరీరాన్ని ముట్టనిది - అచలమని ప్రసిద్ధిచాతవున్నది. లోపటాబయటా అనే మర్యాద లేక సమస్తమైన వస్తువులయందు చలించక దేనిని స్పృశించక వున్నది- మూలంలేనియీ గుర్తెరిగే శరీరము తనలో వున్నప్పటికి తానుదేనికి అధిష్ఠానము కానిది - మూలంలేని యీ గుర్తెరిగే శరీరానికి మూలం కానిది గురుస్వరూపమైనది. **అచ్ఛేద్య-అదాహ్య-అక్లేద్య అశోష్యమైనది** శరీరాలలో చొర్రనిది వెళ్లిపోనిది - సాధన సాధ్య పరామర్శరహితమైనది- ఇరువదియైదు తత్వాలకు ఆవలిది - క్షేత్ర క్షేత్రాజ్ఞాఖ్య జీవోపాది లేనిది - తత్వాతీతమైనది -

ద్వైతాద్వైత రహిత పరమతత్త్వమైనది. మహాద్వైతమైనది - మూలంలేని యీగుర్తెరిగే శరీరం రాకమునుపు ఉన్నప్పుడు లేకపోయినపుడు అనేటి సార్వకాలం వుండేది- ప్రపంచం తనలో వున్నా ప్రపంచాన్ని ముట్టనిది సంబంధలేనిది - తానే తానై వున్నది - క్షరాక్షర విలక్షణమైన ఉత్తమ పురుషుడైనది - గురుసూచనలేనివారికి కనుక్కొరానిది - ఆత్మ బ్రహ్మమన గుర్తెరిగే చైతన్యమును యెరుగనిది- స్థూల సూక్ష్మకారణ మహాకారణములనె దేహచతుష్ఠయమున్నూ జాగ్ర స్వప్న సుషుప్తి తురీయములనె నాలుగు అవస్థలున్నూ విశ్వతైజస ప్రాజ్ఞ ప్రత్యగాత్మలనె నాలుగు అభిమానులున్నూ కలిసిన పన్నెండూ యేమిలేనిది= పంచ ప్రాణములున్నూ - దశేంద్రియములున్నూ- అంతఃకరణరూపమైన జ్ఞానమున్నూ కలిసిన షోడశ వికారములన్నూ లేనిది - యీ శరీరమందే శరీరంలేక వున్నది - **షడ్వింశః పురుషోత్తమః** అని వున్నది - యీ నామరూపాలు లేనిదానికి ఆత్మ అని బ్రహ్మమని జ్ఞప్తి అని పేర్లు కల్తగురువులు పెట్టినారు - వత్తిలేని దీపమువంటిది -అక్షర పరబ్రహ్మము కంటే వేరైనది- యీ గుర్తెరిగే చైతన్యం పుట్టకమునుపు స్వతః సిద్ధమై చలించక వున్నది.

సద్గురుముఖతా యెరిగి భావించదగినదేగాని - సాధనల చాతసాధ్యము కానిది - ఊహాపోహలకు ఊహింపరానిది- సద్గురు కృపాకటాక్షేక్షణముల చాతనే సాధ్యమైనది - పై అచల 210 వాక్యముల విచారణ ద్వారా తప్ప ఆశపాశములకు అందనిది - సద్గురూక్త ధర్మపద్ధతిగా దేశికేంద్రుల ద్వారా ఘంట్టిగా ధృఢపరచుకోవలసినదేగాని అన్యధాయీగురు గుట్టూ యెవరికీనీ యెరుకపడదు- అందుకే లేదంటే అంతటావున్నది- వున్నదంటే కానరానిది = ఆకాశమువంటిదని శివరామ దీక్షితుల వారు సంబోధించినారు - శ్రీ భాగవతుల కృష్ణ ప్రభు ఉపాది విరహితాకాశమేది కలదో అదె బ్రహ్మ - ఆబ్రహ్మ నిరాభాసబ్రహ్మమని - ఇది నిశ్శబ్దమని - ఇదె వుత్తబట్టబయలని విశదీకరించారు = ఇది పరమరహస్యము- గురుగుహ్యము

14. **కం॥ ఆకాశాదిక భూతానీకాత్మకమగుచు యెరుక యీ జగమయ్యెన్ -**
రాకడపోకడ దీనికి ప్రాకటముగ దేనిలోనొ - బట్టబయలదిరా =
కాదనియంటే - వట్టి పల్కిదిరా = లోకత్రయము తనలోపాల
దిరుగాగ - జోకాతోడుత దానిజోలెరుగనిది యేదొ-బట్టా
బయలదిరా = కాదనియంటే - వట్టి పల్కిదిరా ॥ 38

మహోఅద్వైత కం॥ **ఆకాశాధిక పంచభూతములు - నీకాత్మేయెరుకా**
గదా -లోకములట్లే రాకడపోకడ - ప్రాకటముగ బయల్ లోనెగదా=
జోకతొ లోకముల్ -తనలో దిరుగగ జోలెరుగనిది బయలుగదా -
కాకుంటే అది వట్టిమాటయను- కారణ కార్యముల్ లేదుగదా ॥

భావము : ఆకాశాధికమగు యెరుక పంచభూతములుగానై - ఆపంచభూతములే జగద్రూపకమై అనగాస్తావరజంగమ జీవోపాదిరూపమున జగమైనది - దీనియందు యెరుక ఆత్మగా లోపల బయట నిండుకొని స్వర్గమర్త్య పాతాళములుగా పరిణమించి వ్యవహారములు చేయుచున్నది - ఈ మూడులోకములతో కూడిన యెరుక రహితము దేనియందు వున్నట్లు తోచుచున్నదో అదియెపరిపూర్ణపర బాహ్యము లోకత్రయములు తన లోపల దిరుగాగ లోక త్రయములు అనగా పిండాండ వ్యష్టి శరీరమునందు జాగ్రత్త - స్వప్నలోకము- సుషుప్తిలోకము తనయందె వచ్చి పోవుచున్ననూ తాను సాక్షి రూపముగా అందలి విషయములను ఎఱుగు చున్ననూ- అఖండ చేతన బ్రహ్మము సర్వసాక్షిగా వున్ననూ- సాక్షిరహిత పరబయలెట్లు ఎరుగదో అట్లే బ్రహ్మాండమందు. ఎండ చీకటి వెన్నెలలు తనలోపల వచ్చి పోవుచున్ననూ- తాను దేనియందు కలియక ఎట్లు అంటకున్నదో అట్లు ఎండ వెన్నెల చీకటులే త్రిలోకములు ఇవి బయలందు వచ్చి పోవుచున్ననూ వాటి జోలియెరుగనది బట్టబయలని నిర్ణయము ఉపాదులయొక్క సృష్ఠి స్థితి లయాదులు త్రిగుణ సామ్య ప్రకృతివిగాని యెరుకది కాదంటివా? ఆకాశాదికమగు కూటస్త చైతన్య ఆత్మే దేహేంద్రియములుగా పరిణమించి అందు యెరుకరూపముగా తోచి సర్వమునూ గుర్తెరుగుచున్నది. అతి ఒక వస్తువుగా లేదు. ఆ ఆత్మేపరిణామము చెందనిచో దేహేంద్రియవాక్కులు వట్టివే అగును.

యెరుక పరిపూర్ణమందు లేదు - మరియెరుక ఎక్కడ వున్నది - అనగా యెరుక యొక్క ఆవరణయందె యెరుకున్నది. దేహ,ఇంద్రియ, మనస్సులే ఆవరణములు - అవిలేనప్పుడు ఎరుక పనిచేయదు - దేహేంద్రియ మనస్సులు లేనపుడు అవి ప్రకృతి ఆవరణమునందుండును - ప్రకాశావరణలేని దీపముండనట్లు బెల్లముగడ్డ లేక తీపివుండనట్లు ఆవరణ లేని యెరుక వుండదు. మనః ఇంద్రియ, దేహ సముదాయమునకే యెరుకని పేరు ఇందు ఏవొక్కటి లేకున్నా యెరుక వునికి వుండదు.

ఆకాశాధిక పంచభూతములే పంచాక్షరములనుఒనమ శివాయ, దాని అర్థమేమనగా ప్రణవమే పంచభూతములుగా పరిణమించి జగద్రూపమాయెను-ప్రణవము మినహా పంచభూతములు లేవు. ఓ అనగా ఆకాశము; న, అనగా వాయువు; మః=అగ్ని ; శి= కుంటిది జలము ; వా=పృద్వి ; య అనగా జగత్తాయె ననుట.

15. కం॥ **యెరుకైన భూతపంచక మెరుకకు చరణములు కటియు**
హృదయము గళమున్ - శిరమును నయ్యెను క్రమమున -
ధరణిమొదల్ జేసి యిట్లు తనయాగుర్తెరుగూ= గగనము
బయలంచనరాదీ మరుగూ = యెరుగకాకాశమె పరిపూర్ణమనుచు -
కొందరు బల్కిరిది వినిగురిదప్పి యుండేవు = తనయా గుర్తెరుగూ=
గగనముబయలంచనరాదీ మరుగూ॥ 42

భావము : యెరుకస్వరూపమైనట్టి పంచభూతములే యెరుకకు దేహము యెట్లన-పృధ్విచరణములుగాను - జలము కటిగాను- అగ్ని హృదయము గాను - వాయువు కంఠముగాను - ఆకాశము శిరస్సుగాను ఈ ప్రకారముగా ఏర్పడిన దేహమగు పంచభూతములలో శిరస్సునందు సాక్షిభూతమైన యెరుకున్నదని కనుక ఆకాశమే పరిపూర్ణ పరబయలని పరమాత్మని పల్కుదురు-అందుకు కారణమేమనగా అచలగురువులు సూచించు నిజ బయలెరుగక ఎరుకే పరిపూర్ణమ నుటకిదే కారణము.

16 **విత్తే చెట్టై పుట్టును-విత్తేవిత్తనమురీతి వెలయునుధర పై -**
విత్తుకు చెట్టుకు వేరే - విత్తనమొకటున్న దనిన వినగూడదో యీ=
తనకు దాబుట్టును వినవోయీ = విత్తూ చెట్టుల రెంటి విధమీ
భూమెరుగాన- ట్లుత్తా బయలెరుగాదు - సత్తూచిత్తులరెంట్ని -
వినగూడదో యీ = తనకుదా - బుట్టును వినవోయి ॥ 43

భావము : విత్తే చెట్టు రూపము ధరించును తిరిగి ఆ విత్తు చెట్టందు విత్తనముల రూపమున **"ఏకం అనేకంభవతి"** అనున్యాయమున పుట్టుకొస్తూన్నవి. ఇందు విత్తు కారణరూపము చెట్టు కార్య రూపము - ఇట్లు కార్యకారణరూపములుగా యెరుకే పరిభ్రమణ చెందుతుంది గాని - వీటికి మరియొక కారణవస్తువులేదు-అట్టు ఎవరైన చెప్పిన వారి మాటలు నమ్మకూడదని భావము విత్తు చెట్టురూపముగా

మారినా- ఆచెట్లందు విత్తనములు - తిరిగి విత్తనములు చెట్టైన వాటి పరిణామము భూమి ఎట్లు యెరుగదో అట్లు ఉత్తబట్టబయలు యెరుక యొక్క సృష్టి స్థితిలయముల నెరుగదు.

17 కం॥ చెట్టే మూలము విత్తుకు చెట్టుకుమూలంబు విత్తు - క్షితిపై రెండున్
పుట్టిన చచ్చిన రెంటిని- ఘట్టిగ తానెరుగకుండూ గదరాయీనేలా =
నీవీరీతి గనుగొన వేలా = పుట్టూచు గిట్టూచు పాలుపొందు తను
వెరుక - లిట్టి విచిత్రాము లెన్నాదెరుగదు బయలు గదరాయీ నెలా=
నీవీరీతి కనుగొనవేలా॥ 44

భావము: విత్తుకు మూలం చెట్టు చెట్టుకు మూలం విత్తు ఈ రెండు భూమండలమందు పుట్టినను చచ్చినను భూమి యెట్లు తెలియదో ఆ విధము నీవెందుకు తెలుసుకొనవు పుట్టుచూ గిట్టుచు నుండేటి తనువెరుకల చిత్రములను బయలెన్నదెరుగదని భావము.

ఈ సృష్టిలో యేజాతివిత్తనమునకు ఆజాతి చెట్లు చేమలు జంతువులు పక్షులు క్రిమికీటకములు మానవులు పుట్టును. వేరొక జాతి కలుగదుగదా ! అదిబీజవృక్షన్యాయముగా పక్షులు, జంతువులు, మానవులు, తల్లిదండ్రుల మూలముగా జన్మింతురు. సృష్టి ఆదిలో ఇన్ని జాతులకు మూల బీజమేది? తల్లి దండ్రులెవరు ఇది విచారించవలెను. ఇందుకు భద్రాద్రిరామశకతకములో **ఆత్మయందున నేక మాకాశముదయించె- నాకాశమందనిలంబుబుట్టె-నని లంబువల్లను అగ్ని హోత్రుడు బుట్టె - అగ్ని హోత్రము వల్ల నప్పుబుట్టె- నప్పువల్లను మహీయవనిస్థలియు బుట్టె - నవనియందోషదులమరబుట్టె - నోషదులందున నొనర నన్నము బుట్టె నన్నమందున నరులాది సకల జంతుజాలంబులాయె- నీజగయుగంబు లాయెనీరీతి పరమాత్మ మాయవలన** ॥ రమ్య ॥ ఆత్మయందున మాయ, ఆత్మసత్తాచే చలనము పొంది ఆకాశవాయు అగ్ని జల పృధ్విలుగా క్రమముగా పరిణామము జెంది, చివరిదగు పృధ్వి ఆధారముగానున్నా భీజరూపము వహించి క్రమముగా రాళ్లురప్పలు, చెట్లు చేమలు నీటినాధారముగా క్రిమి కీటకములు, జలచరములు, అటుపై చెట్లపై పక్షులు చెట్ల క్రింద గుహలలో జంతువులు చివరకు మానవులు ఏర్పడిరి. అటుపై ఏజాతికి ఆజాతి విడవకుండ

వుత్పత్తి జరుగుచున్నది. ఇట్లు విచారించగా సర్వసృష్టికిభూమి భీజము - ఆబ్రమను పోషించి రూపధారనకు చేయూతనిచ్చి నది జలము- దానిని స్థిరరూపము నొసంగినది అగ్ని - ప్రాణసత్తానొసంగినది. వాయువు - దానికి ఆవరణరూపముగా నిలిచినది ఆకాశము. ఇన్నిటికి మూలకారణముగా నుండి సత్తా మాత్రమై సృష్టిధారణ చేయుటకు పంచభూతములుగా పరిణమించి అందు వర్ణ గుణ శక్తి బీజ దేవతలు గాను తాను సూత్రాత్మడుగా నిలచి సృష్టి స్థితిలయ విస్తీర్ణ ఆకర్షణ క్రియలనొనర్చుచున్నది - అనగా అధిష్ఠాన బ్రహ్మమే చైతన్యము గాను తనయందలి పదార్థరూపమగు మాయ అవ్యక్త మహత్ మహదహంకార పంచతన్మాత్ర పంచభూతములు కలిసి జగద్రూపమైనది. ఇట్లు సర్వమునకు బ్రహ్మమే కారణ కార్యరూపమైవుండుట చేత అధిష్ఠాన చేతన స్వయంప్రకాశ సత్తాంశ బ్రహ్మమైయుండుట చేత - తనకు ఇంకొకటి కారణం కానందున మూలంలేని యీ గుర్తెరిగే శరీరము ఏమీ లేదని సర్వసృష్టికి నేనే కారణ కార్యముగా వున్నందున **- నేనాడు దాననౌదును. నేనే మగవాడనౌదు- నేనే నన్నున్ నేనీవటంచు గూడుదు నారీ నరసంగమమున నయగుణరత్నా ॥**

4. యెరుకలక్షణము

18 కం॥ యెరుకే దేహేంద్రియములు-యెరుకేవర్ణాశ్రమములు-యెరుకే శృతు
లున్ - యెరుకేనీవును నేనును యెరుకే సతిసోదరాదు- లెరుగుము
వత్సా = నేదీర్చెద నిదుగొ నీయిచ్ఛా = హరి హర బ్రహ్మాది సురనరగిరి
సరిత్తరు మృగముఖచరా చరమూలు యెరుకాని - యెరుగుము వత్సా=
నేదీర్చెదనిదుగొనీ యిచ్ఛా ॥ 45

భావము : దేహమన్నా యెరుకే ఇంద్రియములన్నాయెరుకే - బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాది చాతుర్వర్ణములు యెరుకే- గృహస్థము బ్రహ్మత్వము వానప్రస్తము సన్యాసాది చతురాశ్రమధర్మములున్నా యెరుకే- వేదశృతులు స్మృతిరూపధర్మశాస్త్రములున్నా యెరుకే- మనః ప్రాణరూపమైన యెరుక ఏకైకద్వంద్వ ద్వంద్వైక్య ఏకరూపముగా నేను నీవులై శరీరాత్మల దేహిదేహముల విధంబున భార్య బిడ్డలు సోదరసోదరీమనులుగా తాతముత్తాతలు మనుమలు మునిమనుమలుగా ఏకానేకముగా తెలియబడునదంతయు యెరుకే. పరమాత్మసంకల్పరూపమైన నియమితదేవతలు బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వర సదాశివులు మొదలగువారు నరులు గిరులు నదీనదములు సముద్రాదులు

తరులతాగుల్మాదులు మృగములు పక్షిజాతులు వీటి అన్నింటికి ఆధార భూతములైన పంచభూతములు చరాచరరూపసృష్ఠి అంతయు యెరుకెనని యెరుగుమని శిష్యునకు బోధించినారు. గురువుగారు= ఇతః పూర్వము వినివున్న ఇతర బోధలలో అధిష్ఠానరూపమైన బ్రహ్మమునే పరిపూర్ణమని అదెశాశ్వతమైనదని.

సృష్ఠికి ఉపాదానకారములైన పంచభూతాత్మ త్రిగుణాత్మక ప్రకృతి మాయగుణ ప్రకృతి జడప్రకృతులని ఇవే జన్మాదుల పొందుచున్నవని- గ్రహించి కర్మత్రయములను విశ్వసించి యున్నందున ఇపుడు అచల పరిపూర్ణ సిద్ధాంత ప్రబోధనాచార్యుల సద్భోదచేత అధిష్ఠాన బ్రహ్మమగు యెరుకే మాయమని, యెరుక మరుపులకు కారణము యెరుకేయని తెలిపి తనను బంధవిమోచనుని జేసెను.

సీ॥ యెవ్వనిచే జనించె - జగమెవ్వనిలోపలనుండెలీనమై - యెవ్వని
యందు డిందుపరమేశ్వరుడెవ్వడు - మూలకారణంబెవ్వడు - అనాది
మధ్యలయుడెవ్వడు - సర్వముతానెయైనవాడెవ్వడు- వానినాత్మభవు
నీశ్వరునె శరణంబు వేడెదన్ ॥

కం॥ యొకపరి జగములు వెలినిడి-నొకపరిలోపలికిగొనుచు ఉభయము
తానై-సకలార్థ సాక్షియౌ-నాయకలంకుడునాత్మమయునేసేవింతున్ ॥

కం॥ లోకంబు లోకేశులు లోకస్థులు తెగిన తుది నలోకంబగు - పెంజీకటి
కవ్వల నెవ్వడు యేకాకృతి వెలుగు నతనినేసేవింతున్ ॥

19.కం॥ వినుమూర్ణనాభితాబుట్టిన మీదట సృజనజేయు దినము
హరించున్-ఘనమగు పటశతకోట్లను-తనలోపలి దారమునను
తానట్టె చనునూ= అట్లనెయెరుక తాబుట్టికనునూ= పనిబూని
బ్రహ్మాండభాండనంతములాను - క్షణములోపల ద్రుంచి - కనరాక
వేవేగ - తానట్టెచనునూ = అట్ల నెయెరుక - తాబుట్టికనునూ ॥ 50

భావము: శిష్యా వినుము ఊర్ణనాభి అనగా సాలెపురుగు తాను పుట్టినది మొదలుకొని తనలోపలనున్న జిగురు పదార్థముతో ముద్దినుండి వెలువడు జిగురుతో అనేకపటములు నల్లుచూ - అందు చిక్కుకొన్న క్రిమి కీటకముల తినుచూ

జీవించుచుండును. కాని తన ఆయువు క్షీణించుచున్నదనె నిజము తెలియదు- కేవలము జింహ్వాచాపల్యముననె మునిగి జీవించుచుండును-తానల్లుకొన్న దారములు పట్టు తప్పినపుడు అవె తనకు కాళ్లకు బంధమై చిక్కుకుపోయి తనలోపలి దారముననే తాను నశించుచున్నది. అట్లే యెరుక తను పనిబూనికొని తనసంకల్ప బలముచే బ్రహ్మాండ భాండములను పుట్టించుకొని అందుజడచేతన జీవోపాదులను పుట్టించి వాటికి తానే ఆధారము గా వుండి సోహం హంసోహమనే ప్రాణాధారమునై జీవన విధానమును ఏర్పరచుకొని జీవుడుగా జీవించుటకు ఆకలిదప్పులనె ప్రాణధర్మములు - శోక మోహములనె మనోధర్మము - జనన మరణముల నెశరీరధర్మము-లనెడు షడూర్ములకు లోనై జీవుడు అంతఃకరణ చతుష్ఠయముతో ప్రాణేంద్రియములనెడు వాహనములనెక్కి జ్ఞానేంద్రియములనేడు ద్వారములగుండా విషయేంద్రియములనెడు విషయ పంచకములదెలసి కర్మేంద్రియములచే కర్మలనాచరించుచూ తన అంత్యము నాలోచించక తన స్వార్థబుద్ధితో జింహ్వాచాపల్యము గుహ్యాచాపల్యములను విడువక విషయలోలుడై ఏధారము తనకు మూలాధారమై హంస సూత్రమై యుండెనో ఆయాధారమే తన అంత్యమునకు కారణమాయెను గాని మరియొకటి కాదు.

శంకరప్రభు ॥ 1 మోసమాయెను జీవ చూడగ, మోహపాశములదిక మాయెను గాశిజెందగ జేసెనీగతి కర్మమేమందూ॥ జీవామేలుకొనవే ॥

2. కల్పశతములకన్న మిక్కిలి కాలమాయెను తిరిగి చూడగ అల్పసుఖమనె కలలో మురియుచు ఆడుచున్నావు ॥ జీవా మేలుకొనవే ॥

3. కోటిజన్మములెత్తియును శతకోటి దుఃఖములనుభవించుచు - నాటి మాటలు దలచుకొంటే నాటు నీమదికీ ॥ జీవా మేలుకొనవే ॥

4. యిరువదొక వెయ్యారునూరులు జరుగుహంసలు తరుగు నాయువు హరిహరాదులు వచ్చినిల్చిన ఆగదీ తనువూ ॥ జీవా మేలుకొనవే ॥

5. లేనిపోని దుఃఖ జాలము లోనబడి చెడిపోవుటెందుకు మాన అవమానంబులని నీ మమత విడలేవు. ॥ జీవా మేలుకొనవే ॥

6. మాయ తనువై మాయ తానై మాయ పనులను జేయుచును మరి మాయ తనమర్మంబు గనవే మాయమైపోవున్ ॥ జీవా మెలుకొనవే ॥

20.కం॥ **వొక దేహధారితనువున సకలావస్థలు జనించి చనిన విధమునన్-**
అకలంకమైన బయలులో ప్రకటంబైలేనియెరుక బయలుండ జూచి=
తనముచ్చట పరికించిలేచీ= వొకకొంతశేపైన వుండేటందుకు లేక -
సకలాము తనవెంట జనుదేర జను - బట్టబయలుండజూచీ=
తనముచ్చట పరికించి లేచీ ॥ 52

భావము : ఒక దేహధారియైన యెరుకను శరీరమందు బాల్యము యౌవనము కౌమారము వృద్ధాప్యము దశలేర్పడుచున్నవి- జాగ్రత్త స్వప్న సుషుప్తి తురీయము మరణావస్థలు కలుగుచున్నవి- మరియు అన్నమయకోశ ధర్మములగు జనన మరణములు - ప్రాణమయ కోశధర్మములగు ఆకలి దప్పికలు - మనోమయ కోశధర్మములగు శోకమోహములు - విజ్ఞానమయ కోశదర్మములు ప్రపంచవ్యవహారములయందు నేర్పుగలిగి యుండడము- ఆనందమయ కోశధర్మములు వున్న సంపదతో సంతోషించుట ఈ పంచకోశధర్మకర్మలు స్థూలశరీరమునందు తెలియుచున్నవి- అటువలెనే ఏకలంకములు లేని బయలందు యెరుక ప్రకటితమై అందుతన మూలమును విచారించుకొనగా మూలముగాని స్థానముగాని లేదని తెలసి - తన సంకల్ప నిర్మిత ప్రపంచము కలవంటిదని తెలిసి యెరుక భ్రాంతి వదలివుండును.

21.కం॥ **ఆటాడి యాడకుండును- ఆటాడిన మేని బొమ్మ ఆటాడకనే**
ఆటాడు - నెరుకయనియెడి యాటాడించేడివాడు అతడెరాకర్తా=
అంతటికీ యీ యచలా మకర్తా = చేటూపాటులరెంటి చేవొచ్చు
ఫలము ముమ్మాటికను భవించి మరణా జననము లొందన
తడేరాకర్తా = అంతటికీ యీ యచలామకర్తా ॥ 54

భావము : యెరుకను పురుషుడే జాగ్రత్త అవస్తలో 25 ఇంద్రియములతో విశ్వనామముతో ఆటాడును- సుషుప్తి అవస్తలో రెండు ఇంద్రియములతో ప్రాజ్ఞనామముతో ఆడకుండును- స్వప్నావస్తలో 17 ఇంద్రియములతో తైజసనామమున ఆటాడిన మేనుబొమ్మ ఆటాడకనే ఆటాడును-యీ అంతటికి యెరుకను తురీయుడే సాక్షి ఆటాడించెడివాడు తురీయుడౌ వాడు అతడేకర్త అని నిర్ణయము = యీ అంతటికి అచలము అకర్త అని నిర్ణయము = ఇందు చేటు

పాటులరెంటి చేవచ్చు కర్మ జ్ఞానఫలముల ననుభవించుటకు అనగా ఆగామి సంచిత ప్రారబ్ధములనే త్రివిధ కర్మలచే వచ్చుఫలము ముమ్మాటికనుభవించి జాగ్రత్త స్వప్న సుప్తుల జెంది జనన మరణముల నొందుటకు అతడే కర్తాయని నిర్ణయము.

22. కం॥ **దేహమును జూచుకన్నులు దేహమునకు వేరులేనితీరున - యెరుకే**
కోహం కస్త్వం . తవదాసోహం సోహం బటంచు-చూచుచుండు
సుమీ = తనకుతానే తోచూచుండుసుమీ = దేహిదేహములానె
తెరగూన ప్రసరించి - దేహముగాని విదేహిగ తననూ తా జూచూ
చుండు సుమీ = తనకు తానె తోచూ చుండు సుమీ ॥ 55

భావము : దేహము జూచుచుండు కన్నులు ఆదేహమునకు వేరుగా లేనివిధముగా- యెరుకే దేహమై దేహముద్వారా సర్వమూ గుర్తెరుగుచున్నది. ఒకప్పుడు నేనెవ్వరు అని నీవెవ్వరని నీకు నేను దాసుడనని, మరియొకప్పుడు వీటికతీతమైన గుర్తెరుగు బ్రహ్మమునని తనకుతానే ఊహించుకొనును-తనకు తానే నానావిధములుగా తోచుచుండును. యెరుకేదేహి దేహములుగా పరిణామముచెంది - సర్వ అవయములలో ఆపాదమస్తక పర్యంతరము ఏకపద్ధతిగా తెలియుచున్నశరీర అభిమానముతో జీవుడనను కొనును- ఒకప్పుడు తనకు ఆవరణముగానున్న విశ్వము గొప్పది, దానికి అభిమాని పరమేశ్వరుడు గొప్పవాడనుకొనును కాలత్రయములందు అన్న పానాదులసమకూర్చి, కర్మానుసారముగా జన్మలనిచ్చు వాడు విశ్వాభిమాని ఈశ్వరుడని - జీవుడనైన నేను కించజ్ఞునినని - ఈశ్వరునికి నేనుదాసుడనని భావించును. పంచీకృతపంచభూత శరీర అంతఃకరణ మగు యెరుక యేదో - అదె పంచభూతరూప బ్రహ్మాండరూప కూటస్థ చైతన్య తెలివి అదెకనుక నేను అధిష్ఠాన బ్రహ్మమునని ఆవరణరహిత అధిష్ఠాన చైతన్యమునని తలంచును. నేను దేహమును గాను విదేహిగా తననుతాను జూచుచుండును.

23. కం॥ **పిండబ్రహ్మాండంబులు రెండును- యారెంటిలోని రెండ**
హములు యీ ఖండములు నాల్గుగూడి యఖండంబగు యెరుక
రూపు- గనరామా తంత్రీ=యిది దెల్పిన ఘనుడే తలిదంత్రీ=
ఖండా ఖండములూగ గనిపించె యెరుకానే- దండీదనెటి
యుద్దండూల కలనైన గనరా మాతంత్రీ = యిదిదెల్పిన ఘనుడే
తలిదంత్రీ ॥ 56

భావము : పిండమనగా వ్యష్టి దేహమునందు ఆపాదమస్తకము పర్యంతరము తెలియబడుచున్న వ్యష్టి ప్రాణము దానియందు తెలియబడుచున్న వ్యష్టి మనస్సునే అహమని – పృధ్వీనుండి ఆకాశమువరకు తెలియబడు చున్న సమిష్ఠి ప్రాణమునకు బ్రహ్మాండమని దానియందలి సమిష్ఠిమనస్సుకే మాయకే అహమని నిర్ణయము.

విషేషార్ధము : మాయ, మాయాధిష్ఠానచైతన్యము, మాయయందు ప్రతిఫలించిన చైతన్యము మూడు కలిసి ఈశ్వరుడనబడును. అంతఃకరణ, అంతఃకరణాధిష్ఠాన చైతన్యము, అంతఃకరణయందు ప్రతి ఫలించిన చైతన్యము మూడు కలిసి జీవుడుఅనబడును.

1. **మాయ అనగా ....అవ్యక్తమనుపెంజీకటి "బ్రహ్మాండము"**
2. **మాయాధిష్ఠానము అనగా.............స్వయం ప్రకాశము "బ్రహ్మాండము"**
3. **మాయాప్రతిబింబము అనగా ....మహత్తనె ప్రకాశము "బ్రహ్మాండము"**
4. **ఈశ్వరుడనగా ....యెరుగింపజెసెటిది– బ్రహ్మాండ అహము యెరుకపరచెడిది**

1. **అంతఃకరణమనగా ....మనోబుద్ధి చిత్త అహంకారములు "పిండాండము"**
2. **అంతఃకరణాధిష్ఠానము ....జ్ఞానము "పిండాండము"**
3. **అంతః కరణ ప్రతిబింబమనగా ...మిగతా ఇంద్రియములు"పిండాండము"**
4. **జీవుడు అనగా ....అవిద్య–ప్రకృతి–పిండాండ అహము యెరిగెడిది**

ఈ ఖండములు నాల్గుగూడి అఖండంబగు యెరుకరూపు – ఇందు తల్లి ప్రకృతి – తండ్రి యెరుక ఈ రెండు కలిసి యెరిగే శరీరము – యెరుకరూపు తల్లి – యెరుక తండ్రి – యీ అఖండము యెరుకను వాస్తవ నిర్ణయమును దెలిపెడి సద్గురుడే తల్లిదండ్రియనితెలియుము. ఖండాఖండములూగ గనిపించె యెరుకనె గొప్పదను చున్న మతకర్తలు యెరుకను కలలోని వారే అని నిర్ణయము.

ఈ యెరుక యొక్క మూలమును పరిశీలించిన యెడల దీనికి ఆధారము ఏది అగపడక, బహుచిత్రముగా అగుపడును. మేఘములు కేవలము నీటి ఆవిరిచే ఏర్పడినను అందులో ఏర్పడి నగపడు ఉరుములు మెరుపులు గుండె దద్దరిల్లునట్లు చేయును. యీ యెరుక యొక్క సత్తా అట్టిది. నిత్యమైనదికాకపోయినను ఎంతో వింతవింతలు అద్భుత కార్యములను చేయును. దీని బలము వర్ణించరానిది.

ఇంతబలము యీ యెరుకకు ఎట్లువచ్చినదని విచారించిన యెడల దానికి నాలుగు ఆధారములు అగుపడుచున్నవి. అవి ఏవనగా పంచభూతసమన్వితమగు 24 తత్వము లనబడు ఇంద్రియాదులచేగూడి జడరూపముగా కనబడుచున్న ఈస్థూలశరీరమునకు పిండమని పేరు - యీ పిండశరీరమును అభిమానించుచూ సత్తా మాత్రముగా వుండి, స్థూల సూక్ష్మ కారణ మహాకారణములతో కూడి ఇంద్రియాదులెల్లను నాసత్తాచే నాయాజ్ఞవలన వాటివాటి ధర్మములనుసరిస్తున్నవని, నేను అనేవాడను లేకపోయిన యీ దేహము ఇంద్రియములు వాటివాటి ధర్మములు కోల్పోవునని, నేను 25వవాడుగా వున్నానని తలంచుచూ ఏ చైతన్యము అహం భావముతో కూడినదై వున్నదో. ఆ చైతన్యము అచట "అహం" అని చెప్పబడినది- ఇచ్చట 24 తత్వములతో కూడి కదలక జఢరూపముగా నున్న దానిని పిండమని, ఇందులో కదలిక కలిగి దేహేంద్రియాదులనెల్ల కదిలించుచూ - నేను నేను అంటున్న జీవతత్వమును అహం అని తెలుపబడినది.

బ్రహ్మాండవిషయము పరిశీలించగా పంచభూతములచే ఏర్పడిన జడచేతన జీవోపాదులకు - ముందు సూక్ష్మ భూతములగు పంచతన్మాత్రలు - అహంకారము మహత్ అవ్యక్తము అనునవి నాలుగు పిండదేహములో వున్నట్లుగానే బ్రహ్మాండ విరాట్ దేహములోను వున్నవి. అచట విరాట్, హిరణ్య గర్భ, అవ్యాకృత, మూల ప్రకృతి అను నాలుగు దశలలో కూడు కొనియున్న దానిని బ్రహ్మాండ మందురు= ఈ బ్రహ్మాండమును చలింపజేయుటకు ఈశ్వర తత్వమను సత్తా మహాదాదుల కదలించు చున్నందువలన - ఆ ఈశ్వరతత్వము పిండాండములో జీవునివలె కర్తృత్వము కలిగిన దగుట వలన ఆ ఈశ్వర తత్వము బ్రహ్మాండములో అహం అని తెలుపనైననది- ఈ పిండ బ్రహ్మాండములు ఒక దానితో నొకటి సంబంధము కలిగి వున్నవి. బ్రహ్మాండములో వున్న ఖిరాట్ పురుషుడు పిండాండ జాగ్రత్తలో విశ్వుడనబడుచూ = బ్రహ్మాండములోనున్న హిరణ్య గర్భుడు పిండాండ స్వప్నావస్థలో తైజసుడనబడుచూ బ్రహ్మాండములోనున్న అవ్యాకృతుడు పిండాండములో కారణదేహములో ప్రాజ్ఞుడనబడుచూ బ్రహ్మాండములోనున్న మూల ప్రకృతి, పరమాత్మ పిండాండములో మహాకారణ దేహమందు ప్రత్యగాత్మ యనబడుచూ- బ్రహ్మాండము లోనున్న సంపద పిండాండమునకూ- పిండాండమందున్న సంపద బ్రహ్మాండమునకూ ఒక దాని నొకటి పోషించుకొనుచున్నవి- అందువలన

"**యదా పిండే తదాబ్రహ్మాండే**" అనుశృతి వాక్యము. నిప్పుగాలిచే విస్తరించినట్లు- విత్తుచే చెట్టు - చెట్టు చే విత్తులేర్పడి మహావృక్షమైనటుల, యీయెరుక పిండబ్రహ్మాండములలో విస్తరింపబడుచూ- అనేక ఆకృతులుగలిగి ఆఖండముగా తోచుచున్నది. - యీ విధమైన యెరుకను విషదముగా తెలియపరచి - యీ యెరుకకు మూలము ఏమిలేదని ఆకులో సమానముగా వున్నదని నిశ్చయపరచి మళ్లీసంశయము పుట్టకుండా చేసిన సద్గురుడే తల్లిదండ్రి - యీ యెరుక అఖండముగా తో చుచున్ననూ - అది ఖండఖండముగా నున్న దేగాని- బట్టబయలుగా కేవలాఖండముగా లేదు. అట్టి యెరుకను అఖండముగా తీసుకొని ప్రచారము చేసె ఉద్దండులైన పండితుల మాటలను కలలో నైన తలంచకుమని భావము - ఈ పిండ బ్రహ్మాండములను కొంతమంది దేహములో కంఠమునకు దిగువ భాగము పిండమనియు - కంఠం పైభాగము బ్రహ్మాండమనియు తెలుపుదురు-మరికొందరు నేత్రస్థానములో నున్న తెల్లగ్రుడ్డు - ఎఱ్ఱగ్రుడ్డు - నల్లగ్రుడ్డుకు కలిపి పిండమనియు ఆపైసునీల మైయున్నది. బ్రహ్మాండమనియు తెలుపుదురు.యీ పిండబ్రహ్మాండముల వివిరము విషదముగా సద్గురు వలన దెలసి - అఖండముగా నిర్ణయము చేయబడినది- సద్గురు సూచన ద్వారా పొందిన కృపచే విచారించగా యీ అఖండానుభవము రహితమని నిర్ణయము.

24.కం॥ పాపములు పుణ్యములు భువిబ్రాపించును. యెరుక చాత భ్రమసిన వారిన్-ప్రాపింప వెరుక నెడశిన తాపసులను చిత్తమందు తగదెల్సు కొనుమీ=ఆగామి బోధను లెస్సా వినుమీ= పాపాలలో శుద్ధ స్ఫటికా సన్నిభమైన - ఆపోజ్యోతిని ప్రత్యగాత్మానీ - మదిలోన తగదెల్సుకొను మీ ఆగామీ బోధను లెస్సా వినుమీ ॥ 58

మహాద్వైతకందార్థం ॥ **వినుమార్యదర్పణంబున పనిబడిచూడంగ చూడ పంచవన్నెలున్ గనుపడును - దాని మధ్యన అణుమాత్రముగాను దోచునది యాపోజ్యోతి = యిది యెరుకనిమది నమ్మీరీతి=పదిలముగను నేత్ర పంచీకరణి మధ్య విధితముగను వెలుగు విశ్వసాక్షినయ్యా అదియాపో జ్యోతి = యిదియెరుకని మదినమ్మీరీతి ॥**

మహాద్వైత కందార్థం ॥ పాతకమనగా వేరే పాతకమిలలేదు - పక్షపాతకము సుమ్మీ- పాతకము విడిచినప్పుడే జ్ఞాతయు జ్ఞానంబు జ్ఞేయం గనరాదు తంౖడీ =నీవిది ఎపుడు వినలేదు తంౖడీ=అనుమాన మిక యేల నందరిమాటలు వినక నేజెప్పి నదివిని విౖశాంతిని జెందు గనరాదుతంౖడీ=నీవిది యెపుడు వినలేదు తంౖడీ ॥

భావము : యెరుక సత్యమని నమ్మియున్నవారలకు పాప పుణ్యభ్రాంతి వుండును. యెరుక లేకనే వున్నట్లుగా తోచుటమాత్రమేగాని సత్యముగాదని యదార్థమునెరిగిన పరమ సాధువుల సందర్శనమాత్రమున గుర్తెరిగిన సచ్ఛిష్యులకు పైపాప పుణ్య భ్రాంతి ప్రాప్తించదు. అందుకు అచల పరిపూర్ణ సద్గురువుల బోధవలన స్థితి కుదుర గలదు.

మనరెండు కంటిపాపల నడుమ ఎరుపు, తెలుపు, నలుపు, కర్రెది దాని అగ్రమునందు నివ్వరు శూకమునగు సన్నని రంధ్రములు కలవు. అందు శుద్ధ స్పటికపు కాంతి గల వెలుగు వెలుగుచున్నది. ఆ వెలుగునే ప్రత్యగాత్మని, అపోజ్యోతి అని ఉపనిషత్తులయందు నిర్ణయింపబడినది. ఆ ప్రత్యగాత్మవెలుగే నేత్ర రంధ్రముల యందుండి సర్వరూపాదుల యెరిగెడి యెరుకైవున్నది.

ఆ రూపాదుల నెరుగుట చేత, ఆ యెరుకకే పాప పుణ్యములనె దోషముల నంటి దోషయుక్తమై ఇడుములనొందుచున్నది- అట్టిదోషయుక్తమైన యెరుకను యేమహాత్ములు రహిత పరచుకొని యెరుకలేని వారై యుందురో - వారు కర్తృత్వరహిత కర్మాచరణ పరులై ఉపాది ద్వయదోషములనంటక పుణ్య పాపముల కతీతులైవుందురు.

సచ్చిదానంద వేంకటేశ్వర శ్రీ అవధూత స్వామి మహాద్వైత కందార్థము నందున పాతకము (పాపము) అనగా నేత్రదర్పణమందు ప్రకాశరూపముగా నుండి నేత్రశ్రోత్ర త్వక్ చక్షు జింహ్వా ఘ్రాణంబులద్వారా శబ్ద స్పర్శరూప రసగంధముల నెరిగి వాక్పాణి పాద గుహ్యా గుధముల ద్వారా వచన దాన గమన ఆనంద విసర్జనముల ఏకానేకములుగా వ్యవహరించు గుర్తెరిగే శరీరమైయున్నదే పక్షపాతముగా యెరుకగా అభివర్ణించినారు-అట్టి పాతకమనెడు గుర్తెరిగే దాన్ని ద్రోహము చేసినపుడు - జ్ఞాత జ్ఞానము జ్ఞేయము. కనరాదు - అట్టి యెరుక భ్రాంతి నిడిపించె బోధ నీవెన్నడు వినలేదు- యెరుక లేని గురుడైతే యెరుకలేకుండా చేయగలడు- యెరుక గల్గిన గురుడైతె యెరుకలో ముంచును.

25 కం॥ వన్నియలైదొక చోటను పన్నుగ గలసినది హృదయపద్మంబను
చున్-యెన్నదురు జనులు - యెరుకందున్నాదని శృతులు
బల్కుచున్నావి సుమ్మీ - తెలుసుటె మోక్షమన్నావిసుమ్మీ =
వొన్నెలన్నియుమీరి వున్న వస్తువ జాడ నెన్నదెరుంగాక యెన్నోరీతుల
బల్కుచున్నావి సుమ్మీ తెలుసుటె మోక్షమన్నావిసుమ్మీ ॥ 62

అంతరార్థ విశేషము : ఒక దర్పణమును చేత పట్టుకొని రెప్పలాడించక కనుగ్రుడ్డును చూడుము - అందుతెల్లని నల్లని యెర్రని సునీల మధ్య అణుస్వరూపముగా బింధురూపము దాల్చియున్న "నిష్కళ" ను చూడుము. అది ఆది అంత్యమున నుండును మరియు పెద్ద మెదడు అఖండ సచ్చిదానందమని దానికి దిగువనిన నున్న చిన్న మెదడు శుద్ధ చైతన్యమని ఈ రెంటిని కలుపు సూక్ష్మనాళము "దహర" మని చెప్పబడును. పెద్ద మెదడుని కంటిని రెప్పలు కాపాడు విధముగా చిన్న మెదడు కాపాడుచున్నది. పెద్ద మెదడుపైన ఆవరణముగా సూక్ష్మనాడులు ఒక వెంట్రుకకు 1/1000 వెయ్యిభాగములు సూక్ష్మమైన నాడులచే కప్పబడి అధోముఖముగా పయనిస్తూ దిగువ త్రికూటము అగు ఆజ్ఞాచక్రము ప్రవేశించి అందు తూర్పు ఈశాన్యములకు మధ్య గ్రంధి(ముడి) గా ఏర్పడినది.
దీని సంపూర్ణ భావము 112 కంద పద్యములో చూచుకొనుము (97 పేజీలో)

26.కం॥యెరుకైన భూతముల నీవెరుగుము-ఆకసముగాడ్పు
యింగలము నీళ్లిరవొంద నేలయని-నేనెరిగిన పద్ధతిని నీకు నెరిగించి
నానూ = ముజ్జగమూలయ్యెను వీట్లతోనూ = పరిపూర్ణమందు
కన్పడుచు - తమకుదామె మరికానరావిట్టి మార్గాము గలవీటి
నెరిగించినానూ = ముజ్జగమూలయ్యెను వీట్లతోనూ ॥ 64

భావము : సకలసృష్ఠి కంతటికి పూర్వము అద్వితీయమైనామరూప క్రియలేమిలేక ఏకమై అచలమై ఏది యుండెనో అదె స్వయంప్రకాశ అదిష్ఠాన చేతన పరబ్రహ్మమనెడు యెరుక. అదె సృష్ఠికంతటికి మూలకారణమైన పదార్థయుక్త చైతన్యం అట్లు ఆయెరుక తనసత్తా చేత పంచభూతములను ఏర్పరచుకొని సకలసృష్ఠికి మూలకారణమైయున్నది.

అదివెట్లనగా ఆ యెరుక సత్తా మాత్రమై శుద్ధముగా వున్నపుడు నిర్గుణపరబ్రహ్మమనబడుచూ- ఆ నిర్గుణ పరబ్రహ్మము కంపించినందున ఆకాశమనబడుచూ - ఆకాశము కదిలిన వాయు వనబడుచూ- ఆవాయు మూర్తీభవించి అగ్ని అనబడుచూ- ఆ అగ్ని చల్లారి జలమనబడుచూ - ఆజలముగట్టిపడి భూమి అనబడుచూ-ఇట్లు సృష్టికి పూర్వము కదలక యుండిన యెరుకే- తన సత్తాచే పంచ భూతములై జగత్తై-స్వర్గమర్త్య పాతాళములను త్రిలోకములైనది ఇట్లు పంచభూతములచే ఏర్పడిన అండపిండ బ్రహ్మాండములు పరిపూర్ణపరబయలందు ఒకప్పుడు వున్నట్లు తోచును ఒకప్పుడు కనపడకుండును- ఈ విధముగా సూక్ష్మాతిసూక్ష్మమైన పరబ్రహ్మమునకు పంచభూతములు అంగమైన అండమునకు బ్రహ్మాండమనిపేరు - అచల పరిపూర్ణ బోధ గురువు నాశ్రయించక యదార్ధము తెలియనివారు బ్రహ్మము వేరు బ్రహ్మాండము వేరు జీవుడు వేరు పిండాండము వేరని ప్రచారములెన్నెనో చేసిన నిరర్ధకమే. పుష్పమందు తావి వున్నట్లు ఎరుగక పుష్పమునకతీతముగా పరిమళమున్నదని ప్రకృతి కవ్వల పరమాత్ముడుండని చెప్పెడు మాటలు జనన మరణముల కలుగజేయును. పుష్పమును చిదిమివైచితే వాసన లేకపోవుననే గుట్టు అచల గురువు నాశ్రయించి బోధవడసితె నేను మేనులనె యెరుకలేకుండా బోవును.

5. యెరుకోత్పత్తి లక్షణము

27.కం॥ **యెరుకోత్పత్తిని దెలియగ సరసిజగర్భాదులైన చాల రనెటిచో -**
నరుడెంతవాడు వాడది యెరుగుదునన - వట్టి మాటలివి వింత
గాకా=తప్పదు వాని కికరాకపోకా=అరమరలేక సద్గురుమూర్తి
చరణా-పంకరు హద్వయార్చాన వెరుగాని నరుమాట - లివి
వింతగాకా = తప్పదు వానికిక రాకపోక ॥ 65

భావము : సకల దేహాదులను సృష్టించి అదేహదులలో వుండి సర్వమును గుర్తించుచూనేను నేననుచున్న ఆ యెరుక యెక్క సహజ పదార్ధలక్షణము - దాని ఉత్పత్తి యెక్కడ జరుగుచున్నదని విచారణరూపమున ప్రయత్నించిన దానిమూలము గనుటకు హరిహరబ్రహ్మాదులకే సాధ్యము గానపుడు - నరులకెట్లుసాధ్యమగును. ఆకాశమున కాలమార్పులో వర్షము పడుటకు ముందు ఉరుములు మెఱపులు

పిడుగుల యొక్క శబ్దములకు భూమి గడగడలాడును. వాటికి మూలపదార్థమేమి అవి ఎట్లు ఏర్పడినవని విచారించగా నీటి ఆవిరని, నీటిఆవిరి మేఘరూపము దాల్చి అందలివాయు అగ్ని అణువుల వురవడినను ఉరుములు మెఱుపులు రూపముదాల్చి క్రమముగా స్థూల ఆకృతి ధరించి పిడుగులుగా ఏర్పడి విపత్కర పరిణామమగు నష్టముల కలిగించుచున్నది. వర్షరూపమున సృష్టి పోషణకు తోడ్పడి అగ్నిరూపములో ప్రకాశము వేడిని ప్రసాదించి వాయు రూపములో ప్రాణసత్తానొసంగి - ఆకాశరూపములో ఆవరణ రూపముల ప్రసాదించి సృష్టి స్థితి లయ విస్తీర్ణ ఆకర్షణముల కలిగించుటకు మూల పదార్థమేమి అని దాని వుత్పత్తి ఎక్కడ జరుగుచున్నదని, దానికి కారణ కార్యకర్త లెవరని విచారించిన - దాని మూలమంటూ ఏదికనపడకుండుటచాత యెరుకోత్పత్తిని దెలియగ సరసిజ గర్భాదులైన చాలరని అట్టి - యెరుకను మేము కాంచితిమని, మేము మాత్రము చూపసమర్థులమని కల్లబొల్లి మాటలు చెప్పుబూటకపు గురువుల మాటలు వినిమోసపోవద్దని, వారికి రాకపోకలుతప్పవని- వారు అట్లు పలుకుటకు కారణ మేమనగా నిజగురుబోధ దెలిసిన సద్గురువులనాశ్రయించక నిజగురుబోధ దెలియని కారణమే.

28.కం॥ లేనెరుక బయలులోపల తానెట్లు జనించెననిన తగవిను
వంధ్యాసూనునిగతి - వియదబ్జవిధానంబున - యక్షరాజధానీ
విధమునన్ = రజ్జువుసర్పమైనా విధమునన్ = స్థాణు పూరుషుని
చంధాన, మృగజల-శశవిషాణము స్వప్నానందముగ
రాజధానీ విధమునన్=రజ్జువుసర్పమైనా విధమునన్ ॥ 66

భావము : స్వత:సిద్ధమైయున్న అచలపరిపూర్ణ పరబయలందు-యీలేనెరుక ఎట్లు కలిగినదన బాగా వినుము = వంధ్యాసూనునివలె-ఆకాశపుష్పమువలె - రజ్జువు సర్పమైన విధము - యక్షరాజధానివలె - దారుపురుషుని వలె - నరుని స్వప్నానందమువలె నగపడును. పై వుపమానములలో పైమాటల ఉపప్రయోగములు వాడుక కలదు- వాటియదార్థము వెతికితె ఎచ్చటి కనుపించదు. ఆవిధముగా లేనెరుక బయలందు జనించుచున్నట్లు తెలియబడును-గురుదృష్టిని కలిగినపుడు యెరుక లేనెరుకయగును.

29. కం॥ లేనెరుకను యెరుకనియన - లేనెరుకేట్లాయననిన
లెస్సగవినుమా- లేని మృగజలము వంధ్యాసూనులు గలిగుండి
వెదకి చూడాలేనట్లూ = యీ లేనెరుక యాడా లేదిట్లూ =
స్థాణుపూరుషూడు శశవిషాణము - గగన ప్రసూనాము -
నరుని స్వప్నానంద మివి వెదకి - చూడాలేనట్లూ = యీ లేనెరుక
యాడా లేదిట్లూ ॥ 67

భావము : లేని యెరుకను యెరుకని యెందుకన్నారు- ఆయెరుక లేని యెరుకెట్లైనది అనగా బాగావినుము. యెండమావులయందు నీరు లేక పోయినను మృగ జలమనె పేరు వచ్చినట్లుగ గొడ్రాలుకు పిల్లలు లేకపోయినా గొడ్రాలు బిడ్డ అనెపేరు వచ్చినట్లుగ మొద్దులో మనిషి లేకపోయినా స్థానుపురుషుడనె పేరు వచ్చినట్లు, కుందేటికి కొమ్ములు లేకపోయినా శశవిషాణము అనేపేరు వచ్చినట్లుగ, ఆకాశపుష్పమనేది లేక పోయినను పేరు వాడుకలో వున్నట్లుగ, స్వప్నా నందమునకు ఆధారము లేకపోయిన నరుని స్వప్నానందమని పేరు వచ్చిన్నట్లుగను-యీ యెరుకనేది లేనిదే యైనను - పైవాటివలెనే విచారించినపుడు యెరుక లేనెరుకగును.

30 కీం॥ తనమూలము తల్లిదండ్రులు -తనవలెనె వారు వారితల్లి
దండ్రులకున్ - తనవలెనెగాని - యన్యము గన జననస్థానమొకటి
గలదాన తరమా =బ్రహ్మాదుల కది దెలియతరమా = వినుము యీ
బ్రహ్మాండ జననాము నీనాయందునసైన దిదియుగాదని వేరే
యింకోటి గలదన తరమా = బ్రహ్మాదూల కది తెలియ తరమా॥ 75

భావము : ఈ తనువుకు మూలము తల్లిదండ్రులు -తనకు వలెనే ఆ తల్లిదండ్రులకు వారితల్లిదండ్రులు కారణమగుదురుగాని, యింకొకటి కారణము లేదు కాదు అని భావము - వృక్షోత్పత్తికి కారణమగు విత్తనము ఒకే ఆవరణమునందున్న రెండు పప్పు బద్దలు మధ్యన ఒక ఆంకురము పుట్టును- అది రెండు భాగములై ఒక భాగము పైకివచ్చి చెట్టగును- రెండవభాగము అధోముఖముగా వెళ్లి మూల వేరుగును- తద్విధానంబుగా రెండు పప్పు బద్దలు తల్లిదండ్రులని దెలియవలెను అట్లే ఆ బ్రహ్మము ద్విపుటి త్రిపుటిరూపముగా దేహదేహములుగా శరీరాత్మలుగా ద్వంద్వ రూపమువహించి తల్లి దండ్రులుగా సర్వజీవోపాదులకు కారణమగు చున్నది

ఇంకొకటి కారణముగాదు - బాగుగా వినుము యీబ్రహ్మాండ జననము నీనా యందున క్షరాక్షర ప్రకృతి పురుషరూపమున నైనదని - ఇది గాదని చెప్పుటకుమీరు చెప్పిచూపు బ్రహ్మాదులకైన తరముగాదు వారికి మూలము కూడా విచారించినఅదే.

31.కం॥ **కనరాని దాన్ని శూన్యంబని యనదగుగాని బయలు ననదగ**
దుసుమీ- కనవచ్చుచున్న దిందులో కనుగొనుటకు యెరుకలేదు -
కనుగొన రాదా=యెరుకనె శూన్యమని యనరాదా=కనవొచ్చెనాలేద
కనుగొంటి లేదాని యనరాద భయమేమి - యనుమానించకు
మిదుగొ- కనుగొనరాదా = యెరుకనే శూన్యమనియనరాదా ॥ 76

భావము : కనరానిదాన్ని శూన్యంబని యనదగును గాని బయలును శూన్యమని యనరాదు = ఇందు యెరుక నిర్ణయము చేయనిదే బయలు నిర్ణయము కాదు- గంధ తన్మాత్రయెంతవరకు వుండునో పృధ్వి అంతవరక వున్నదని తెలియవలెను రసతన్మాత్ర యెంతవరకుండునో జలము అంతవరకు వున్నదని తెలియవలెను- రూపతన్మాత్ర యెంతవరకుండునో అగ్ని అంతవరకున్నదని తెలియవలెను- స్పర్శతన్మాత్ర యెంతవరకుండునో వాయువు అంతవరకున్నదని తెలియవలెను- శబ్ధతన్మాత్రయెంత వరకుండునో ఆకాశము అంతవరకున్నదని తెలియవలెను. ఆకాశ మెంతవరకుండునో ఆకాశమంతవరకున్నదని తెలియవలెను ఆకాశమెంత వరకుండునో అంతవరకు ఆకాశాధిక కూటస్థచైతన్య ఆత్మవుండును - ఆత్మయెంత వరకుండునో అంతవరకు నానాచిత్ర విచిత్ర జగత్తు పిండబ్రహ్మాండ సృష్ఠి యెరుకపడు చుండును. యెరుకయందె అనగా తనయావరణ యందె యావరణదృష్ఠికి సృష్ఠిస్థితి లయములు తోచుచుండును - సద్గురువు సూచన చేసిన ఈ వుత్తబట్టబయలందు అనగా శబ్దస్పర్శరూప రసగంధ తన్మాత్రరహిత నిరావరణమందు జాడ యెరుకకు యెన్నడు యేజాడయేలేదు - కనుక.

32.కం॥ **యెరుక బయలందులేమిని - యెరుకను శూన్యంబటంచు**
యెరిగించబడెన్ - యెరుగుమిదె ఆకసం బిట్లెరిగితె - యెరుకా
కసములు యేకామొగదరా = ఆకసమూబయలేక మెట్లొరా=పరిపూర్ణ
మిదుగొ కన్నడు శూన్యమనరాదు. యెరిగుండు మెదిరిస్తే యికనా
చైజూచేవు= యేకమొగదరా = ఆకసము బయలేకా మెట్లొరా॥ 77

భావము : యెరిగేటి యెరుక బయలందు లేమిని యెరుకను శూన్యంబని చెప్పనాయెను. యెరుగుమిదె ఆకసము ఇట్లెరిగితె యెరుక ఆకసములు ఏకమే ఆకసముబయలు ఏకముగాదు - పరిపూర్ణమిదుగొ కనుపడు శూన్యమని అనరాదు- యెట్లనగా మనముందున్న ప్రదేశమును చూచుచున్న ఆవరణరూపముగా తోచుచున్న ఆకాశము కొంత దూరమున భూమిని అంటివున్నట్లు కనపడును. అట్లే మనవెనుక నున్న ప్రదేశమును చూచినప్పుడు ఆకాశము కొంతదూరమున భూమిని అంటివున్నట్లు కనపడును. అట్లే చుట్టు ఆవరణయుక్తంగా కనపడును. దానిని కనుగొనుచు ముందుకు నడచి వెళ్ళినా అల్లంతదూరమున భూమి నానుకొనునట్లు అగుపడిన ఆకాశావరణము ముందుకు నడిచివెళ్ళినట్లుగాను వెనుకనున్న ఆకాశావరణము నడచివచ్చిన్నట్లు గాను అగుపడును. దానిని యెంత పరీక్షించినా, దానిమొదలు చివరలు ఎన్నడు తెలియబడవు- అందుచేత అది ఆవరణయుక్తంగా తోచుటమాత్రమేగాని, వాస్తవముగా లేదనిన్ని - అదిభ్రాంతి మాత్రమే అట్టి భ్రాంతికి మూలమైన మూలంలేని యీ గుర్తెరిగేశరీరము యేమి లేదనిన్ని నిర్ణయము యీ నిర్ణయము యెరిగుండుము - తప్పితె నాచైజూచేవు అన్నారు.

33. కం॥ కనపడెడిబయలు లోపల - కనుగొనలేదయ్యెయెరుక- గావున
శూన్యం బనవలసె- దీన్నె ఆకసమనవలశెను- దీన విశ్వ
మాయానోయప్పా=యింతకు వేరే మాయ యేదప్పా = కనుకానె
యీవిశ్వమును లేనిదని లెస్సవినజెప్ప నాయెను కనబోకుండని
పోని - మాయనోయప్పా=యింతకు వేరేమాయ యేదప్పా॥ 78

భావము : గురుసూచన పొందిన శిష్యుడు అనగా ఆవరణ త్యాగుడైన గురువు కృపాకటాక్షణములచే తన యావరణ దోషములను తొలగ ద్రోసుకొని అనగా లేనెరుక స్వరూపుడై నామరూప ద్వంద్వ రహితుడై గురురూపుడై పరోక్ష బయలును అపరోక్షమొందును. తన్నుబయలు జేసి తాలేకున్న ఉనికిజెంది జూడ- కనపడేడి బయలులో పల కనుగొన లేదయ్యెయెరుక - కావున శూన్యమనవలెసెను దీన్నె ఆకసమనవలసెను. దీనిచేతనే విశ్వమాయెను- ఇదెమాయ అనగా లేనిది వున్నట్లుతోచేది **"ఆకాశగుణ శబ్దోనిశ్శబ్ధోబ్రహ్మముచ్యతే"** నిశ్శబ్దరూపమైన మాయశబలిత బ్రహ్మమందు కలిగిన కదలేర్పడిన నిక్షిప్తమాయ పరిణామమే అవ్యక్త మహత్ మహదహంకార పంచతన్మాత్రా పంచభూతములుగా ప్రబలి జగత్ ఏర్పడినది. జీవేశ్వర జగద్ రూపములుగా పరిణమించిన సమస్తము తిరిగి మాయ

అనేక చిత్రరూపధారణములు తమ ఉనికిని కోల్పోయి లేనెరుక రూపమౌను. శబ్ధనిశ్శబ్ధములుగాని కేవల నిశ్శబ్ధము శబ్ధ నిశ్శబ్ధములజోలెరుగక ఉత్తబట్టబయలైవున్నది.

34. కం॥ ఆవరణము నాకసము నిరావరణము నచలమనుచు అనిరి
మహాత్ముల్ - ఆవరణము మితిగలిగినదా - వరణములేంది యమిత
మని తెలుసుకోరా = యీరెంట్ని వేరని కనుక్కోరా = ఆవరణముననే
నిరావరణమును జూచి - యావరణ మెడలీన - నావాలమాటలేదని
కనుక్కోరా = యీరెంట్ని వేరనికనుక్కోరా ॥ 80

భావము : ఆవరణతో కూడినది ఆకాశము - ఆవరణరహితమైనది అచలమన్నారు మహాత్ముల్ - బయలు అనగా ఆవరణతోకూడిన ఆకాశముగాదు - దానికతీతమైన సూర్యాకాశము, నిరవయాకాశము, దహరాకాశము మహాకాశముగాని కాదు. వీటికంటె అతీతమై అవకాశరహితమై, తేజోంధ కారరహితమై, రాకడపోకడలేనిదై, రాకడపోకడ గలదానికి అవకాశముగాని వాటివునికిని లేశమాత్రము గుర్తెరుగనిదై సర్వకాల సర్వావస్థలయందు ఏకరీతిగా అచలమై పరిపూర్ణమై బట్టబయలై యున్నదేదో అదెబయలు - దానికే పేరులేదు.

శ్లో॥ ఆకాశోహ్యవకాశశ్చ - ఆకాశంవ్యాపితం జగత్ ।
ఆకాశస్యగుణ శబ్దో - నిశ్శబ్ధో్బ్రహ్మముఛ్యతే ॥

భావము : ఆకాశమమంటే ? అవకాశమైతే ఆకాశమాయెను. ఆకాశము చేతనే సర్వమూవ్యాపించియున్నది. అవకాశమంటే మధ్యనున్నది అవకాశమాయెను. రెండు వస్తువులు ఆవరణము లేకపోతె అవకాశము లేక పోయెను. ఆ అవకాశమనేది కల్పితమాయెను. ఇద్దరు లేక చూస్తె అదె బ్రహ్మమాయెను- పరిపూర్ణులకు అదే పరిపూర్ణమైన పరశివ బ్రహ్మ- మిగతావారికి ఈ రహస్యము తెలియక పోయెను పరిపూర్ణులకు అదే పరిపూర్ణమైన పరశివ బ్రహ్మ - మిగతావారికి ఈరహస్యము తెలియకపోయెను. (పరిపూర్ణ బోధ నిష్కర్షదృఢ)
కనుక ఆవరణముననే నిరావరణమును జూచి యావరణరహిత మొనర్చుకొనె గురూపదిష్ఠ సాధన గురు ముఖతా అలవరచుకొనవలెను గాని పుస్తక జ్ఞానమువల్ల సాధ్యముకాదు.

ఆ॥వె॥ ఏమిలేనిదాని నెరుగుటలక్ష్యంబు - సాముజేసినట్లు సాధ్యపరచి ।
నీమనిష్ఠవదలి నిర్గుణ మందరా - విశ్వధాభిరామ వినుర వేమా ॥

తాను తప్ప తనయందన్యమేమిలేని పరిపూర్ణ పరబ్రహ్మమును తెలుసుకొనుట ముఖ్యలక్ష్యము - దానిని గురూ పదిష్ఠ మార్గములో సాధించవలెనేగాని ఇతర మూఢాచారములు నిరుపయోగములు - కేవల శుద్ధ నిర్గుణమును అగు ఆ పరిపూర్ణ పరబ్రహ్మమును తెలియవలెను త్రిగుణములు భీజరూపముగా నిండియున్న పరమాత్మయగు అఖండ యెరుకయందు త్రిగుణములు అసలే లేనిచో దానినుండి జీవేశ్వర జగద్రూపరచన యెట్లు కాగలదు. గుణములు బయటెకి కనిపించకుండా వుండటము వల్లా దానిని నిర్గుణ మని అందరు మోసపోయిరి- కేవలం శుద్ధనిర్గుణము పరిపూర్ణపరబ్రహ్మమొక్కటే.

132 కం॥ ఆకాశమనిన శూన్యం-బాకాశంబనిన సగుణ-మాకాశమనన్ ।
కాకివలెనల్లరూపుది-ఆకాశము మితములోన నణగుండు జుమీ ॥

133 కం॥ ఆకాశమనినకాలం-బాకాశమనవిలంబ-మాకాశమనన్ ।
లోకమున చంచలంబగు-నాకాశము శబ్దరూపమగు వినవోయి ॥

35. కం॥ అన్నపు సూక్ష్మాంశము మనసెన్నగ నీరంబుప్రాణ మెరుగుము -
యీరెండెన్నదు కలియవొ-నాదే సున్నసుమీ యెరుకమాట-సుగుణ
సంపన్నా = కలసుటె యెరుకసుమి - యింతకన్నా=వున్నదెరుక మూల
మన్నాది వినలేదు యెన్నాడు యీ భ్రాంతి నిన్నంటనివ్వకు సుగుణ
సంపన్నా = కలుసుటెయెరుకసుమి యింతకన్నా ॥ 83

ఛాంద్యోగ్యోపనిషత్ ఆధారము నిరూపణము.

	భూతములు	పదార్థములు	స్థూలము	మధ్యము	సూక్ష్మము	అతిసూక్ష్మము	అధిష్ఠానము
1.	పృధివి	అన్నము	మలము	మాంసము	శుక్లము	మనసు	ఆత్మ
2.	జలము	నీరు	మూత్రము	రక్తము	శోణితము	ప్రాణం	వాయువు
3.	అగ్ని	చమురు	ఎముకలు	మజ్జ	మేధస్సు	వాక్	ఆకాశము

మనము భుజించిన అన్నము పదార్థము జఠరాగ్నిచే పచనము చేయబడి మూడు భాగములుగా పరిణామము చెందినది.

1. స్థూలభాగము - మృతము పురీషములై బయటకు నెట్టబడుచుండును.
2. మధ్యభాగము - అన్న రసాది క్రమము పరిణామమై మాంసమగుచున్నది.
3. సూక్ష్మభాగము- అణుతమభాగము చంద్రుని వలన వచ్చిన అమృతము శుక్లమగును.
4. అతి సూక్ష్మభాగము - మనసుకు బలమొసంగుచున్నది - దీనికి అధిష్ఠానము ఆత్మ మనము త్రాగిన నీరు శరీరమందు చేరి మూడు భాగములుగా మారుచున్నది.
1. స్థూలభాగము - మూత్రమై బయటకు నెట్టి వేయబడుచున్నది (చెమట)
2. మధ్యభాగము-రక్తముగామారుచున్నది
3. సూక్ష్మభాగము-శోణితముగా పరిణమించుచున్నది
4. సూక్ష్మతమభాగము - ప్రాణరూపముగా మారుచున్నది - అధిష్ఠానము వాయువు మనము భుజించిన తైల ఘృతాదులు త్రివిధములుగా మారుచున్నవి.
1. స్థూలభాగము- ఎముకలుగా పరిణమించి, ఎముకలకు బలమునొసంగును.
2. మధ్యభాగము - మజ్జగా మారుచున్నది
3. సూక్ష్మభాగము - మేధస్సునకు సత్తాబలము నొసంగుచున్నది
4. అతిసూక్ష్మ భాగము - వాక్రూపములో వాక్కునకు సత్తా ఒసంగుచున్నది దీనికి అధిష్ఠానము ఆకాశము

ఇందు అన్నము యొక్క సూక్ష్మాతిసూక్ష్మమైన మనస్సు=నీరుయొక్క సూక్ష్మాతిసూక్ష్మమైన భాగమగు ప్రాణము - అనగా మనః ప్రాణముల చేరికకే యెరుకని పేరు. ఇవి రెండెన్నడు కలియునొ నాడె సున్నసుమీ యెరుకమాట అన్నారు ఇందు సుషుప్తిలో మనఃప్రాణముల కెడబాటు కలుగుచున్నది అది తాత్కాలికము - కనుక అక్కడ యెరుక మరుపురూపము చెంది తిరిగి యెరుక కలిగి వర్తిస్తుంది. మరణమందు కూడా వియోగము తాత్కాలికమే అన్నారు. ఇందు వేమన్న గారు జాగ్రస్వప్నముల యెరుకకు వ్యవహార రూపమునకు నిర్ణయించి - సుషుప్తిని మరణమునకు పోల్చి తిరిగి యెరుక గల్గి జనిస్తుంది. గనుక తత్కాలిక వియోగము పొంది జననమరణములు తప్పవని భోదించినారు. దీనికె భాగవతుల కృష్ణప్రభుమనః ప్రాణములకెన్నడు శాశ్వత వియోగము జరుగునో నాడే యెరుకలేక పోతుంది అని విశదీకరించారు- ఇందు వ్యష్టిసమిష్టులు గానున్న ప్రాణము అమృత

స్వరూపము కనుక మనస్సును లేకుండా చేయాలి - మనస్సును లేకుండా చేయడమంటే మనస్సు యొక్క మూలమును గుర్తెరిగి ఆమూల వస్తువునకు పరిపూర్ణ బ్రహ్మమునందు మూలముగాని స్థానముగాని లేదని మనస్సు గుర్తెరిగిన నాడే యెరుక భ్రాంతి నశిస్తుంది అంతవరకు భ్రాంతి తొలగదు.

36. కం॥ నీరాంశమ సృగ్వోదన సారము రేతస్సు - రెంటి సమ్మిశ్రంబే ధారుణి
తనువై నిలుచును- నారీనర సంగమమున నయగుణరత్నా ॥ **106**

37. కం॥ మనసన్నపు సూక్ష్మాంశము-వినుజలసూక్ష్మాంశము నను వెలసెను ప్రాణం
బును- రెండుగలసి పిండంబన బ్రహ్మాండం బనంగ బరగును వత్సా॥ **107**

38 కం॥ రెండు రీతుల గనంబడు చుండే - యీమేనిచేత చూచి బయలు- నుద్ధండత
దీని నుళ్లక్కని యుండుము - దీనందువాంఛ నుంచక శిష్యా॥ **108**

అన్నసూక్ష్మాంశసారము మనస్సుగాను - జలసూక్ష్మాంశసారము ప్రాణవాయువున్నుఉత్పత్తి అయ్యి - ఆ రెండు గలసి పిండాండమని బ్రహ్మాండమనిన్ని చెప్పబడును ఇందు మనసే పిండాండమని ప్రాణమగు హంసయే బ్రహ్మాండమని చెప్పబడును.

పిండాండముగాను బ్రహ్మాండముగాను ప్రకాశించుచున్న యీ రెండు రీతులుగా గానబడుచున్న యీ మేని చేత ప్రపంచమున్నూ ప్రపంచాధిష్ఠానమైన ఆత్మయున్నూ శూన్యముచేసి పిమ్మట ఈ శరీరమందు యేవిధమైన అభిమానముంచక, యీ శరీరము అబద్ధమని నిశ్చయము గలిగి వుండమని భావము- యీ మూలం లేనియీ గుర్తెరిగే శరీరము చేత ఈ వుత్తబట్టబయలును వుండజూచి అనగా తన్నువిడచిచూస్తే కుంఠితముగాని వైకుంఠవేం- కల్పనారహితముకైలాసం దీక్షితుల వాక్యము

6 యెరుకను విడిపించుట

39. కం॥ మేనెరుకల రెండింటిలో - దానినియిది దీని నదియు తగ
సృజియించున్ - మేనెరుకలివియుమూలము -లేనిదె సృజనయ్యే
ననుచు లేనేలేవంటి = అంటె తప్పు లేనే లేదంటీ = మేనెరుక
లిప్పుడు దేనందున్నవోచూచి - లేనిమేనెరుకల లేని వనుచు
నమ్ము - లేనే లేవంటి = అంటే తప్పు లేనే లేదంటీ॥ **85**

భావము : దేహాత్మలు అనగా మేనెరుకలు రెండు ఒక దానిని ఒకటి సృష్టించుకొనుచు అనగా విత్తువలన చెట్టు చెట్టందున విత్తనమును సృష్టించుకొనునట్లు, నేనందున మేనును. తిరిగి మేనందున నేనును ఒకదానందున నొకటి అనగా రెండుగా తెలియబడుచున్నది ఒకటి గానె వుండి తనువును యెరుక యెరుకను తనువు సృష్టించుకొని పోషించుకొని వృద్ధితో పాటు లయము పొందుచున్నది అందువలన ఈ యెరుక మరుపులుగా దేహాఆత్మలుగా రెండుగా తెలియబడుచున్న వీటికి మూలము యింకొకటి లేదు- ఒకదానికి నొకటి మూలమగుచున్నది. యీరెండు గురుకృపచే దేనందున్నవొచూడు- ఆ అఖండ యెరుకనే సత్తామాత్ర అధిష్ఠానమై ఆత్మానాత్మలుగా బీజ వృక్షములుగా యాత్మసత్తామాత్రమున మేను యెరుకల రూపమున తనకు తానే మూలము గాని మరియొక్కటి కాదని తెలుసుకొనుము. యెరుకకు యెరుకే కారణకార్యరూపములు - కారణకార్య రూపరహిత అచలపరిపూర్ణమునందు మేనెరుకలు లేవని యెరిగివాటి జోలివిడిచుండుము.

40 కం॥ వొంటుకు దాపల బింద్వొంట్లంటించిన కొలది
లెక్కఅదికంబగు - నావొంటుకు వలపల బింద్వొక
టంటించిన -లెక్క వుళ్ల క్యొగదనోయీ = వొంటుండి
లేందొగద నోయీ =తంటాదీరును చూడు దానివలెనె
యెరుక - కంటె బయలును తాను గలిగుండి తనకు-ళ్ళక్యొ
గదనోయీ=వొంటుండి లేందొగదనోయీ ॥ 88

భావము : ౧౦ వొంటుకు అనగా ఒకటి అంకెకు ఎడమప్రక్క దాపల ఒక సున్నా చేర్చిన పదిఅగును. అట్లు సున్నాలు చేర్చుతూపోతె విలువ పెరుగును. అదెఒంటుకు వలుపల ఒకసున్న చేర్చినపుడు అది పలుకరాదు. అవొంటు అను అంకెవుండి గూడ విలువలేక పోవును. ఆవొంటు వుండిన్ని లేనిదౌను. అటువలెనే ఆదే సూత్రము ప్రకారము యెరుక బయలును కంటే లేనిదౌను. అనగా యెరుక వుండిన్ని అనగా యెరుకలేని యెరుకై సాక్షిబ్రహ్మము సాక్షిత్వము కోల్పోయి సర్వసాక్షి యగు గురుస్వరూపమునందు విదేహకైవల్యమునొంది ఈ వుత్త బట్టబయలందు మూలంలేని యీ గుర్తు యెరిగే శరీరము ఏమీ లేనిదౌను. ప్రణవ స్వరూమగు అధిష్ఠాన బ్రహ్మమే ఒకటి ఆఒకటి క్రమముగా పరిణామము జెంది జీవేశ్వరరూపముగా మారి జగద్రూపకమైనది **"ఏకం అనేకం భవతి ఇతిః"** అదే ఒంటుకు దాపల బింద్వొకటంటించడము ఆఒంటు తనమూలము వలపల విచారించగా ఈ వుత్తబట్టబయలందు మూలములేనిదౌను.

అచలపరిపూర్ణబోధ గురువుకు సేవజేసి విచారించగ ఆవరణదృష్టికి ఎట్లా వున్న ప్రపంచము అట్లా వుండంగా, సద్గురువు యొక్క కృపచే పొందిన నిరావరణ, దృక్కునందు ఏమిలేనిదని దృఢము కలిగి కర్తృత్వరహిత కర్మాచరణ పరుడై వుండును.

41 కం॥ యెరుకొక్కటుండె నేనియు- యెరుకే యీ విశ్వరూపమేర్ప
డదాల్చున్ - యెరుకొక్కటి లేకుండిన - యెరుకైన ప్రపంచమున్న -
దెవరెరిగేరికనూ = లేదననైన నెవరుండేరికనూ = పరిపూర్ణమైనట్టి
బయలుండగనిపెట్టి - గురునీవాక్యము బట్టి గురుతూ బోగొట్టితే
యెవరెరిగే రికనూ = లేదనైన నెవరుండేరికనూ ॥ 89

భావము : అధిష్ఠాన చైతన్యస్వయం ప్రకాశ బ్రహ్మమగు యెరుక వున్నంతవరకు, ఆయెరుక యొక్క శక్తే ద్వయరూపముగా ఆవరణ విక్షేపములు, నేనుమేనులు, క్షరాక్షరములు, పిండాండబ్రహ్మాండ, జీవేశ్వర జగదోపాది రూపమున జగద్రూపమైనది - చైతన్య బ్రహ్మ మొక్కటి లేకుండినచో, జీవేశ్వర రూపమగు విశ్వము నెవరెరుగుదురు- లేదని చెప్పుటకును యెవ్వరు వుండరు - సద్గురునిచే సర్వపరిపూర్ణమైనట్టి ఈ వుత్తబట్ట బయలును వుండజూచి అందులేకతోచిన యెరుక భ్రాంతి మాత్రముగ వున్నట్లు తోచుట మాత్రమే అని తెలిసి యెరుకయందలి భ్రాంతి నిడచిన అది వున్నదని గాని, నిది లేదని గాని చెప్పుటకు ఎవ్వరుండరు.

42. కం॥ తెలుపుమృధుత్వము మధురము గలవస్తువ చక్కెరనుచు
గనుగొన్నట్లా - తెలివి శరీర జగంబులు- గలవస్తువు బిందువనుచు
గనుగొనరాదా = నేదెల్పితె విని నమ్మరాదా = తెలి
వీచె బయలుండ దెలశి యీ తెలివిని - తెలివిచాతెనె పట్టి
తీశివెయ్యరపోని - కనుగొనరాదా = నేదెల్పితెవిని నమ్మరాదా ॥ 90

భావము : త్రివిధ ధర్మయుక్తముగా తెలియబడుచున్నది యేకవస్తువుగానె వున్నది- యెట్లనగా చెక్కరను వస్తువును పరిశీలించిన తెలుపువర్ణము, మృధుత్వమునికి, మాధుర్యగుణము అను మూడు ధర్మములు గలిగినది యేకవస్తులైన చెక్కర మాత్రమే ఎట్లో అట్లే ఎరుక ఒక్కటే అయిన అందు సర్వమును గుర్తెరుగు లక్షణము, జడచేతన జీవోపాదులు ధరించు లక్షణము, పంచభూతసమన్విత జగత్తుగా కనిపించులక్షణము గలిగినది బిందురూపమైన యెరుకయని తెలియరాదా, ఇందు సంశయమేమి

అన్నారు భాగవతుల కృష్ణదేశిక ప్రభువులు - త్రివిదాత్మకమైన అఖండరూపమైన మూలం లేని యీగుర్తెరిగే శరీరము చాత ఈ వుత్త బట్ట బయలైన అచల పరిపూర్ణ పరబయలును వుండ జూచి అందులేక కలిగిన కదలికకు పరబయలు కారణం కాదని తెలిసి యెరుక భ్రాంతి విడచుండుమని భావము.

43.కం॥ అంటదు కలమేల్కను - మేల్కంటదుకల నెన్నటికిని కడునిశ్చయ -
మీరెంటిక్రియగుర్తు బయలుల - రెంటిని రెండంట కుండు
రెండ్రెంటిలోనూ = కల యెరుకాలీ రెందూ మిథ్యేనూ=దంటాగ
మేల్క బయలుంటా వెప్పటి కెరిగి- గెంటూమా పైరెంట రెంటీ కల
యెరుకాల - రెండ్రెంటిలోనూ = కలయెరుకాలీ రెండూ
మిథ్యేనూ॥ 97

భావము : కలను మేల్క అంటదు - మేల్కకలనంటదు యిది యెప్పటికి నిశ్చయమేగదా ! అటువలెనే యెరుక బయలునంటదు - బయలును యెరుక అంటదు - ఈ రెంటికి సమన్వయము ఎన్నటికిని కుదరదు- పరిపూర్ణము యెరుక కాదు - యెరుక పరిపూర్ణములో లేదు - యెరుక కలతో సమానము మేల్క బయలుతో సమానమని తెలసి - కల యెరుకల మేల్కబయలులో గెంటుము అపుడు కలయెరుకలు మేల్కబయలులో లేకుండును.

44. కం॥ యెరుగదు సుషుప్తిని జాగ్రత్త-నిరవంద సుషుప్తి రెంటి నెరుగును-
మేల్కట్లరయగ బయలెరుకల రెంట్నెరుగదు - బయలెరుకరెంటి
నెరుగూచునుండూ= గురుముఖమూన నెరిగి యీ రెండూ =
తిరమూగ యెరుకాను తీశివేశితేజాలు- పరులూ నేనని యేటి
పలుకే లేకుండు - నిట్లెరుగూచు నుండూ = గురుముఖమూన
నెరిగేయీరెండూ = 98

భావము : సుషుప్తిని జాగ్రత్త యెరుగదు- అట్లే సుషుప్తి సుషుప్తి జాగ్రత్తల రెంటి నెరుగదు - యీరెంటిని మేల్కను తెలివి దెలియును- అట్లు విచారించగా బయలెరుకల రెంట్ని బయలు ఎరుగదు = బయలెరుకల రెంట్ని ఎరుక ఎరుగును యెరిగే యెరుక అనగా పరిపూర్ణములో లేకతోచిన లేనెరుక - లేనిదేయనె నిజనిర్ణయము నిజగురువుల ద్వారా అవగతమగును- అది దీర్ఘ కాలము గురుసేవ

చాతకాని కుదరదు - ఆవరణ దృష్టి తొలగి తేనే గాని నిరావరణ తత్వము "ఆ వరణముననే నిరావరణమును జూచి ఆవరణ వెడలిన ఆ వలమాటేలేదు" సాటికి చెవుల రంధ్రాదులు పెంచవచ్చును కాని కళ్లరంధ్రాలు పెంచగలరా అన్నారు కళ్లరంధ్రాలు పెంచడమంటే దృక్కుకు దృక్కైన సర్వదృక్ రూపమొందినపుడు దృక్కు దృష్ఠ దృశ్యములనే త్రిపుటి రహితము. ఆ లింగదేహము భంగమైతే అంతా పరిపూర్ణము - దానికే గురుముఖమున బయలెరుకలు రెంట్ని గురుముఖమున యెరిగి - యెరుకను తొలగ ద్రోసుకొంటే - పరులు నేను అనేది పలుకు లేకుండు

45కం॥ యెరుక తనకు దావిడిపోదె- రుకను విడిపించ లేరు యెవ్వరు
ధాత్రిన్ - గురుదొకడు తప్ప - గురునకు పరిచర్యయొనర్చి బోధ
పద్దాతి వినినన్ = తిరిగిరాని పద్ధతి గనినన్=పరిపూర్ణ మెరుక
యేర్పరుచ నెరుకలేక - హరిని స్వప్నముగన్న కరిమ్రగ్గినట్లై - యీ
పద్దతి వినినన్= తిరిగి రాని పద్ధతిగనినన్ ॥ 100

బృహద్వాసిష్ఠ అచల సిద్ధాంతము

భావము : గురుమూలంగా విచారించినవారికి - భ్రాంతి యెన్నటికీ లేదు- విచారించని మూర్ఖులు బురద నీళ్లవలెవుంచారు- కుక్కలు చచ్చినట్టు చస్తారు - యింతెగాని మనుష్యులకు - గాడిదలకు - పందులకు - విచారించక పోతె యెక్కువ తక్కువాలేదు- పుట్టుకాభ్రాంతి సమానమే-గనుక చదువు కొంటె యేనుగకు ప్రసిద్ధి వున్నట్టు -ప్రసిద్ధి మాత్రమే కొనకూ రెండూ వక్కటే- యెత్తు మాత్రము ఎక్కువ తక్కువ విచారించినవాడూ సింహమువంటివాడు - యేనుగులు పరవాలేదు నేను స్వప్నములో వస్తే చచ్చే ఏనుగలు నన్ను చూస్తే ఏమి బ్రతికీని - విచారించిన వానిలో సమానుడు యెవ్వడూ లేడు- విచారించిన వానిముందర మాట్లాడేదెతప్పు- యీదేహంవుండంగానే- దేహం లేకవున్నవారు ధీరులు.

కందపద్యము = **కలనేన్గ సింహ్వామును - కన్నులగన మృతిజెందినట్లు యుళ్లక్కగు నీవల - గురుకృపచే-బయలున్దెలసూరికె యుంటివేని తీరునుమాటా** ॥ ఈ యెరుక తనకుదా విడిపోదు- అచలపరిపూర్ణ సద్గురువు తప్ప ఇతరు లెవ్వరునూ యెరుకను విడిపించ సమర్ధత కలిగినవారు కారు. - సద్గురు మూర్తి అజ్ఞానుసారము గురునకు చతుర్విద శుశ్రూషలు చేసి, త్రివిధ దీక్షలుపొంది, గురుస్ధానముకేగి

విద్య నభ్యసించవలసినదే ॥ప॥ **గురుని శిక్షలేక గురి యెట్లు కుదురురా - అజునికైన వాని అబ్బకైనా-తాళపు చెవి లేక తలుపెట్లు యూదురావిశ్వదాభిరామ వినురవేమా॥** తుమ్మెద శిక్షణతో పచ్చపురుగు 40 రోజుల తరువాత తుమ్మెద రూపొందినట్లు-అశరీర నిజగురువుల శిక్షణలో శిష్యుడు స్థూలదేహ ఆవరణ దృష్టి నశించి నిరావరణ దృష్టి ఎట్లు అలవడునో- అటులనే - సూచన చేయగానే కనుక్కొనే వునికి శిష్యునికి ఏర్పడినదని గురువుకు ఎప్పుడు నమ్మకము కలుగునో- అపుడు అచలపరిపూర్ణ పరబయలు సూచన చేయును.

46 కం॥ **అపరోక్షమౌనె మనుజులకు - పరోక్షంబైన బయలు - గురు**
కృపలేకన్- అపరోక్షమౌను మనుజులకు - పరోక్షంబైన
బయలుగురు కృపగలుగా= కీలిదె లేని యెరుక తాతొలుగా=
విపరీతమౌబుద్ధి విడచినీవెప్పుడు- ఉపచారములు జేయు
చుండూము గురునీకి - గురు కృపగలుగా = కీలిదె లేని
యెరుకా తాతొలుగా ॥ 101

భావము : పరోక్షము=కంటి ఎదుట లేనిది - ఆవరణదృక్కు ప్రత్యక్షము= కంటి ఎదుట కానబడునది ఆవరణదృక్కు అపరోక్షము= ప్రత్యక్షముగా కంటి ఎదుట చూపుల కావల అనె భావము కాకుండా ములు గ్రుచ్చ సంధు లేక అంతటావున్నది. నిరావరణ దృక్-క్షరాక్షరవిలక్షణ ఉత్తమ పురుషులకే గమ్యము.

శ్రీమద్భాగవత కృష్ణప్రభు విరచిత వ్రాత ప్రతిగ్రంధం - పేజి 132/1,

24. **ఇరువది నాలుగు తత్వాలు = క్షేత్రము - యిదె ప్రపంచము - మనస్సు ప్రకృతి - దేహము - క్షరము - అవిద్య- మాయ**

25వ, **తత్వము క్షేత్రజ్ఞుడు - యిదెజీవుడు - యితడే ఈశ్వరుడూ- బింధువనె కనుపాప - యిదె చైతన్యము- అక్షరపురుషుడు.**

26.వ, **తత్వము పరిపూర్ణము - యిదె వుత్తమ పురుషుడు - యిదె ఉత్తబట్టబయలు - యిదె అచలం - యిదె కేవలాత్మ**

క్షేత్రక్షేత్రజ్ఞులే మూలంలేని యీ గుర్తెరిగే శరీరము ఇదెసమిష్ఠి వ్యష్ఠాత్మకమైన ప్రపంచం - యిదె పుట్టిచచ్చేది - క్షేత్ర క్షేత్రజ్ఞులకు అన్యమైనది పరిపూర్ణం- ఇదె బట్టబయలు.

ఇది సామాన్యముగా అవగాహన కాదు - నిజగురుబోధగలిగిన నిజగురువుల చేరి తెలియువలసిదేకాని అన్యదాసాధ్యముకాదు లేనిచో శూన్యభావాపత్తి ఏర్పడును- తానువినడు వినసీయడు

భావము : సద్గురు కృపాలేనివారికి యీ పరిపూర్ణ భావము ఎరుక పడదు - అందుకే అపరోక్షమౌనె మనుజుల కన్నాడు - గురుకృపకటాక్షవిహీనులకు అగమ్యము మీబయులు=గురుకృపకటాక్ష పాత్రులైనవారికి పరోక్షబయులు కరతలామలకము= పరిపూర్ణ బయలందు ఏకాలమందులేనియెరుక లేకుండుటే కీలు- అందుకు ఆవరణ దృష్టితొలగుటకు అశరీర నిజగురువునకు ఎల్లప్పుడు ఉపచారములు చేయుము - అందువల్ల గురుకృప సిద్ధించును- తద్వారా యెరుక భ్రాంతి తొలుగును- పరిపూర్ణ మెరుకపడును.

47. కం॥ తొర్రలు తొమ్మిదిగల మేన్మర్రికి - యొకరెంటిలోన మర్రలు
నాల్గుం-డెర్రది తెల్లదినల్లది కర్రెది దానగ్రమందు= గల
దొక్కతూటూ = అదియెరుకానె పులుగుందు చోటూ=కుర్రా గురు
బోధానె గొడ్దాలి చేబూని - మర్రిపులుగుల రెంట్ని మలచి కొట్టర
పోని= కలదొక్కతూటూ=అదియెరుకానె పులుగుండే చోటూ॥103

భావము : తొమ్మిది తొర్రలు గల మేననె మర్రికి యొకరెంటిలో మర్రలు నాల్గుండు గంధ-రస-రూప-స్పర్శ-శబ్ద-కాలము-దిక్కులు-మనసు-ఆత్మ = భూమి-జలము- అగ్ని - వాయు - ఆకాశ -సూర్యాకాశము - నిర్వయాకాశము దహరాకాశము-మహాకాశము = ముక్కు - నాలుక-నేత్రము-చర్మ-చెవులు.

యొకరెండు = క్షర అక్షర పాదద్వంద్వములె = మర్రలు నాల్గు = యెర్రది - తెల్లది - నల్లది - కర్రెది = జాగ్రత్త - స్వప్న - సుషుప్తి - తూర్యము.

గలదొక్కతూటూ =ఒకే మార్గము కలదు= అదే యెరుకనెడు పులుగు హంస యనెడు పక్షియుండెడిచోటు.

కుర్రా గురుబోధనె గొడ్దలిచేబూని మర్రి పులుగుల రెంట్ని మలచికొట్టర పోని అన్నారు అదిఎట్లు ? గురుబోధనె గొడ్దలిచే సూత్రాత్మవృద్వి భూత అదిష్ఠాన దేవత యైన బ్రహ్మాస్వరూపంబున, లంభీజము యొక్క ప్రేరేకత్వముచే క్రియాశక్తి

రూపుడై గంధతన్మాత్రద్వారా పృధ్వీ క్షేత్రము నందుండి సృష్టి చేయుచున్నది - తమ స్థూల శరీరమునందు నరములు అస్తులు చర్మము నఖరోమ మాంసములుగా పరిణామము నొంది, సూక్ష్మశరీరమునందు వాక్కు ప్రాణి పాద గుహ్య గుదములుగ కర్మేంద్రియరూపము వహించి వచనదానగమన ఆనంద విసర్జనములుగా వ్యవహారించు చున్నది. ఇట్లు క్షరాక్షరపురుషరూపమున పరిణమించి వ్యవహారించునది అధిష్ఠాన బ్రహ్మమని-అదెపిండ బ్రహ్మాండముల అందలి కందార్థము వస్తునిశ్చయ పూర్వకముగా గురుముఖత విచారించిన అఖండంబగు యెరుకరూపు తెలియబడును. అదియె యెరుక కూకుడువేరు- అదే గురుబోధనె గొడ్డలిచే భూని మట్టి పులుగులగు క్షరాక్షర పురుషద్వంద్వముల రెంట్ని మలచి కొట్టుటగును.

శుద్ధా ద్వైతఅచల ప్రబోధ=అన్నమరాజురామయోగి=స్వప్రకాశ భాస్కరయోగిశాఖ

కం॥= తొమ్మిది బొక్కలు గల వృక్షమ్మ్కకు పై రెండుతూట్లుగల వాటికి
మధ్యంబున నొకరంధ్రము - క్రిందిమ్మ్గ యహిబలము తోడ
నీతూట్లునాల్గూ=నడిమి చిద్రంమ్మున నాత్మవెలుగూ= నమ్మిగురుకృపా
యుదమ్మున పక్షియుగ్మమ్ము దృంచిన-యచలమునీసొమ్మగు-
నీతూట్లునాల్గు = నడిమి చిద్రం బున నాత్మ వెలుగూ =

7. మతాల లక్షణము

48 కం॥ దేవుణ్ని నిన్ను యెరుగవు-నీవిప్పటికెట్టివారో నేదెల్పెద-
నీకేవెర్రి బోధలెందుకు - కావున దేవుణ్ని యిదుగో కనుగొన
వోయీ = నామరూపకర్మా లేవోయీ=నీవాదేవుని లోన నిను
లెస్సవెదకి-నన్నావలి ముచ్చాట నదుగోయీ తెల్పెద -
కనుగొనవోయీ = నామరూపకర్మాలేవోయీ॥110

సుబోదరత్నమాల

కం॥ దేవుని జూడగ వలెనని భావమునన్ భక్తిగలదు పలువురకును-ఆ
దేవునికి నామ రూపము లేదని యెరిగుండవలయు - అది
నిజమన్నా=అదేవున్ని గనుగొనుమన్నా= స్థావరమగు దేహతన్మాత్ర
లనుజూచి దేవుడు ఇతడానే యీ వెర్రితన మేల ఇదిని జమన్నా =
ఆదేవున్ని గనుగొను మన్నా॥

కం॥ దేవుండంతట నెప్పుడు కేవలముగ నిండియుండె కీలెరిగినచో
నీవని నేనని జగమని భావించిన భ్రాంతులుడుగ-బ్రహ్మమంతటరా=
నిండేనిజగురుబోధ ఇదెరా- కావున దేవున్ని కనుగొన వలెనంటే
ఆవరణములన్నీ అవలోకనము జేస్తి బ్రహ్మమంతటరా=
నిండేనిజగురు బోధ ఇదెరా॥

భావము : దేవుడనగా యెవరో అతని స్వరూపమెట్టిదో, నీనిజ స్వరూపము యెట్టిదో నీవు తెలియకున్నావు- నే తెలియజేసెదను వినుము - ఇతర మార్గపద్ధతుల ద్వారా ఆనిజనిర్ణయము నీకు యెరుక పడదు-అచల పరిపూర్ణ సిద్ధాంత నిజగురువుల చేత నేనెరిగి నీకు తెలియజేయుచున్నాను ఇదిగొౕజూడుము అని గురుసూచన చేసారు- దైవ సూచన అయినదిగదా ! ఆదైవమునకు నామరూప క్రియలున్నవా-నామరూప క్రియా రహితమైనది సకలదేశముల యందు సకలకాలములయందు సకలవస్తువులయందు దేశకాలవస్తు మత్రహితమై స్వతః సిద్ధమై శాశ్వతమై వున్నది గదా **"నిత్యఃశాశ్వతో అయంపురాణో నహన్యతే హ్యన్య మానే శరీరే" అచ్ఛేద్యోయమదాహ్యో అయం అక్లేద్యో అశోష్యఏవచ నిత్యసర్వగత స్థాణు రచలోయంసనాతనః" "యతత్ అద్రేశ్యం అగ్రాహ్యం నచక్షుర్గతి"** అవాగ్మానస అగోచర అచల పరిపూర్ణ పరబయలైన దైవము లోపల నీమూలము విచారించి నాతో చెప్పుము- అపుడునీకు ఆవలిభోధ అందజేసెదను అన్నారు గురువు గారు.

ఇతరులందరు సచ్చిదానందస్వరూపమైన మాయాబ్రహ్మమునే పరబ్రహ్మమని నిర్ణయించి దానిని దర్శించిన ముక్తి లభించునని సాధన మార్గముల నేకములు నిర్ణయించినారు- ఆత్మజ్యోతిస్థానము పరమాత్మస్థానము నెరిగి దర్శించమన్నారు - అందు పరమాత్ముడుండునని భ్రాంతి కల్పించినారు- అంతటా ములు గ్రుచ్చ సందులేకవున్న పరమాత్మా తీతపరబయలు గానున్న నిజదైవము.- నిజగురువుల చేత నీ ఆవరణయుక్త దోషములు తొలగించు కొన్నప్పుడే ప్రత్యక్షమై అపరోక్ష జ్ఞానము కలుగును.

49. కం॥ పంచాశదక్షరముల ప్రపంచము తానుద్భవించె- ప్రణవాక్షర మందంచు శృతులెన్నె-దాన్నెరుకంచని నీవెరిగి యెరుగు- మచలాము దీనన్ = నిల్పకు మెరుక నచలాము లోనన్= చంచాలమతిచాత చతురాక్ష రెక్కువం చెంచేద వెందుకు - యిదినమ్మ కెరుగూమి యచలాము దీనన్=నిల్పకు మెరుక నచలాములోనన్॥12

కం॥ పంచాశత అక్షరములచె ప్రపంచము వుద్భవించెను అయ్యా అంచితముగను ప్రణవాక్షరమందంచు- శృతులుయిట్లు బలికెనయ్యా- యెంచగదానిని యెరుకని యెరిగి - నెరిగి బయలులో నిల్పకయ్యా-చంచలమతిచే చతురాక్షరి - యెక్కువంచకిది నీకు యెందుకయా =

భావము : పంచాశత్ అక్షరముల ప్రపంచము తానుద్భవించె అనగా ఏబది అక్షరములచే శబ్దవిస్తీర్ణ ప్రపంచము ఏర్పడినది. దీనికి మూలము ప్రణవాక్షరమగు ఓంకారము కారణమని శృతులు పలికినవి- ఓంకారమునుండి పంచాక్షరములు నమశివాయను పృధ్విజల అగ్నివాయు ఆకాశ భూతములకు ఓం అను ప్రణవమును కూర్చుకొని ఓంనమః శివాయను షడాక్షరి మంత్రమని ధ్యానము చేసుకొనుచున్నారు. ఆ మంత్రార్ధమేమనగా ఓం అను ప్రణవమే పంచభూతములు గానె ప్రంచమాయెనని అర్ధము. ఇది గురుబోధరీత్యా గుర్తెరుగవలసినదే కాని నిజమెరిగిన వారుఒప్పుకొనరు- వేదమునకు ఆదిమధ్య అంతమున యేస్వరము చెప్పబడినదో ఆస్వరమే ప్రణవమని చెప్పబడును. - అదె సృష్ఠికి మూలమగు ప్రకృతి - అప్రకృతికి పరమైవుండువాడే మహేశ్వరుడు-**"ఆకాశస్యగుణ శబ్దో నిశ్శబ్దో బ్రహ్మముచ్యతే "ఆకాశ శరీరబ్రహ్మ"** ఆకాశము ఆత్మకు శరీరమని దేహమును విడచి దేహిదేహిని విడచి దేహము వుండ లేనట్లు, ఆకాశమును విడచి ఆత్మ - ఆత్మను విడచి ఆకాశము వుండ నేరదు శబ్దగుణక మాకాశమని నిశ్శబ్దము బ్రహ్మమని నిర్ణయము ఓంకారమగు ప్రణవమే ఏబది అక్షరములకు మూలము దానినుండె ఊర్ధ్వ అధోలోకములు 14 ఏర్పడినవి. ఇవి పిండాండమందు చూపనగును. 50 అక్షరములను ఆధార, స్వాధిష్ఠాన, మణిపూరక అనాహత, విశుద్ధ, ఆగ్నేయ, సహస్రారములలో- సహస్రారమగు ఓం-4+6 +10+12+

16+2=50 అక్షరజగత్తు ఏర్పడినది దానికి మూలము ఓం అగు ప్రణవమే ఇందులో "నారాయణ" నమఃశివః" అనుచతురాక్షరి శ్రేష్ఠమని భ్రమించుచున్నావు - అది ఎరుకలోనిదెగదా ! ఇదినమ్మకుము-ప్రణవాతీతమైన అచలము సద్గురు మూలమున యెరిగి అందు ఈ యెరుకకు మూలముగాని స్థానముగాని లేదని విడువుము.

50 కం॥ యెరుకజడమజడమీజగ-మరయగ పరిపూర్ణ మేమి యనరానిది -
యాయెరుక జగముల స్థిరములు- పరిపూర్ణము శాశ్వతపుది -
పాటించి కనరా= కావారెండీ పాటీవి వినరా= గురుముఖమున
వీట్నేనరుడు గుర్తెరుగునొ - తిరిగి పుట్టుడు వాడీ ధరపై
మునుపటివలె-పాటించికనరా= కావారెండీ పాటీవి వినరా॥113

భావము : యెరుక జఢరూపముగానున్ను, అజఢరూపముగా నున్నూ జగద్రూపముగానున్నూ త్రివిధముగా తెలియబడు చున్నది- అచల పరిపూర్ణ పరబయలు ఇందు ఏమి అనరానిది- ఇందులో యెరుక జగములు అస్థిరము-పరిపూర్ణము శాశ్వతపుది-త్రివిధ రూపముగా తెలియబడుచున్న యెరుక, జఢరూపముగా కనబడుచున్న యీదేహమునకు కరచరణాది అవయవాదుల రూపుదిద్ది కూర్పుచేసినది యెరుకే. ఆ దేహాదులలో చైతన్యరూపముగా కనబడుచు తెలివిరూపమూగ నున్నది. యెరుకే- పంచభూతములను కల్పించుకొనితాను సూత్రాత్మగా వుండి అనేక రూపాదుల తోగూడి జగత్తుగా భాసిల్లినది యెరుకే - ఈ యెరుకను దానియందే అఖిలముండుటవలన- దేహాదులుగాని అందలి తెలిపిరూపముగాని, జడాజడరూపమైన ప్రపంచముగాని, ఎరుకతో సమానముగా నిలకడ కలిగి యుండక అస్థిరమై వున్నది. పరిపూర్ణము అట్లుగాక రాక పోకలు లేక శాశ్వతముగా వున్నది - పై అశాశ్విత శాశ్విత నిర్ణయముల గురుముఖమున విచారించినవారు. లేనిదానిని లేనట్లుగ వున్నదానిని వున్నట్లుగ నిర్ణయముపొంది తిరిగి భూమండలమున పుట్టుమందురు.

51.కం॥ పరిపూర్ణ మెరుక లెట్టివొ-గురుముఖమున రెంట్నీ లెస్స గురు
తెరిగెరుకన్-సరిపుచ్చుకొన్న మృషయని- పరిశుద్ధపు బోధ యీది -
పాటించికనరా=శివరామూల - పద్ధాతి యిదెరా=నరులు కొందరు
బల్కి రెరుకాను మ్రింగి యీ= పరిపూర్ణమయ్యె మంచెరుగాక -
చెడుటాకై, పాటించి కనరా=శివరామూల పద్ధాతి యిదెరా ॥122

బృహద్వాసిష్ఠము : దృగ్దృష్యోపాది ద్వయదోషరహిత ప్రకరణం

మొట్టమొదట పుట్టనిచావని దాని జూడ కనుక్కోవలె- కనుక్కొని యీదేహంవర్తమానము అడుగవలె-రెండేగాని మూడోముచ్చట వద్దు - మూలం లేని యీగుర్తెరిగే శరీరం చంచలం - యీ శరీరం దేనియందు వున్నదో అది అచలం-మూలం లేని యీ గుర్తెరిగే శరీరం అచలాన్ని సృజించకవున్నది. ఆఅచలం మూలంలేని గుర్తెరిగే శరీరాన్ని తగలకవున్నది. దాని ప్రేక్ష్యం దీనికి లేదు. దీని ప్రేక్ష్యం దానికి లేదు- దాని క్రిందిది ఇదికాదు - దీని క్రిందిది అది కాదు - అది శాశ్వతముగా వుండేది - ఇది యేమీలేదు-యీ బట్టబయలు సమస్త దిక్కులవున్నాది- శరీరాలలోపట లేదు - బయట లేదు- ఆబయలు చొౖరచొౖరదు వెళ్లవెళ్లదు - తనకు తానే చలించక స్వతః సిద్ధమై వున్నది - గురువాక్యము మూలంలేని యీ గుర్తెరిగే శరీరము యేమిలేదు- అని సిద్ధాంతము.

భావార్థము : సిద్ధాంత వాక్యాన్ని బట్టి గురుముఖతా పరిపూర్ణ మెరుకల రెంటిని వస్తునిర్ణయ పద్ధతిగా గుర్తెరుగవలెను- ఆపై మూలంలేనియీ గుర్తెరిగే శరీరం యేమీ లేదని మృషని సరిపుచ్చుకొనుట గురుబోధ ధర్మము - శ్రీ శివరామ దీక్షితుల వారి పరిశుద్ధ బోధనా విధానము ఇదే-లోకములో కొందరు మేము యెరుకను మ్రింగినాము బయలైపోవుదుమని నిజమార్గము యెరుగక పలుకుచుందురు- యెరుకకు మూలం పరిపూర్ణబయలున కనబడకున్నందున, ఆ లేని యెరుక ఉన్న పరిపూర్ణములో ఎట్లుకలియును- తాచెడ్డ కోతి వనము చెరిచినట్లుగా నిజగురుని వెతికి కొని నిజగురుబోధ సూచనమర్మ ధర్మములు తెలియక ఎన్నో సిద్ధాంత విరుద్ధవాక్యములు పలుకుదురు- అవివిని మతి భ్రమించకూడదు=

52 కం॥ బిందువు తనువునబుట్టును-బిందునతను విం(ద్రియముల -
బృందంబసువుల్-అందముగగలుగునివిదే-నందున బుట్టినవా
తెలియ- నజునికితరమా=మూలములేని- వనితెలుసుకొనుమా =
అందూకెబయలున్న దరసిమూలములేని - బింద్వాది కంబూల
పేరూదల్వకుతెలియ- నజునికితరమా = మూలములేనివని
తెలుసుకొనుమా ॥ 123

భావము : యెరుకను బిందువు యింద్రియసమూహమును తనువున పుట్టుచున్నది. కావున బిందువు తను వింద్రియముల బృందమని తెలియవలెను. దీని నుండి అంతః కరణచతుష్టయ మేర్పరచుకొని తద్వారా ప్రాణపంచములను వాహనముల నెక్కి జ్ఞానేంద్రియములనె ద్వారముల గుండా విషయపంచకముల నెరిగి కర్మేంద్రియముల ద్వార కర్మచేయుచున్నది ఆకర్మభ్రాంతిచే తగు జన్మము లొందుచున్నది - ఇవి దేనియందు పుట్టుచున్నవనె విషయము బ్రహ్మాదులకు తెలియదు - మూలము లేకనే కలుగుచున్న వనే నిజము తెలుసుకొని, సద్గురువుచే పరిపూర్ణబయలుగని, అందు మూలము లేక కలిగిన బింద్వాదికంబుల పేరు దల్పకుమని భావము.

అగ్ని సంస్కారము చేయబడిన శవాదులు అగ్ని చేదహింపబడి, బూడిదగామారి, ఆవిరిరూపముగా పైకి అనగా భూమి ఆకాశాదుల మధ్యభాగమున సమిష్టి సమాన వాయువులో జేరి బింధురూపమగు చున్నది - అలాగే భూస్థాపితము చేసిన దేహదులు ఓషదులజేరి అన్న రూపమునొంది జీవుల కాహారమై దేహమందలి సమాన వాయువుద్వారా పచనమై బింధురూపమునొందుచున్నది. బ్రహ్మాండము నందు నుండిన సూర్యుడు సర్వమునూ ప్రకాశింపజేస్తూ అనేక కోట్ల కిరణములచే, అనేక లోకముల యందు ప్రసరిస్తూ ఆ సూర్యుని యొక్క కిరణములు అనేక కోట్లుగా నిర్మితమొందిన అందులో ఒక కోటి కిరణములు మాత్రమే భూమిపైన బడి ప్రసరించుచుండును - ఆభూమి చుట్టూ చంద్రుడు తన కక్ష్యలో తిరుగుచుండును- చంద్రునికి షోడశకళలు - ఒక కళకు లక్షచొప్పున 16 లక్షల కిరణములు చంద్రుని యందు ప్రసరించుచున్నవి - కనుక భూమిమీద పదుకోటి కిరణములలో 16 లక్షల కిరణములు చంద్రునికి తీసివేయగా 84 లక్షల కిరణములు జీవోపాదులకు కారణమై 84 లక్షల రకముల జీవోపాదులు పృథ్విని జనించుచున్నవి చంద్రునియందుండు 16 లక్షలు రసోత్పత్తి చేసి సృష్ఠిని ఆహ్లాదమొనర్చుచున్నది. 30 లక్షల కిరణములచే విశాలద్వారము నేర్పరచుకొని పయనించు జీవులు నాలుగు కాళ్ల జంతువులుగా పుట్టు చందును. 20 లక్షల కిరణములచే నొకద్వారము నేర్పరచుకొన్న దాని నుండి వచ్చు జీవులు చెట్లు చేమలు స్థావర రూపముగా పుట్టుచుండును. 11 లక్షల కిరణములచే వచ్చు జీవులు క్రిమికీటకాదుల, 10 లక్షల కిరణములచే వచ్చిన జీవులు రెక్కలుకల పక్షులుగా జన్మించును- 9 లక్షల

కిరణములచే ఏర్పడిన దానినుండి జలచరములుగా పుట్టు చున్నవి-4లక్షల కిరణములచే నిరుకు ద్వారమునుండి వచ్చు జీవచయంబులు మానవోపాదులుగా జన్మించును.

53 కం॥ బయలాకసమని కొందరు భయపెట్టెద - రందువలన
భయపడకుసుమీ - బయలందు శబ్దమున్నను - బయలాకసమనుచు
నమ్మబడనినీచాతా = శబ్దము లేదీ భ్రమయెందుచాతా = బయలా
కాశముగాదు-పరిపూర్ణమని నమ్మి - నయమూగ యెరుకాను
నమ్మాక విడచీ-పోబడనినీ చాతా=శబ్దము లేదీ
భ్రమయెందుచాతా॥ 126

బసవ శతకం

కం॥ **తానావరణము బాసిన - మేనావరణంబు లేదు - మేదినిలోనన్ ।**
మేనును తానును రెండును-తానును గన్నపుడే బోవుతథ్యము బసవా ॥

కం॥ **ఆవరణము దృగ్వ్యోమ-నిరావరణము పూర్ణమనుచు-ననిశముగని ।**
తానావరణ రహిత గురునిచే-నావరణము బాసినపుడే నచలమె బసవా ॥

ఆకాశమనిన లేనిదనిన్ని ఆకాశమనిన గుణముతోకూడినదనిన్ని,

శ్లో॥ **అకాశస్య హ్యవవాశశ్చ ఆకాశం వ్యాపితంజగత్ ।**
అకాశస్యగుణశబ్దో నిశ్శబ్ధో బ్రహ్మముచ్యతే" ॥

భావము : ఆకాశమనగా కాకివలెనల్లరూపుది, ఆకాశము ఆవరణము మితములో నణగుందునది సుమీ ఆకాశమనగా రూపములేనిది-శబ్ధగుణకమైనది అని ఆకాశ ద్రవ్య నిర్ణయము. రూపములేదనుట లక్షణము -శబ్ధగుణకమనుట లక్ష్యము - ఆకాశము శరీరేంద్రియ విషయములచే మూడు బేధములు - ఆకాశము బయలుగ నుండి అంతఃకరణాది సమిష్ఠి వ్యష్ఠిఇంద్రియ సముదాయమును, స్థావర జంగమాత్మకమగు సకలోపాదుల, తిరుగనిచ్చుటయు కూర్చోనిచ్చుటక వకాశమొసంగుచున్నది. కావున అవకాశమే ఆకాశము - ఆవరణమే ఆకాశమునకు శరీరము. ఆకాశమనిన కాలము అనగా పరిమాణముకలది - ఆకాశమనిన విలంబము అనగా పరిహరింపబడినది నమ్మవలసినది కాదనిన్ని- ఆకాశమనగా లోకములో చలనము కలిగిన దనిన్ని - ఆకాశము శబ్ద గుణముతో కూడినదనిన్ని గురువుగారు శిష్యునికి వస్తు నిర్దేశ్యము చేసెను.

బిడ్డా ! నీవు సద్గురుమూలముగా తెలుసుకొన్నబయలు శబ్దగుణకమైన ఆకాశమనీ, "ఆకాశంగగనం శూన్యం" అను శ్రుత్యానుసారము అది శూన్యమని, జఢమని, నిన్నుభయపెట్టుదురు. అందువలన నీవు భయము చెందగూడదు - నీవు తెలుసుకొన్న పరబయలందు శబ్ధస్పర్శరూపరసగంధ తన్మాత్రలుగాని పరాపశ్యంతి మద్యమ వైఖరీ చతుర్విదవాక్కులుగాని, వాటికిమూలమగు యెరిగె ఎరుక లేదు- అదివున్నచో అది ఆపరబయలును శబ్ధగుణముగల ఆకాశమని నమ్మవచ్చును. అందు శబ్ధములేదు గనుక నీకు ఎట్టి భయములు చెందవలసిన పనిలేదు - పరబయలు ఆకాశముగాదు, పరిపూర్ణమని నమ్మి, పైపద్ధతిగా విచారించిన అందులేని యెరుకను నమ్మక దానిజోలివిడిచి పెట్టుమని భావము

బృహద్వాసిష్ఠము

ఈ గుర్తురిగే శరీరం తనకు తానే వచ్చి - తనకుతానేయేమీలేదు యీ పుట్టని చావని బట్టబయలులో = యేమిలేని యీగుర్తెరిగే శరీరం వున్నట్టు వుండేది. యేమిలేకపోయ్యేది స్వభావం - దీన్ని నిలిపే వారు లేరు- తీసివేసే వారులేదు - యేమిలేని బట్టబయలులో యేమిలేని వింత వున్నట్టు వుంది. గురుసాంప్రదాయం వలన విచారిస్తే "మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీ లేదు" పుట్టని చావని బట్ట బైలేవున్నది - సార్వ కాలం వోక్కతీరే - గురుమూలంగా - యేమిలేని యీగుర్తెరిగే శరీరం యేమిలేదు అని వినంగానె- అచలం స్వతఃసిద్ధం - స్వతః సిద్ధమైయున్నదానికి - మూలంలేని యీ గుర్తెరిగే శరీరం - ఆవరణంవలె వుండె- గురువు మూలంలేనియీ గుర్తెరిగె శరీరం - యీ యేమీలేదు అని చెప్పంగానె పుట్టనిచావనిది - మొదలు కొనలేనిది - రాకడపోకడలేనిది - సకల దేశాల యందు - సకలకాలాలయందు - సమస్తమైన వస్తువులయందు - తనకు తానే స్వతః సిద్ధమై చలించక -సర్వకాలం శరీరంలేక వున్నది - మూలంలేని యీ గుర్తెరిగే శరీరాన్నుంచి సర్వంతోచింది. యీ శరీరంతోటే అన్ని పోతుంది. వున్నదానికి తోచలేదు. పోనూలేదు - యీలాగునవున్నదో అలాగే వున్నది.

54 కం॥ నీకలలో నినునన్నును లోకుల లోకముల జూచి లోపలిభ్రమచే -
నాకరుణబడసి మేలుక చేకొని -కలకల్ల జేసి చేరెద వెటకో=
సర్వమునీతో చేరీని యటకో=ప్రాకటముగ బట్టబయలెరుక
లీరీతి నీకు దెలసిన మీద - నిలువాక వేవేగ చేరెదవెటకో=
సర్వమునీతో చేరీనీ యటకో॥ 128

భావము : నీకలలో నినునన్నును లోకుల లోకముల జూచి అనగా దీనిని "లోపలిభ్రమ" అన్నారు. ఇదె యెరుక భ్రాంతి. ఈ యెరుక భ్రాంతిని స్థిరము జేయుటకు ప్రాణాయామవిద్య, పంచాగ్ని విద్య అంగుష్ఠ ప్రమితి విద్య, మొదలగు 32 బ్రహ్మవిద్యలు కల్పించబడినవి. ఇవి అన్నియు దేహముతో పాటు పొయ్యెడివని, యెరుకను నిల్పజాలవని, శృతులందు, స్మృతులందు, ఇతి హాసములందు, సతతము శ్రమపడి వెదకినారు- అయినా యెరుక నిల్చింది కాదు - నేననుచు యెరిగే తనువందునలేక అంతట నిండి నిబిడికృతముగా నున్న బయలును గాంచి, తనువాదికములను విడచుట చేతనే యెరుక భ్రాంతి రహితము కాగలదు.

55. కం॥ హరికరనఖ ముఖవిదళిత-కరిమస్తక గళితమైన ఘనమౌక్తికముల్
దొరికిన - నెరుకలు గురిజలె ధరియింతురు - రెంటి విలువ తమ
రెరుగక నెకా=అట్లనెబోధ క్రమ మెరుగక నెకా=పరిపూర్ణ బోధాను
యెరిగింపు చుండీన - యెరుకాకె కొందారు మరిగేరీ మర్మాము -
తమరెరుగ కనేకా= అట్లనె బోధ క్రమమెరుగకనేకా॥ 129

భావము : హరి యనగా సింహము, కర అనగా కరములు, నఖఅనగా గోళ్లు, ముఖ అనగా వాడియైన మొదళ్ల చేత, విధళిత అనగా విదళించ చీల్చబడిన, కరి అనగా యేనుగ, మస్థక అనగా కుంభస్థలము, నందు, గళితమైన అనగా పొదగబడియున్న, ఘనమౌక్తికముల్ మిక్కిలి విలువైన ఆణిముత్యములు= సింహము యొక్క కరముల గోళ్ల మొదల్ల చేత, ఏనుగకుంభ స్థలము చీల్చబడినపుడు అందు మస్తకమందు నిక్షిప్తమైయున్న ఆణిముత్యములు జారి క్రింద పడిపోవును. అడవిలో సంచరించు యెరుకలు చెంచులు గురివిందల చెట్లగింజలు ఏరుకొనునపుడు వాటితో పాటు ముత్యములను కూడా ఏరుకొని, మెడలో హారములుగా గ్రుచ్చుకొని ధరియింతురు. వాటి విలువ గుర్తించక కోమటి శెట్టివద్దకు పట్టుకెల్లి అందుకు ఉప్పు పప్పులు సంగ్రహించుకొందురు- ఆశెట్టి గారు మార్వాడీ సాహుకార్లకు కొన్ని వేలకు విక్రయించుదురు. ఆ మార్వాడీలు రాజులకు విక్రయించువారికి అమ్మి అధిక మొత్తము సంపాదించుకొందురు. వారు రాజులకు అమ్మి లక్షలు సాధించుకొందురు. అట్టి వాటి విలువ యెరుకలు యెరుగక ధరియించకుందురు. అట్లనే అచలపరిపూర్ణ బోధగురువులద్వారాగా నిజబోధ ప్రభోధింపబడుచున్నను వినిపించు కొనక, యెరుకకే కొందరు మరుగుదురు ఎందుచేతననగా ఇందలిమర్మము తమరెరుగకనేకదా! అట్లనే ఈ బోధక్రమము సద్గురువులకు శరణాగతుడై తెలుసుకొనకనే భ్రాంతి తొలగక జనన మరణముల బొందుదురు.

56 కం॥ గురుడు పరిపూర్ణమును జూపె-రుకనులేందనుచు దెల్పియి
కదల్చకు-మంచెరిగించక విడిపోవునె యెరుక-నరుల్ సాధనములు,
యెన్నీ జేసిననూ=లక్ష్యముద్ర - లెన్ని జూచిననూ=హరహరి
బ్రహ్మోసురాసురముఖులైన - ధరణీ సురాద్రష్టదశ జాత్యుద్భవులాను-
యెన్ని జేసిననూ = లక్ష్య ముద్ర - లెన్ని జూచిననూ॥ 133

భావము : గురువు శిష్యునికి పరిపూర్ణమును జూపించి ఆ పరిపూర్ణపరబయలులో యెరుక లేనిదైనా - ఆయెరుక ఎట్లు వచ్చినదో- యేమిగా వచ్చినదో - అది యేస్వరూపములో వచ్చి ఇంతటి జగత్తు నిర్మించినదో- ఆ యెరుక సహజలక్షణ మంతా శిష్యునకు యెరిగించి ఆ యెరుకలేనిదని నిరూపణ చేయనిదే ఆ యెరుక భ్రాంతి యెంతవారికి తొలుగదు ఈ గురుకీలు యెరుగక కొందరు యెరుక భ్రాంతి తొలుగుట కొరకు యెన్ని సాధనములు చేసినను - లక్ష్యములు ముద్రలు నిష్టలు యెన్ని ఆచరించినను- హరిహర బ్రహ్మ ఇంద్రాది దేవతలను స్తుతించినను - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర మొదలగు అష్టాదశ అనగా పదునెనిమిది జాతులలో ఉద్భవించిననూ యీయెరుక భ్రాంతి నశించదు. అచలసద్గురుడు. మాత్రమే యీ యెరుకను విడిపించ సమర్థుడని తెలియవలెను.

8. పరిపూర్ణబోధ

57.కం॥ యీ వుత్తబట్టబయలును నీవిప్పుడు వుండజూచి నిజముగ
యెరుకన్-నీవని నేనని జగమని భావింపుము పిదపదీన్ని
బాయుమనిశమున్=(పిదప రెంట్ని బాయుమనిశమున్) నిజముగ
దీన్నిబాయక నిశమున్=శ్రీవనితేశ రాజీవ సంభవ భవ దేవేంద్రాదుల
నింక సేవించు తలుపేల - పాయూమనిశమున్ = నిజముగ
దీన్ని బాయక నిశమున్ ॥135

భావము : నామ రూప క్రియారహితమైన కేవలాత్మ రూపమైన ఈ వుత్తబట్టబయలును సద్గురు కృపచే వుండజూచి, ఇదిదప్ప యేమిలేదని నిర్ణయమొంది, అట్టి దానియందు లేకనె ఒకప్పుడు వచ్చుచు వుండుచూ పోవుచున్నట్లుగా నీవని నేనని జగమని తెలియబడుచున్న యెరుకను అస్థిరమని యెరిగి దానియందలి భ్రాంతి విడిచుండుము. అటుపై అఖండపు టెరుక రూపమైన

మూలంలేని యీగుర్తున్నూ - క్షరాక్షర వుత్తమ పురుషరూపమైన యెరిగే శరీరమున్నూ - అచల సద్గురుద్వారా ప్రబోధిత పరిపూర్ణ ప్రబోధచే నిరావరణాతీత నిజగురు సూచనలో అఖండపు టెరుక వుత్తదేనని ఏమి లేదని యెరిగి యెరుక లేకుండుటే నిజగురు సాంప్రదాయకము.

నిజనిర్ణయమునందు నిలకడ పొందిన నిజశిష్యుడు తిరిగి సృష్టి స్థితిలయములకు బ్రహ్మవిష్ణు మహేశ్వరులు మొదలగు దేవతలు కారణమనె మాటలయందు విశ్వాసముంచక దేవేంద్రాది దేవతలను ఉపాసించి ధ్యానించి కోర్కెలు తీర్చుకొనవలెననె తలంపులకు అతీడుడై వుండును.

58.కం॥ లేదనకుమున్నదదుగో - నేదెలసితిననకు దీన్ని నీవెరిగేవా -
కాదదినీచే దెలయను- యేదిరతన్మాత్ర సమితి - యీ బట్టబైటా=
దీనికి సాటి దేది ఎచ్చోటా= వాదేల లేనెరుకతో దీన్ని గనిపెట్టి-
పోదొట్టు మెరుక నింకేదిబట్టదుచాలు - యీబట్ట బైటా =
దీనికి సాటి దేదీయెచ్చోటా ॥ 136

భావము : అవగ్మానసగోచర అచలపరిపూర్ణ పరబ్రహ్మము సకలదేశముల సకలకాలముల సకలవస్తువుల వెలితిలేక ములు గ్రుచ్చ సంధులేక సంపూర్ణముగా నిండి నిబిడీకృతమై ప్రత్యక్షముగా నున్నది - సద్గురుమూర్తి యొక్క కృపలేక అది తెలియబడదు- నీఆవరణ దృష్టికి గోచరము కానందున దెలసితిని అని అనుకుము- అందు ధ్వని మెదలగు తన్మాత్రలు లేశమైన కానిపించవు - అందుకే నేత్రశ్రోత్ర త్వక్కు జింహ్వా ఘ్రాణంబుల కేవలాత్మను దెలియరాదు- దానికి స్థూలదేహము లేదు సూక్ష్మదేహము లేదు కారణము మహాకారణ దేహములేదు-శబ్ద స్పర్శ రూప రసగంధ రహితమైనది. అందుచేత నీచే దెలియుట కసాధ్యమైనది- గురుని రక్షణ లేక గురియెట్లు కుదురును - బ్రహ్మాదులకైనా అసాధ్యము - గురుని శిక్షణ ద్వారా శిష్యుడు తనయావరణ దృక్కును.

నిరావరణ దృష్టికి మలచుకొనిన పరిపూర్ణము కరతలా మలకము - కనుక లేనెరుక తో బయలును కనిపెట్టుమన్నారు. అందుకే చూపుజూడు చూపుజూడు చూపుజూడరా. ఆచూపులో బ్రహ్మాండమంత లేపిజూడరా అనగా చూపు రూపుకే రాకడమ్మా చూపేలేకుంటే రూపాలెక్కడ గలవోయమ్మా చూపురూపులకు శూన్య భీజమై పాపలొగల దాన్ని పరములో గలప వచ్చె గురురాయుని జూడరమ్మా.

ఇది కేవలము గురురహస్యము=**బయలులోని బయలు బాగుగా జూచుచు- చూపులోని చూపు జూచుకొనుచు - నిద్రలోని నిద్ర నిర్నిద్ర జెందుచు- నుండు నతడు రాజయోగి వరుడు** = ఇది గురు సూచనలోని ఉపదేశ క్రమము- అది గురుకృపాపాత్రులకే ప్రాప్త్యము.

59. కం॥ కనవచ్చి యిట్టి దట్టిది- యనియనరాకుండు బయలు
నదెకనుగొనుమీ - కనురాకపోతె శూన్యంబను - మిట్టిది యట్టి
దనుచు పలుక వచ్చిననూ=యెరుకదాంట్లో పలికీ జొచ్చిననూ=
వినుమా బయలును నీవేమనినా వొప్పెద - గానొప్పను నీమాటను-
నేజెప్పినరీతి గనవస్తె - పలుక వచ్చిననూ=యెరుక దాంట్లో పలికి
జొచ్చిననూ॥ 137

భావము : పరిపూర్ణ పరబయలు అగుపడియును సంపూర్ణముగాములు గ్రుచ్చ సంధులేక యుండియును, ఇటువంటి అటువంటిదని నిర్ధేశించుటకు యెరుకకు సాధ్యముకాదు. యెరుకనగా యెరిగేటిది- ఆ యెరుక త్రికరణ రూపమైన మనో వాక్ కాయములు చేత తెలియబడినపుడు తెలుపగలదు- ఉన్నపరిపూర్ణ పరబయలందు యెరుక యెన్నడు లేదు- ధ్వని మొదలగు తన్మాత్రలు కనుగొన బయలందు లేశమైన కానిపించవు. అట్టి తరి త్రికరణరూపమైన యెరుక ఇంద్రియ సంఘము చేత ఎట్లు బయలును. నిర్ధేశించగలదు. ఆవరణయందె మనస్సు తెలియబడును. ఆవరణ విడిచి చూస్తే మనస్సు ఉనికి లేదు- దానికి సాధ్యము కాదు- కాయరహితమైన బయలులో ప్రవేశించిన వెనువెంటెనే కాయము. మాయమగును- ఎరుక పరబయలందు వున్నట్లు తోచుట మాత్రమేగాని అందు యెరుక ప్రవేశించ జాలదు.

ఎట్లనగా అద్దమందు ముఖమున్నట్లు తెలియును గాని వాస్తవముగా ప్రవేశించినట్లు, ఆకాశావరణమున వాయువున్నట్లు తెలియును గాని వాయువు ఆకాశమందు లేదు - దీప ప్రకాశము ఆకాశమందు వ్యాపించినట్లు తెలియబడును గాని ఆకాశమందు లోపల అది ఎట్లులేదో - అట్లే పరబయలందు యెరుక వున్నట్లు తోచుటెగాని వాస్తముగా లేదు.

**60 కం॥ పరిపూర్ణమనిన యెట్టిదొ- యెరిగెదనని యెరుక బైటికేగిన-యెరుకె
యెరుకకు శూన్యంబయ్యెను-యెరుకను జన్మించినట్టి యీవిశ్వ
మంత = యెరుక వలెనె యేమీ లేదంతా = యెరుకా వుండంగానె
యెరుకా విశ్వములులే వెరుకాకె యిది జూడ యెంతో వింతైతోచె -
యీవిశ్వ మంతా = యెరుకవలెనే-యేమి లేదంటా॥ 139**

భావము : ఈ వృత్త బట్టబయలందు మూలములేకనే తనకై తానే మూలము స్థానము కల్పించుకొని ఆవరణ యుక్తముగా వచ్చిన యెరుక, తనశక్తి సామర్థ్యకల్పిత నామ రూపాత్మిక జగద్భ్రాంతిలో మునిగి వేసారి, నామరూపక్రియారహిత నిరాకరణ పరిపూర్ణపర బయలు ఎట్టిదో యెరుగ వలెనని సంకల్పించి అందుకు అడ్డుగా వున్న తన ఆవరణను విడచి చూడబోతె యెరుకే శూన్యస్థితి నొందినది - యెరుక ఎప్పుడు లేకపోయినదొ, యెరుక నిర్మిత ప్రపంచము లేకపోవడము యెరుక యెరిగినపుడు తాను తన చిత్రములున్నూ యెరుకకె విచిత్రముగా తెలియును.

**61 కం॥ గురుమూర్తి జూపకున్నను-పరిపూర్ణం బెట్లు తనకు ప్రత్యక్షమగున్-
గురుమూర్తి జూపెనేనియు- పరిపూర్ణము తనకులెస్స ప్రత్యక్షమౌరా =
చూస్తునె యెరుక పారిపోవునురా = యెరుకాబోయిన వెనుక
యెవరా ప్రత్యక్షాన్ని - యెరిగిట్టి దట్టి దంచెరిగె వారటుమీద -
ప్రత్యక్షమౌరా=చూస్తునె యెరుక పారిపోవునురా॥ 140**

భావము : గురుశిష్యన్యాయ పద్ధతిగా గురుగురుభోధలచేత పరంపరాను గత అశరీర నిజగురు ధర్మపరమైయున్న పరిపూర్ణ పరబయలు గురుమూర్తి జూపకున్నచో యెంతటి వారికిని యెరుకపడదు- ఉపదేశకాలములో గురుడు త్రివిధ దీక్షల ప్రసాదించి మనోవాక్ కాయముల త్రికరణ శుద్ధి నొనర్చి- గురుమంత్రముల నొసంగి- అటుపై తాను సద్గురునికి చతుర్విదశుశ్రూషలుచేసి పరిశుద్ధాంతః కరుణుడైపొందిన గురుసూచనను సౌంజ్ఞ చేయును లేనిచో శూన్యభావాపత్తి ఏర్పడును- అందుచేత బృహద్వాసిష్ఠములో గురుసూచన చేయగానే కనుక్కొనే వారికి చెప్పమన్నారు- మూలంలేని గుర్తెరిగే శరీరమైయున్నవారికి చెప్పవద్దన్నారు- అనధికారులకు చెప్పవద్దన్నారు=శిష్యుడు గ్రహించగలిగిన తెలివిగలిగి నపుడు తెలియజేయవలెను. అదె గురుకృప-దేశకాలవస్తు మద్రహితమైన అచలపరిపూర్ణము

గురుకృపాకటాక్షవిహీనులకు అపరోక్షమవదు- గురుకృపాకటాక్షపాత్రులకు సూచన మాత్రమున కరతలామలకము ప్రత్యక్షము - అట్టి అపరోక్షజ్ఞానము ఏర్పడగానె యెరుక యొక్క ఆవరణ దృక్కు కోల్పోయి నిరావరణమౌను - దానికే పరిపూర్ణమును చూస్తునె యెరుకె పారిపోవును అన్నారు. యెరుక ఎప్పుడు లేక పోయినదో పరిపూర్ణమున్నదని గాని యెరుక లేదనిగాని అనుట అచ్చట యెవ్వరు వుండరు.

62 కం॥ వినుము నేననుచు యెరిగే తనువందున లేక బయలు-తానిండినదౌ
కనుగొనుమది కనుగొని - యీ తనువును విడనాడు మింతె
తదువేలనోయీ= యీపనికింక గడువేల నోయీ=అనుమానముంటె
నీవరయీము- శివరాములను దీక్షితులు జేసె నచలా గ్రంథము
నంత = తదువేలనోయీ = యీపనికింక గడువేలనోయీ॥ 143

బృహద్వాసిష్ఠము - గురుశిష్య అన్యోన్యదర్శనము

1. క్షరాక్షరోపాది ద్వయదోషరహితమైనది అది యెక్కడవున్నది అదినేను యెలాగుకాను ?
2. అది శరీరము లోపల వున్నదా ? శరీరం బయట వున్నదా ?
3. దానికి ఆత్మకు సంబంధం వున్నదా లేదా ? అని మూడు మాటలు భగవానులు అన్నారు

పరిపూర్ణబోధ

1. శరీరం కాదు విలక్షణమనె యెరుక కాదు- యీ రెంటికంటె అన్యం మూడోది-అదె యిరువైఆరోది
2. అది యీ శరీరమందు లేదు
3. యీ శరీరమున్నది లేక పోయితెసరి - వున్నదానికి యెరుక లేదు మరుపు లేదు - అది నిజగురు సాంప్రదాయం చాత సూచన గావలె- తన ప్రయత్నం సూచనయగు పర్యంతము వుండవలెను.

బోధలక్షణము

ఈ వుత్తబయలుకు ఏమీలేదు - ద్వాదశాక్షరి పరమాత్మ శరీరములో లేదు శరీరం లేదు - రెండో ప్రకారంకాదు - గనుక ఈ వుత్తబట్టబయలు కేమిలేదు.

సాందీపవాక్యము

"ఆత్మైక్య శరీర రహితః । యస్వాత్మా శరీర మితిశృతే"

ఆత్మతో ఏకమైన శరీరంలేదు - ఏద్వైతే ఆత్మగా వున్నదో అదె శరీరమని శృతి.

1. గురువాక్యముచాత -వినేది అడిగేది చెప్పేది పాయను.
2. యీ శరీరమందు లేనిది - అడుగదు-వినదు చెప్పదు.
3. వంచనరహితమైన శిష్యుడు వచ్చి అడిగితె చూతాము
4. మంచివారు యీ శరీరమందు లేక అంతటచలించక వుందురు
5. యీ శరీరమందులేని - స్వరూపాంబర (అచలంబయలు) నిర్గుణం వుందును
11. యీ శరీరమందున్నది లేకపోవుటయే పరమశాంతి
13. యీ శరీరమందున్నదనే భ్రాంతిపాయెను.
25. యీ శరీరమందులేకున్నది మాటే ఆడదు - చూచుటం ఏలాగుండీని-వినక యెవ్వరికి
26. గురువాక్యంచాత యీ శరీరమందున్నది లేకపాయ-లేనిది లేకనెపాయె
107. సాందీపుని వంటి గురువుకావలె-కృష్ణస్వామి వంటి శిష్యుడు దొరికితే ఆ వెర్రితిరుగుతుంది
117. ఇరువై అయిదవవాడు జీవుడున్నా - ఈశ్వరుడే జీవుడు-జీవుడనెక్షేత్రజ్ఞుడే జీవాత్మ-జీవాత్మే అక్షరపరబ్రహ్మం
118. ఈ అక్షర పరబ్రహ్మమును-యీ శరీరమందు యెవ్వరులేకుండా చేతురో వారే అక్షర పరబ్రహ్మము కంటే అతీతులు.
119. వారికి పరబ్రహ్మవున్నదనీ భ్రాంతి యెన్నడు లేదు
122 యీ శరీరం లేదు గనుక - యీ శరీరమందెన్నడు లేదు
123 స్వతఃశిద్ధమైన పరిపూర్ణం యెందులో ప్రవేశిస్తుంది. యెక్కడికీ పోవును-మరల యెక్కడికివస్తుంది.

భావము : శిష్యా వినుము నేననుచు యెరిగే తనువందున బయలులేదు- ఆబయలు దేశకృత కాలకృత వస్తుమద్రహితమై స్వతఃశిద్ధమై సంపూర్ణమై వున్నది. అందు యీ యెరిగే శరీరము ఎన్నడూ లేదు - గురుకృప చేత అది కనుగొనుము అది కనుగొని అనగా ఆవరణ దోషరహితుడవై అనగా లేనెరుక రూపుడవై అనగా నిరావరణ దృక్కునకు సర్వదృక్ చేత అపరోక్షమొనర్చుకొనవలె గాని, అన్యదాసాధ్యము కాదు= అపుడు దృక్కు బయలై త్రిపుటి రహితమౌను. అందుకే లింగదేహము భంగమైతె అంతా పరిపూర్ణమే. వుత్తబట్టబయలే తాను - తానే వుత్త బట్టబయలు అత్యంత విలక్షణమే స్వరూపము=అమృతసార ప్రకరణములో "యీ వుత్తపరిపూర్ణమే నేను -నేనే పరిపూర్ణము - అత్యంత విలక్షణమే స్వరూపము" కనుగొనుమది - కనుగొని అందెన్నడూలేని యీ గుర్తెరిగే శరీరమును విడిచుండుము-తడువేలనోయీ -యీ పనికి ఇంక గడువెందులకు - అనుమానముంటే నీవు శ్రీమద్రామద్గు శివరామదీక్షితులవారి అచలగ్రంధమును జూడుము -అది శిద్ధాంత గ్రంధము - అది అర్థము చేసుకొనలేకపోతె నీ బ్రతుకు వ్యర్థము.

63కం॥ దేహాకారముగానిది - యాహంభావంబు లేనిదఖిల జనులు దా-
సోహం సోహం బనినను మోహము జెందనిది బైలు - మొదలెరుగ
వలెరా = యెరిగిన యెరుక తుదకరుగవలెరా=కోహం కస్త్వంబాని
కూతాలు గూసేటి దేహి దేహములాను తెలియాని యీ బైలు -
మొదలెరుగ వలెరా = యెరిగిన యెరుక తుదకరుగ వలెరా॥ 144

అధమహావాఖ్య స్వప్రకాశప్రకరణము - బృహదాప్యొపిష్టము

భావము : ఈ వుత్తబట్టబయలు నిరాకారం, నిర్గుణం, నిర్వికారం, ఈ వుత్తబట్ట బైలు పిండా కారం - గాడిదాకారం, పందిఆకారం - మనుష్యాకారం- బ్రహ్మాండాకారం కాలేదు- ఈవుత్త బట్టబయలే పుట్టనిచావని పరమాత్మ - నిరంజనుడు పురుషోత్తముడు-అచలంగనుక-పరమాత్మవలన పుట్టని ప్రపంచాన్ని యేమని వ్రాయ - ఈవుత్త బట్ట బయలు మాట్లాడదు- వూరికె వుండదు ఈ వుత్తబట్ట బయలుకు జ్ఞానమున్నా కర్మమున్నా శూన్యమే గనుక భోంచెయ్యటము లేదు- ఖర్మము లేదు- పరిపూర్ణ స్వభావం గనుక.

ఈ వుత్తబట్టబయలు వలన అహంకారముపుట్టలేదు - గనుక ఈ వుత్తబట్టబయలుకు భ్రాంతి యెన్నటికి లేదు - వున్నదానికి వక్క శరీరమైనాలేదు. నాలుగు దేహాలు యెక్కడవున్నావో- వున్నదానికి వికారము లేదు గనుక- జాగ్రస్వప్న సుషుప్తి తూర్యావస్తలు లేవు - వున్నది శరీరా కారము కాదుగనుక - దేహమే లేదు - దేహభిమానియనె ప్రత్యగాత్మలేదు - తైజసుదు లేదు - ప్రాజ్ఞుడులేదు- విశ్వుడు లేదు ఈశ్వరుడు యెక్కడున్నాడు - లేనియీ భ్రాంతులుపోక - వున్నది వున్నట్లు యెరుకపడదు - వున్నదివున్నట్లు గురుకటాక్షంచాత సూచన అయితె - వక్కటైన భ్రాంతివుండదు - నిజగురువుకృప కలిగితె - మనసు నిశ్చయము కుదిరిపోతె - వున్నది వున్నట్టే వున్నది.

శ్లో॥ గురుణావరణ త్యాగః - అనావరణ ముత్తమం ।
పరిపూర్ణం పూర్ణమేవ - పూర్ణాచల సముద్రవత్ ॥

జనుడు సద్గురువువలన - దేహేంద్రియాది సమస్తవృత్తులనూ గలిగి యుండిన - ప్రకృతి పురుషులనెడి శరీరాత్మలను దీసివేయ బడిన వాడై - ఆవర్ణ రహితమైన అచలపరిపూర్ణుడై - చలనము లేని మహాసముద్రము వలె - ఆపరిపూర్ణ స్వరూపుడైన వాడగును.

శ్లో॥ అశరీరం సర్వదాస్తి - శరీర రహితం సదా।
ఇయమేవ సద్యోముక్తి-అన్యథాభ్రమకారణం॥

పుట్టక మునుపు శరీరం ఏమిలేదు- చచ్చిన తరువాత శరీరం యేమిలేదు- కలతో తోచిన శరీరాలు యెరుక వుండంగానె యేమిలేదు - అలాగేమూలం లేని యీగుర్తెరిగే శరీరం యేమిలేదు-యప్పటి అచలమే వున్నది.

భాగవత కృష్ణ ప్రభు మంగళహారతి (జాలమాంబ విరచిత)

1. దేహియనుట కనరాదమ్మ - యీదేహమతండనగాదమ్మా -అహంభావన కంటుసొంటులగు దేహి దేహముల తెరవుబోనియీ ॥ గురు ॥

2. పిండరూపుడనరాదమ్మా - బ్రహ్మాండరూపుడనగాదమ్మా - పిండాండ బ్రహ్మాండ భాండముల నిండియుండి యవిరెండు గానియీ ॥గురు॥

భావము : ఈ వుత్తబట్టబయలు దేహాకారములు కానిది అది చెడి శరీరాకారములుగా మారలేదు, దేహావరణ దోష అహంభావము లేనిది- అఖిలజనులు దాము తారక భావజ్ఞులు అదేనేను అని చైతన్యంవలె ఏకం అనేకం భవతి - అనేకం ఏకంభవతి అనె హంసోహభావ పరులై - సోహం సోహంబనినను మోహము జెందనిది వుత్తబట్టలని మొదట గురుముఖతా ఎరుగవలెను. నేనెవరని - నీవెవరని - నేను నీకు దాసుడనని ఎన్నిమార్గముల కోహం- కస్త్వం - తవదాసోహంబని-సోహం-సోహంబని కూతలు కూసినా - దేహి దేహముల గుర్తెరుగనిది వుత్తబట్టలైన పరిపూర్ణమని గురుముఖతా గుర్తెరుగవలెను-ఆయెరిగిన యెరుక గుర్తు తుదకు లేనిదే అని వుత్తదే అనిలేకుండటే.

64. కం॥ యేపరిపూర్ణము మేనికి లోపల వెలినిండియుండు
లోపము లేకన్- ఆపరిపూర్ణమె జగతికి - లోపల వెలినుండు
దానిలోనే వున్నవిరా = పైరెండెవ్విలేని వెన్నకురా=యీపూర్ణ
బోధచె పై ప్రపంచ శరీర రూపము లెడబాపు - మీపట్లనె
దానిలోనె వున్నవిరా=పైరెండెవ్విలేని వెన్నకురా॥ 146

భావము : పరిపూర్ణ పరబయలు మాత్రమే సర్వత్రా నిండినిబిడీ కృతమై వున్నది. గురు సూచనైనవారికి శరీరములో జూచిన పరిపూర్ణమే కనబడును, శరీరము వెలుపల జూచిన ఆ పరిపూర్ణమే కనబడును - అట్లు శరీరము లోపల వెలుపల పరిపూర్ణమే ఎట్లు కనబడునో అట్లే ప్రపంచము లోపలగాని వెలుపల గాని ఆ పరిపూర్ణమే కనబడును. ఒక దగ్గర వున్నదనిగాని ఒక దగ్గర లేదని గాని అనే లోటులేక, అంతాతానుగానె నిలుచును. నరపశుపక్షి క్రిమికీటకాదులు స్థావర జంగమములు అందులోనె కనబడుచుండును- ఈ శరీర జగత్తులు రెండును అందులో లేకనే వున్నటుల తోపించుచున్నది - కనుక నేను నీకు తెలిపిన అచల పరిపూర్ణబోధచేత పైశరీర జగత్తులు లేకుండా జేసుకొని, నిరుపాధికమైన పరిపూర్ణ పరబయలును ఎప్పుడు మరవకుండుమని భావము.

ఎండమావులందు జలము కనబడుచున్నను ఆజలము లేనిదె అగును. అద్దమందు ముఖము కనబడుచున్ననూ ఆముఖము అందులేనిదే అగుచున్నది. అట్లే పరిపూర్ణ మందు ఎరుక జగత్తులు కనబడుచున్ననూ విచారించిన వారికి లేనివే అగుచున్నవి.

65 కం॥ సత్యమగు బట్టబయలు - నసత్యంబగు యెరుక నెరిగి సద్గురు
కృపచే - సత్యముగాదని యెరుకను సత్యముగా నమ్మియుంటే
చాలుచాలన్నా = వానితోటి సాటెవ్వరెన్నా = నిత్యానిత్యములానె
నిర్నాయమెరుగాక - నిత్యాద్వైయుండేటి నిజబోధ గలిగితె - చాలు
చాలన్నా=వానితోటి సాటెవ్వరెన్నా॥ 149

భావము : సద్గురుమూర్తి కృపచే సత్యమైనది బట్టబయలు అని అసత్యమైనది యెరుకని యెరిగి- యెరుకచేతయెరుగబడిన సమస్తము యెరుకతో పాటు సత్యము గాదని నిర్ణయము నీకు కుదిరినట్లైన - లేనెరుకను లేనట్లుగా - ఉన్నబట్టబయలును. వున్నట్లుగా గ్రహించగలిగితే - ఎరుకతో ఏర్పడిన దేహిదేహములు సత్యముగావనియు, - పరిపూర్ణమొక్కటే సత్యమనె నిశ్చయము నీలో నీకు కుదిరియుంటే - నీతో సమానమైన వాడు యీలోకములో యెవ్వరు వుండరని భావము - నిత్యాఅనిత్యముల నిర్ణయము నిజగురువు నిజబోధ పద్ధతిని నిర్ణయించుకొని- ఇదిఔను ఇదికాదనె నిర్ణయములు చేయక బోధదృఢీకరణ పద్ధతిలో మెలగుచుంటివేని అంతేచాలును.

మహాద్వైత కందార్థము :కం॥ అది వున్నది యిదిలేదని యెరుగుచు నుంటేను
నీవు యెరుకై యుందువ్-యెరుకను విడుచుట కివిరెండెరుగక
యుంటేను చాలు - యెరుకుండదన్నా=

66 కం॥ అన్నము శుక్లంబగు - రసమున్నతిగారక్తమగును- నొకచో
రెండున్ పన్నుగ గలసిన మేనని యెన్నబడున్- యెరుకగల్గి ఇదె
మాయ సుమ్మీ=మూలము లేనిదిదె నీవు నమ్మి = యున్నావు
పరిపూర్ణమున్నదిగని - లేనిదెన్నడు లేదని యెరిగితె చాలు -
గుర్తదెమాయసుమ్మీ = మూలములేనిదిదెనీవు నమ్మీ ॥152

భావము : నీరాంశము సృక్ అనగా నీటి రసవస్తు రక్తము అదే శోణితము ఓషధసారము అనగా అన్నముయొక్క సారము శుక్లము - ఆరెంటి యొక్క కూడికయే అనగా స్త్రీ పురుషులు సంగమమైనపుడు పురుషునియందు అన్నరసము రేతస్సుగాను స్త్రీ యందు రసము రక్తముగానై సృష్టి కాలమున ముట్టురక్తముగా మారి గర్భమందు పిండరూపమున ఏర్పడి తనువింద్రియములుతో జనించుచున్నది.

భావము : అన్నము-నీరు మానవునికి ఆకలిదప్పుల ఆర్తి దీర్చుచు శరీరములో అది క్రమముగా మాంస రక్తములుగాను అటుపై శుక్ల షోణితములుగాను మార్పు జెంది పిండోత్పత్తికి కారణరూపమై- ఆత్మసత్తాంశమున మనస్సు వికాసవంతమై చలనమునొంది సంకల్పరూపముజెంది - వాయు సత్తాంశమున ప్రాణము చలనము నొంది యీరెండేకమైనపుడు యెరుకగల్గి నేనని అహం కలిగి - స్త్రీ పురుష శరీరములు అనగా స్థూల దేహములు చేరికలో మనః ప్రాణరూపమైన సూక్ష్మ శరీరము వికాసమునొంది కారణ రూపమైన శుక్లషోణితముల కలయికచే తనువులేర్పడుచున్నవి- ఇది పరమాత్ముని యందలి మాయ యొక్క కార్యరూపము- దీనికి పరమాత్ముడే మహాకారణుడు-వీర్యమును పరీక్షించగా అందుతనువు ఇంద్రియములు ఏమీ తోచవు - అదిగర్భమందు ప్రవేశించగా - గర్భగోళములోని ముట్టురక్తము రజస్సుదానికి ఆవరణగానై - రెండేకమైనపుడు నేనని అహందోచెనుగాని -అది పుట్టినది కాదు - ఈ శరీరములు కర్మ ఫలముల నెన్నో వాటి ఫలములు పాపము పుణ్యము-చచ్చుట పుట్టుటల ననుభవించునది శరీరత్రయము- దీనికి దృష్టాంతము పగలు సూర్యుడు, రాత్రి దీపము ప్రకాశములలో తమతమకార్యములు తామే చేసుకొందురుగదా ! ఈ పనుల చేసుకొమ్మని సూర్యుడు దీపము ఆదేశించలేదుగదా ! తమకై తమ పనులు తామే ఎట్లు చేసుకొందురో- వాటి అనుభవములు రాకడపోకడలు మీకేగాని -సూర్యుడు దీపములు సాక్షి మాత్రులైయుందు రెట్లో ఆత్మఅట్టిదె అని దెలియవలెను- అచలపరిపూర్ణబోధగురువుల జేరి - పరిపూర్ణమును వుండజూచి- అందు భ్రమకుమూలమైన యెరుక లేకనెతోచినదని యెరిగి దానియందలి భ్రాంతి విడచుండుమని భావము.

67 కం॥ పెనుమాయనుజూడుము- యిదెజనకుని జఠరంబు వలన
జననీగర్భంబునజొచ్చి - మారురూపమున జనియించును
నవయవములు - జనితామై భువినీ = వినుకను తిను మూర్కొను
వచ్చును చనీ = దినదినమభివృద్ధ్యా దీనిచే బయలునుగని
యామాయలమల్లికథ మాయించుము పోని-జనితామైభువినీ=
వినుకనుతిను మూర్కొనవచ్చును ॥155

భావము : పెనుమాయ అనగా మూలమాయయనెడు సృష్ఠికిమూలకారణమైన పదార్థము అన్నరససారమురేతస్సు జనకుని జఠరమునందు భీజరూపము వహించి సృష్ఠి కామనలో తల్లిగర్భగోళములో నిరజస్సుతో చేరికయై రూపనామక్రియలతో వికాసము జెంది పిండరూపమై జననమగుచుండును. అటుపై వినుకను తిను మూర్కొనును దినదిన అభివృద్ధి నొందు దీనిచే, సద్గురు కరుణచే బట్టబయలు నెరిగి రాకపోకలు గన దీని రాపాటంబుల బాపుకొనవలేను.

పెనుమాయ విచారణ దాని నిరూపణ గురుముఖతా విచారించవలె- వుపాదియందుండి చలిస్తున్నదానికి సుఖదుఃఖాది ద్వంద్వములు కలిగి వుంటుంది. విశ్వాండమందు చంద్రస్థానమున నిలిచిచలనము కలిగిన దానికి పైద్వంద్వ లక్షణములు లేవు- అలాగే శరీరోపాది యందుండి జాగ్రస్వప్నములలో సుఖదుః ఖాది ద్వంద్వములు అనుభవిస్తూన్నదానికే సుషుప్తిలో అట్టి అనుభవము లేక వుంటుంది. గాఢా సుషుప్తిలో జనన మరణములు లేవు- అట్టి నిద్రనుండి దాటితె ద్వంద్వములు అలముకొంటుంది. కనుక గురువాక్యరీత్యా గురుముఖతావిచారిస్తె నీవు అదిగాక అదె అయివుంటావు.

సృష్ఠివిధానములో గురుధర్మపద్ధతిని విచారిస్తె త్రిలోకములు త్రిమూర్తులకు వాచ్యార్థము వేరు అనుభవరీత్యావిచారిస్తె లక్ష్యార్థము వేరు. ఇప్పటికి విజ్ఞాన దృష్ఠికి ఆ లోకములు లోకేశులు తేలలేదు- అవి నీయందెవున్నవి ఎట్లనగా.

1. **స్థూలదేహము- జాగ్రత్తలోకము - బ్రహ్మ- సృష్ఠికర్త**
2. **సూక్ష్మదేహము- స్వప్నలోకము - విష్ణు- పోషణ**
3. **కారణదేహము - సుప్తిలోకము - రుద్రుడు - లయము**

అనుభవరీతిగా విచారిస్తె ఏ తల్లి వద్దకు బ్రహ్మవచ్చి సృష్ఠిచేయడం లేదు- విష్ణువు పోషణచేయడము లేదు- రుద్రుడువచ్చి చంపడములేదు - దీనికె పెనుమాయను జూడుము ఇదె జనకుని జఠరంబునజొచ్చి అనగా స్త్రీ పురుషుల యందు భ్రమకలిగించి సృష్ఠికార్యోన్ముఖులను చేయుట బ్రహ్మసృష్ఠిరచన - స్థితి మాట కొస్తె తల్లియందు అన్నరసముద్వారా పిండవృద్ధి చెందడమే విష్ణువు పోషించుట, లయము మాటకొస్తె రుద్రుడు వచ్చిఎవరిని చంపడములేదు- ఎవరికి వారి స్వయంకృతముగా విషముత్రాగో, ఉరివేసుకొనో, రోగముచేతనో, చంపుకొనో, చావడము జరుగుతుంది. ఇది అనుభవ నీయము-కైలాసము నుండి రుద్రుడు వచ్చి ఎవరిని సంహరించడము లేదు.

అటవెలది= తల్లి దండ్రులటంచు తత్వంబుతెలియక యోని లింగమునను ఉద్భవించి -
విష్ణువరయతల్లి వెలయరుద్రుడుతండ్రి విశ్వదాభిరామవినురావేమా ॥

ప్రకృతి యనగా నానావిచిత్రజగనిర్మాణ సామర్థ్యక బుద్ధిరూపబ్రహ్మశక్తి రేవప్రకృతి ! ఏదిజగుత్తును సృష్టించుచుండునో అదె మనస్సనెదు ప్రకృతి. దేహమే ప్రకృతి - అందుండు పురుషుడు ప్రత్యగాత్మేశివుడు కాబట్టి వీరలే తల్లిదండ్రులు **"మయ్యేవ సకలంజాతం మయిసర్వం ప్రతిష్ఠితం మయిసర్వంలయంయాతి తద్బ్రహ్మాద్వయం**=యావత్తును సుషుప్తియను యోనిలోనుండి పుట్టుచుండును. అట్టి విష్ణుమాయె తల్లి స్వరూపము- అనిద్రావస్థయందు ఈశ్వర రూపమగు ఆత్మయే తండ్రీ. అదే బీజము హృదయగ్రంథి - సంవిత్తు - ఆముడి విడవలె.

అ॥ మైలమైలయటంచు మరినీటమునిగెదరు - మైలలోనె తనువు మహిని బుట్టె-
మైలనిలుచుచోటు మనుజుని పుట్టుగ- విశ్వదాభిరామ వినురవేమా॥

68 కం॥ పెట్టియలోపలి గారడి చెట్టుపైయిన్ గానవచ్చి చెట్టున జూడన్ -
గట్టుపయి దోచు - నిదికనకట్టు సుమీ-దీనివలెనే గనుపించు
నెరుకా = అంతలొయెచట గనుపించదెరుకా=దిట్టామౌ బోధాచేపట్టీ
యెరుకను తిరిగిపుట్టాకుండగ-దానిపుట్టీముంచుము లేందె -
గనిపించు నెరుకా=అంతలొ ఎచట గనిపించ దెరుకా॥ 156

భావము : గారడివాడు తనగారడి విద్యతో జనుల ముగ్ధులజేయును - ఎట్లనగా మొదలు ఖాళీ పెట్టెను అందరికి జొపును- అటుతరువాత ఆ బుట్టపై గడ్డకప్పిగారడి చేయును- ఖాళీబుట్టలో కదిలిక కనపరచును- అపుడు అందరిదృష్టి బుట్ట అను పెట్టెలో వుండును. అటుపైన చెట్టుపై నున్నట్లుగా తోపింపజేయును- తిరిగి అంత్యమున గట్టుపై చూపించును=చివరకు తనదగ్గర యున్న పెట్టెలో పిల్లవానిని తిరిగి కనజేయును- ఇది కనికట్టు విద్య-అటులనే యీ యెరుకబొమ్మ మొదట తల్లి గర్భములో కనపడును- తిరిగి శరీరమను చెట్టు యందు కనబడును- అటు తరువాత శ్మశానమను మరణ గట్టు పై కనబడును- అటులనే సాధకునకు యీ యెరుక నాసికమను పెట్టెలో శ్వాసరూపము గాకనపడును-తరువాత భ్రూమధ్యమను చెట్టుమీద, కళారూపముగా కనబడుచుండును. అటుతరువాత నిర్వికల్ప సమాధి

యనుగట్టుపైన యేవికల్పములు లేనిదిగా కనబడుచుండును. అట్టి యెరుక ఒకేదశలో వుండక తిరిగి వ్యవహార దశకు వచ్చును. అట్టి నిలకడ లేని గారడి మాయను పరిపూర్ణ సద్గురువులు చూచి ఆశ్చర్యపడరు.

69. కం॥ **నేననిబ్రహ్మాలోపల లేనిదె సంభవము నొంది, లీల తనకు**
మేనుజగములై వెలశెను- నేనది మృగ జలమురీతి
నిజమూగాదనుచు=లోకులనేటి - గజిబిజి వినుచూ=మానాసమున
వారిమాటకామోదించి - దానికి బోధాకు తగునంచు వినజేస్తి
నిజము గాదనుచూ = లోకులనెటి గజిబిజివినుచూ॥157

నేననని బ్రహ్మాలోపల లేనిదె సంభవము నొంది లీల - అనగా

1. **సృష్టి కర్తయగు ఈశ్వరుడు శాశ్వతుడని-దృష్టి కర్తయగు జీవుడు అశాశ్వతుడని ద్వైతులు అందురు.**

2. **జీవేశ్వరులు స్వరూపసాయుజ్యులు గావున వీరలశాశ్వతులని - ఇందుండె బ్రహ్మము శాశ్వతుడని అద్వైతులందురు**

3. **సృష్టికర్తయగు ఈశ్వరుడశాశ్వతుడని, ఇందుండె జీవుడు వుపాది యగుటవలన - అహం నేను అనె వృత్తి గలవాడెయెను- ఈజీవ అహంసర్వదా బ్రహ్మోను సంధానము గలవాడై - నేను నీశరణు జొచ్చిన వాడ అనె నిశ్చయముగా నుండుటే ముక్తి అని విశిష్టాద్వైతులు అందురు.**

భావము : ఈ విధముగా మతమతాంతరులు - యెవరికి దోచినటుల వారలు భిన్నభిన్నదోరనులు చెప్పుకొనె గజిబిజి మాటలు విని వారి మాటలకు ఆమోదము అయ్యేటట్టులే-అచలపరిపూర్ణము లేకనే తోచిన జీవేశ్వరులు జగదోపాదులే - నేను మేను జగములై కనుపట్టుచూ - మృగజలముల వలెనే లేకుండా పోవునని యీచెప్పెబోధకు, వారలువల్లించె మాటలకు తగినట్టిది సుమీ అనిశిష్యునకు గురువుగారు తెలిపిరి.

9. గురుమంత్రప్రతాపము

70కం॥ యెరుగననేటిది యెరుకే- యెరుగుదునని తనను పరుల
నెరిగేదెరికే-యెరుగ నెరుంగుదు నను దాన్నెరుగుచు నుండేటిదెరుకే-
నిరుపామ బుద్ధీ=నీ వెరుగిది నిగమ ప్రసిద్ధీ = గురుమంత్ర
మనియేటి గృద్దాలి తోటి - యీ యెరుకా కూకుదు వేరు - నెరిగి
త్రవ్వితె చాలు నిరుపామబుద్ధీ=నీవెరుగిది నిగమ ప్రసిద్ధీ ॥161=

భావము : ఓ!బుద్ధిశాలియైన శిష్యుడా ! పంచతన్మాత్ర స్వరూప స్వభావములు కొంచమైనను లేనిది అచల పరిపూర్ణ పరబయలు కనుక ఎరుకనేను యెరుగ లేనని చెప్పుకొనును- పిండ బ్రహ్మాండముల అవిద్యా మాయావరణములలో యున్న ప్రత్యక్షపూర్ణము జీవేశ్వర స్వరూపమైన తనస్వరూపమైనదే గనుక తనను పరులను నేను యెరుగుదునని చెప్పును. అట్లు యెరుగుదును యెరుగను అని చెప్పుదానిని యెరుగునది యెరుకయేనని తెలుసుకొనుము- అట్టి యెరుకను వేద ఉపనిషత్తులయందు మిక్కిలి ప్రసిద్ధమైనదిగా నిర్ణయించినారు- ఎట్లనగా మహావాక్యముల నిర్ణయానుసారము శ్రవణాదులు యెునర్చి వార్తీకనిర్ణయానుసారము శ్రవణాదుల నిరసించగా సర్వం బ్రహ్మమేయని నిర్ణయమైనది.

గురుమంత్రమని యేటి గృద్దాలితోటి అచలపరిపూర్ణ పరబయలందు ఈ గుర్తెరిగే శరీరమునకు మూలము లేదని, నిలిచేందును స్థానములేదని గుర్తెరిగి "మూలము లేని యీగుర్తెరిగే శరీరము యేమిలేదని" సద్గురువు ద్వారా తెలుసుకొని కర్తృత్వరహిత కర్మాచరణ పరుడై యుండిన యెరుక తనంతట తాను లేక పోవును.

71 కం॥ యెరుకే చదువులజేసును- యెరుకేవిను చదువు నెరుక నెరుకే
తిరుమంచెరిగించును శంకించును - యెరుకే కొనకేమి లేకయేగునో
యన్నా = బయలే చదువు యెరుగాదోయన్నా = యెరుకేయెన్నటికైన
పరిపూర్ణ మున్నాదం చెరిగీ - తాలేనాని యెరిగితె నిలువాక
యేగునోయన్నా=బయలె చదువు యెరుగాదోయన్నా ॥ 162

భావము : పరబ్రహ్మ స్వరూపమైన యెరుకే అన్ని భాషల చేత అన్ని చదువులుచేసుకొన్నది= తిరిగి వినేది చదువుకోనేది యెరుకే- యెరుక నెరుకే స్థిరమైనదిగా తెలియజేయును- ఒకప్పుడు నిజమేనా స్థిరమా అని శంకించును- అట్టి యెరుకే కొనకు లేకుండాబోవును=ఇందు విషేషార్ధము ఎట్లనగా పరమాత్మస్వరూపమైన యెరుకే అంతఃకరణాదిష్ఠాన చైతన్య రూపమైన ప్రత్యగాత్మ రూపమున మనస్సుద్వారా సంకల్పించి, బుద్ధిద్వారా నిశ్చయించి చిత్తరూపమున చింతించి, అహం రూపమున వాగీంద్రయము ద్వారా వచించి, శ్రవణేంద్రియముల ద్వారాగాని వినికిడిచేసి, నేత్రేంద్రియము ద్వారాగా రూపగ్రహణచేసి, కర్మేంద్రియముల ద్వారాగా కర్మకలాపములా చరించేది యెరుకే- శంకించి వూనకుండేది యెరుకే- అట్టి యెరుక కొనకు యేమి లేకుండా మటుమాయమౌను - బయలుకు ఇట్టి విషయములు ఏమిలేక యుండును- యెరుక యెన్నటికైనా పరిపూర్ణమున్నది గని అందుతనకు స్థానము స్థిరత్వము లేదని తెలియునో నాడు తానేలేకుండ బోవును.

72 కం॥ చూపులలో గలవస్తువు- చూపులగను వస్తువులును చూపులు
గూడన్- తేపకు యెరుకని తెలియుము- చూపులు లేనట్టిబయలు
చూచేదింకేమీ =యెరుకెలేదు తోచేదింకేమీ = దీపాము వలె
కనుపాపాలోకల వస్తువె- పరమాత్మాని చూపీతే యెరుకాయ-
చూచెదింకేమీ = యెరుకెలేదు తోచెదింకేమీ॥ 163

భావము : చూపులకు కనపడు వస్తువులను దృశ్యమనియు, చూపులుగను కంటిని దృక్‌అనియు, చూపులద్వారా కను కంటిలోని ప్రకాశమునకు ద్రష్ఠ అనియు - మూటి చేరికైన దానికే యెరుకని పేరు- పై త్రిపుటిరహితమైనది పరిపూర్ణము, అందుదృశ్యమును జూచె దృక్ అనె నేత్రము లేదు.

ఆనేత్రమును ప్రకాశింపజేసెడి ద్రష్ఠయు లేనందున, ఆపరబయలు దేనిని చూచుటలేదు -చూచేదంతా యెరుక లక్షణమే - కనుక ఆయెరుకయే కన్నులయందు కళారూపముగా వుండి సమస్తమును చూస్తువున్నందువలన ఆకళను ఆపోజ్యోతియని, పరమాత్మయని, దానినే కన్నులయందు జూపి అదే నీ యాత్మరూపమని చెప్పుదురు- అదియెరుకే అని యెరిగి దానియందు భ్రాంతి నుంచకుమని భావము

73 కం॥ ఎరుకే కోశములైదెరు - గెరుకే భూతముల నెరుగు

నెరుగును సర్వం బెరుకే యెరుక నెరుంగును- యెరుకను గుర్తెరుగ

వేరె యెరుకా వున్నాదా=వున్నదంటే నరకామెకాదా=నిరతాము

గురుసేవ పరతంత్రులగుచు - తత్కరుణాకు పాత్రూలై - యెరుక

మాలిన వారి కెరుకావున్నాదా=వున్నదంటెనరకామెకాదా॥ 165

యెరుకే పంచకోశములై - ఆకోశముల ద్వారా పంచభూత తత్త్వముల నెరుంగును- సర్వము నెరుగును- తిరిగి ఇన్నిటినెరిగిన యెరుకను గుర్తెరుగునదియు యెరుకే - యెరుకను గుర్తెరుగుటకు మరియొకటి లేదు- అట్లు వున్నదనిన అదికల్ల వాక్యమే - స్థూల శరీరమందు కేంద్ర స్తానమైన శిరః స్థానమందు బ్రహ్మరంధ్రములో కోశములనె ఒరలు ఐదువున్నవి- వాటి వివరము ఎట్లనగా -పృధివినుండి

1. అన్నరసము చేత ఏర్పడినది శరీరము - అన్నమునకు అలవాలమైనది శరీరము స్థానమునోరు- ఇదె అన్నమయకోశము- శరీరపతనానంతరము స్వస్థానమైన పృధివిని చేరును.

2. కర్మేంద్రియములు, కర్మేంద్రియములకు చలనత్వమిచ్చే ప్రాణేంద్రియములు వీటి సత్తా మూలము ఉచ్ఛ్వాస నిశ్వాసలకు స్థానము నాసికము - ఇదే ప్రాణమయకోశము - శరీరపతనానంతరము ప్రాణము దాని మూలమునగు వాయుభూతములో చేరిపోవును.

3. జ్ఞానేంద్రియములందు మనసుచేరి సంకల్ప వికల్పములు కలిగించు చుండును. దానికి కారణము కంఠస్థానమందుండు నృపజిహ్వా అదే మనోమయకోశము. శరీర పతనముతో మనస్సు దానిమూల మగు వాయుభూతములో తన ఉనికి కోల్పోవును.

4. జ్ఞానేంద్రియములు ఆయాస్థానములందుండు విషయములను బుద్ధి ద్వారా నిశ్చయించును- వాటిని వినుటకుస్థానము చెవులు కావున అదే విజ్ఞానమయ కోశము.

5. ప్రకృతిలో మనస్సు లీనమగుట అనగా మనసు ప్రకృతి - ప్రకృతి పరికరముల నొక్కొక్కదానిని చలింపజేసి హెచ్చుతగ్గులు జేయును- ఆ ప్రకృతిలో నొక భాగము మనస్సు అగుటవలన ప్రకృతిని చలింపజేయు కారణము చేత - సమమైవున్నది

వున్నట్లు చూచుటకు స్థానము నేత్రము - అదియే ఆనందమయ కోశము. శరీర పతనానంతరము నేత్రేంద్రియము దానివునికి కోల్పోయి అగ్ని భూతములో చేరును. ఈ విధముగా పంచకోశముల స్థాన స్వరూప స్వభావ స్వలక్షణములు వున్నది వున్నట్లు తెలియుటే వస్తు నిశ్చయజ్ఞానము.

వీటి అన్నీటికి పైనున్నదె హిరణ్మయ కోశము (ఆత్మ) గుర్తెరిగే శరీరం. ఇన్నిటిని యెరిగి విమర్శించేది యెరుక- అట్టి యెరుకను యెరుగుటయింకొక యెరుక లేదు- ఆయెరుకె పరమాత్మ అఖండపు యెరుక అని నిరతము గురుసేవకు అంకితమై యెరుకభ్రాంతి విడిచినవాడే గురుపుత్రుడు.

74 కం॥ గురుమంత్రముచే నిలువని - యెరుకను పరిపూర్ణ మనుచు నెరిగి
నిరతమున్ -యెరుకైయుండినవారల తెరువిక నీకేల వట్టి
దీజోలిమానూ=యెరుకలేని-యాజోలి బూనూ=గురునీచె
పరిపూర్ణమరసి- యీ తెలసీన యెరుక నెన్నటీకీ నీవెరుగాకు
మిదివట్టిదీ జోలిమానూ = యెరుకలేని యాజోలిబూనూ॥ 166

భావము : గురుమంత్రము దగ్గర నిలువకుండా బోవు యెరుకను కొందరు గురువులు స్థిరమని, పరిపూర్ణమని, అచలమని, బయలని చెప్పుదురు- అట్లువారు వారిగురువులవద్దే యేబోధను తెలుసుకొన్నారో ఆబోధనె శిష్యులకు బోధింతురు. అట్టి బోధలకు నీవు చెవియొగ్గకుము వారిచెంత చేరకుము - అచలగురువుల వలన పరిపూర్ణమన యెట్టిదొ, యెరుకన యెట్టిదో సంశయరహితముగ తెలుసుకొని, లేనెరుకను లేకుండా చేసుకొని ఆపైన యెరుకజోలిలేక యెరుకనెన్నటికి దగ్గరగా రానివ్వకుండ వుండవలెను=ఇక్కడ యెరుక జోలిమాను విధానము పరిపూర్ణ పరబయలును బూను విధానము సద్గురువుల ద్వారాగా గుర్తెరిగి అశరీర వర్తనుడై, కర్తృత్వరహిత కర్మాచరణపరుడై మెలగుట రహస్యము.

75 కం॥ లేనికలదోచినప్పుడు లేనివిచిత్రంబులన్ని లేకనె తోచున్-
లేనికలమేలుకొన్నను-లేని విచిత్రములు తాను లేకా పోవుగదా=
అనుమానము లేదిందువినరా=లేనెరుక యీరీతిగానె బయలును
జూస్తె తాను తన చిత్రములు పూనెందునిలచుండ లేకా పోవుగదా =
అనుమానాములేదిందువినరా॥ 167

భావము : లేనికలదోచినప్పుడు లేనివిచిత్రంబులన్ని లేకనే తోచును. లేనికలమేలుకొన్నను లేనికలలో తోచిన లేని విచిత్రములున్నూ తాను ఆకలతోపాటు లేకపోవుట సహజమేగదా ! అన్నపుడు కలలో నేదాచిన ధనము మేలుకొని వెదుకులాడితె లేదుగదా. అలాగే నాకుండబడిన బాల్య యౌవన వృద్ధాప్యములలో బాల్యములోనేనేవున్నా అపుడునా శరీరము అందుకు తగినట్లుగా వున్నది మరిఇప్పుడు యౌవ్వనములో నేనేవున్నా, దానికి దగినట్లు శరీరము బలయుతముగావున్నది. వృద్ధాప్యములో నేనేవున్నా, మరి అప్పటి బాల్యశరీరమునకు ఇప్పటి శరీరమునకు తేడావున్నది. యౌనవ శరీరమునందలి బలము పటుత్వమునకు - వృద్ధశరీరమునకు తేడావుంది. ఇందు మూడుకాలాల మూడు శరీరములలో వున్నదినేనే- నాలో తేడా లేదు- అందువలన నేను సమిష్ఠి రూపుడను- నాశరీరముమార్పులు చెందుచున్నా, నేను మాత్రం మార్పులులేక ఏకస్థితి పరుడనై వుంటున్నాను - అట్టి నేను శరీరము నందు మాత్రము అనగా ఆవరణమునందు మాత్రము నేనే తెలియబడుచున్నాను- ఆవరణను విడిస్తె నాకు వునికి లేదు- అందువలన నేను వ్యష్ఠి సమిష్ఠి రూపముగా శరీరాత్మలుగా నేను మేనులుగా ప్రకృతి పురుషులుగా వ్యవహరించి నిజమగు బయలును దర్శించి నిల్వకపోయెను.

76. కం॥ మరణ సుషుప్తులజెందిన పురుషుడు- మేల్కొనినవాడు
భువితదితరుడౌ-పురుషుడు కలగనువాడని యెరిగుందుము-
మొదటియత దెరుగాడీరెంట్నీ = రెండోపురుష దెరుగూ నీరెంట్నీ=
యిరువురొక్కటె సుమ్మీ తిరిగి పుడుదురు వీరె - గురునీచే మేల్కొంటె
తిరిగీ పుట్టనే పుట్ట - దెరుగాడీరెంట్నీ= రెండో పురుషుదెరుగూనీ
రెంట్నీ ॥ 168

భావము : మరణము సుషుప్తి జెందుపురుషుడు క్షరపురుషుడు-ఇతడు యెల్లప్పుడు మేల్కొయుందుండు అభిలాశగలవాడు- ఇతడు ప్రతిదినము సుషుప్తిని పొందుచుండును- తిరిగి ఒకప్పుడు మరణము చెందుచుండును- ఈ భూమికి అతీతముగా వుండు పురుషుడు పరమాత్మ - ఇతడు ఎల్లప్పుడు కలగను చుండును. ఎన్నిజీవులు సుషుప్తిలో వున్నవో ఎన్ని జీవులు మరణములో వున్నవో అతడు తెల్సుకొనుచుండును- మొదటి పురుషుడగు క్షరపురుషుడు నేను సుషుప్తిలో

వున్నాననిగాని మరణమందున్నాననిగాని, తెలుసుకొనలేదు - రెండవ పురుషుడగు అక్షరపురుషుడే ఈ సుషుప్తి మరణములలో వున్న జీవులను తెలుసుకొని సుషుప్తిలోవున్న జీవులను మెలుకువకు తెచ్చును- మరణము లోవున్న జీవులకు క్రొత్త శరీరముల నిచ్చి జన్మకు తెచ్చుచుండును ఈ పురుషుడు కల పురుషుడు.

ఈ జీవోపాదులలో మొదటి క్షరపురుషుడు రెండవ పురుషుడైన అక్షరపురుష పరమాత్మను తెలుసుకొనుటకు త్రికరణ శుద్ధి వహించి తారక సాంఖ్య అమనస్కములచే రెండవ పురుషుని యందు కలియుటకు ప్రయత్నించి సిద్ధిపొంది ఆపరమాత్మని యందు కలియుచున్నాడు- కనుక ఇద్దరు పురుషులు జన్మలు పొందువారే-వారు గురుమూర్తిని చేరి అచల పరిపూర్ణ పరబయలును దర్శించిన మృషయై తిరిగిపుట్టరు.

77.కం॥ నినునను నీవు కలగాంతువు- నినునను కలలోనగాంతునే-నొక
వేళ్లన్- నినునను నీవు, నేననునివు గనుగొనగా గలమె-మేలు కనినా
మీదటనూ=గురుబోధట్ల వినినా మీదటనూ=మునుపుగలిగిన యెరుక
మొదటికే నిలువాదు - నిను నన్ను నేనన్ను నినునీ వెరుగుట మెట్లు-
కనినామీదటనూ= గురుబోధట్ల వినినామీదటనూ ॥ 171

భావము : నిను నను నీవు నీకలలో చూచెదవు- అట్లే నిను నను నాకలలో నేజూచెదను- ఆకలనుండి మెలుకువ చెందిన తరువాత నినునను నీవు గాని, నను నిను నేనుగాని చూడలేముగాదా! సద్గురు బోధ అట్లా వినిన మీదట మునుపు గలిగి యుండినను యెరుకకు ఈ వుత్తబయలు తప్ప మూలంలేని యీ గుర్తెరిగే శరీరము ఏమీ లేదని ధృడమాయెనా - యెరుక వుండి లేనిదౌను- అపుడు నిన్ను నన్నునేను గాని - నన్ను నిన్ను నీవు గాని తెలుసుకొనలేమని భావము.

78 కం॥ నిను నీవు నన్ను నేనును - నను నీవు నేనిన్ను యెరిగినదె కల-
యిది తాతననెరుగని దానినిగని - తనకలిమి మృషనుచుదెలసి
తానేగెనేనీ = అది మేల్కు - వలి దాన్నెవ్వాదెరిగీనీ= నినునీవునే నిన్ను-
బోధ వినిపించు వినుమాని - యనుటా కిద్దరికిపుడు - మునుపున్న
యెరుకేది - తానేగెనేనీ=అది మేల్కు - వలిదాన్నె వ్వదెరిగీనీ॥ 172

భావము : నిన్ను నీవు నన్ను నేను - నన్ను నీవు నేనిన్నునూ తెలుసుకొన్నదే యెరుకేకల - అట్టి యెరుకకు తనను తానెరుగని అచల పరిపూర్ణ పరబయలు దర్శనమాయెనా- తనువున్నాననే నిర్ణయము మృషయని తెలిసి తాలేకుండటమే మేల్కొ-ఇక వున్న పరిపూర్ణ పరబయలు నెవ్వరెరుగురుదురు- అచలపరిపూర్ణ మందు నన్ను నీవు వినుపించుమనుటకు - నేనిన్ను వినుమనుటకుమును వున్న యెరుక లేకుండును.

79. కం॥ మరుపు సుషుప్తియు మూర్ఛయు మరణంబు సమాధి యనుచు -
మానవులెరుకన్ దొరిగిన నొరుని శరీరము నెరిగెదరా - నరుడు
మేను నెరుగాడో యన్నా = తననైనతా నెరుగాడోయన్నా = యెరుగా
కుండితెయేమి తిరిగి పుట్టుచనుండు- తిరిగి పుట్టదు వాడె-గురు
బోధ గలిగీతె యెరుగడో యన్నా=తననైన తానెరుగాడోయన్నా ॥176

భావము : మరుపు సుషుప్తి మూర్ఛయు మరణము సమాధియను అవస్తలలో మోక్షము కలుగునని, అందు యెరుకతో పాటు ఒరుగుదురు- అపుడు జగత్‌నుగాని ఇతరుల శరీరములగాని తన నైనా తానెరుగకుండను- యెరుగకుండినను తిరిగి ఆయవస్తలనుండి జాగ్రత్త జెందుదురు- తిరిగి యెరుక కలిగి పుట్టుచుందురు- అచలపరిపూర్ణ బోధగురుని కృపచే పరబయలు సూచన యెరిగితే మూలంలేని యీ గుర్తెరిగే శరీరమేమి లేదని తెలిసి యెరుక భ్రాంతి నిడిచి తిరిగి పుట్టకుండును.

80.కం॥ మరుపు సుషుప్తి మరణముల్ పరిపూర్ణంబునకుసాటిపరచి-యెరుక
కున్ మరియాది మేల్కొపుట్టువు- నిరుదెరగుల నెరిగి - యెరుక
నెగరా జిమ్మోయీ=ఆపై నుండె దెరిగె దెట్లోయీ= గురుమంత్రమిదె
సుమ్మీ - మరువాక యేప్రొద్దు - స్మరణ జేసితివేని తిరిగిపుట్టవు-
నీవిట్లెగర జిమ్మోయీ=ఆపై నుండె దెరిగెదెట్లోయీ॥ 178

భావము : పరిపూర్ణమునకు- మరుపు - సుషుప్తి -మరణములను - యెరుకకు-యాది - మేల్కొ - పుట్టువులను - సాటిపరచి - ఇరుదెరగుల నెరిగిన యెరుకను-యెగరజిమ్మినను యెరుకమరుపులు గల యెరుక లేకపోవును- ఆపై యెరిగేదె లేకున్న వున్న పరబయలు నెరిగే దెవ్వరు - గురుమంత్రమిదె "మూలంలేని యీ గుర్తెరిగే శరీర మేమిలేదు" అని మరువక ఎల్లప్పుడు స్మరణజేసితివేని తిరిగి పుట్టవని భావము.

81కం॥ మరుపన తొలిమేనులు మూ-డెరుకన నాలవ శరీర మీ రెండొకటే -
పరిపూర్ణ మవలి దీవలి యెరుకను- గురువాక్కు చేత -
యెగరాజిమ్మిననూ=పోవును లేని దెరిగె దేగిననూ=యెరిగేదె లేకుండు
యేమొ ఆవలిజాడ - నెరిగె వారెవరింక యింతె చాలెరుకాను-
యెగరా జిమ్మిననూ=పోవును లేని దెరిగే దేగిననూ॥ 180

భావము : మరుపనగా తొలిమేనులు మూడు స్థూలదేహము సూక్ష్మదేహము, కారణదేహములు ఇవి మూడు జడరూపముగ కనబడుచు మరుపు లక్షణముగా వున్నందున మరుపుశరీరములని చెప్పబడును పై శరీరములకు వేరుగాయుండి నాల్గవ శరీరముగా కనబడుచు నేను నేనని యేది అనుచున్నదో దానిని యెరుక శరీరమని అనబడును యీ యెరుక మరుపులురెండు పుష్పము పుష్పములోని పరిమళమువలె రెండుగా తెలియబడు చున్నను ఒకటేయని యెరుగవలెను - మరుపు శరీరముల మూటికి, యెరుకశరీరమనబడు నాల్గవ శరీరమునకు ఆవలనుండునది అచలపరిపూర్ణమగు అఖండమగు యెరుకరూపమని తెలిసికొని, నాల్గుశరీరములుగా కనబడుచున్న యెరుక మరుపులను ఎగరజిమ్ముకొనిన యెడల, ఇక యెరిగేదె లేకుండాబోవును. ఇక ఆపై ఆవలనున్న దానిని యెరగడానికి యెవ్వరుందురు.

82 కం॥ పరిపూర్ణమనెటి పల్కె యెరుకను బల్పాక్షరముల కెచ్చుట గనినన్-
తిరమైయున్నది కనుగొని-యెరుకను బల్పాక్షరముల-
నికగట్టిపెట్టూ=యెవరికి దెలియదిది మూలగుట్టూ=గురుమూర్తి
కరుణాచే-యెరిగి తెల్పితినేని పరిపూర్ణ బోధాను-పరులు జెప్పిన
బోధ నికగట్టి పెట్టూ=యెవరికిదెలియదిది మూలగుట్టూ ॥ 183

భావము : పరిపూర్ణమనెడి పలుకే యెరుకను బల్పాక్షరముల కెచ్చుట గనినన్ స్థిరమైవున్నది. యెరుకనియెడు బలపముచేత పలకపై వ్రాయబడిన పరిపూర్ణమనెడు అక్షరములకు లోపల వెలుపల స్థిరమైయున్నది పలకమాత్రమే అని తెలుసు కొనుము- అట్లే ద్వాదశి మంత్రార్థము స్థిరమైన పరిపూర్ణ బట్టబయలు తప్ప యేమిలేదని సంబోధించుచున్నది - తదుపరి యెరుకను బల్పాక్షరముల

తుడచివేయుము- అపుడు మిగిలినది స్థిరమైనది పలకనెడు పరిపూర్ణమని వివరణ తేలినది- ఇదిమూలగుట్టూ యెవరికి తెలియదన్నారు-ఇందు ఎవరికి తెలియని మూలగుట్టు ఏమున్నది? ఇది గురుముఖతావిచారించాలి-విచారించగా అక్షర సృష్ఠికి మూలమైనది యెరుకనియెడు బలపము-దానిచేతనే అనగా తెలివనియెడు యెరుకచేతనే సృష్ఠి ఏర్పడుతుంది-అట్టి సృష్ఠికి మూలకారణమైన తెలివిని పరిపూర్ణపరబయలులో విచారించగా అందు దానికి మూలంగాని, స్తానముగాని లేదని యెరింగి అట్టి లేని యెరుక జోలి విడిచిపెట్టుమని భావము ఇదె మూలగుట్టూ.

83 కం॥ చూపించ జూపరానిది - చూపించితి దాన్ని వుండజూచినవు గదా-
చూపించజూచెనిది దీన్నెప్రొద్దిక దల్చబోకు-మిదె గురుబోధా=
నిన్నంటాదు నితరామెబాధా=నాపాప నాకూన నాచిన్న నాయన్న-
నాపెన్నిథానామ-నారత్నముల కొండ - యిదె గురుబోధా=
నిన్నంటాదు నితరమేబాధా॥ 184

భావము : నామ రూప క్రియా రహితమైన అచలపరిపూర్ణబయలు శిష్యునికి చూపించుటకు చూపరానిదైయున్నది -చూపించకున్న శిష్యునికి ఆబట్టబయలు నిశ్చయమునకురాదు - అట్టి సమస్యతో కూడుకొని చూపించుటకుగాని చూచుటకుగాని శక్యముగాని బట్టబయలును నాసద్గురుమూర్తి కటాక్షముచే పొందిన పద్ధతిని నీకు చూపించితిని, నీవును ప్రత్యక్షముగా నపరోక్షమొనర్చు కొంటివిగదా! ఆ చూచిన బట్టబయలును బాగుగా గుర్తించి, సృష్ఠికి పూర్వము సృష్ఠికి పరమందు సృష్ఠి వున్నప్పుడు సకల దేశంబుల సకల కాలంబుల సకల వస్తువుల చలనలేక దేశకాల వస్తు రహితమై యీ వుత్త బట్టబయలే వున్నదని గుర్తించి, యీ గుర్తించిన యెరుక ఏకాలమందు బట్టబయలున లేదని ఆయెరుకను లేకచేసుకొంటివేని, ఇక యితరమైన బాదలు నిన్నంటవు - ఇదెగురు బోధా విధానము.

10. బోధదృఢీకరణం

84 కం॥ రానిదిపోనిదిబయలని-లేనిదియీ యెరుకయనుచు లెస్సగ దృఢమౌ-
దానుక నీవీ మంత్రము - మానక జపియింపు చుందు -మానీతి
శాలి= లేనిది లేదు- మరువకీ జోలీ=లేనిది లేదాని పూని నిశ్చయ
మైతె- తానొక్కటుండును గాని యట్లన విను- మానీతిశాలీ=లేనిది
లేదు మరువా కీజోలీ॥ 188

భావము : రాకపోకలు లేక యెప్పటికి స్థిరముగనుండునది బట్టబయలని తలంచుము-అందులేక వచ్చును పోవుచు స్థిరత్వము లేకవున్నది యెరుకయని నిర్ణయము పొందుము. ఇట్లు పై రెంటి విషయములు నీకు బాగా దృఢమయ్యేవరకు యెప్పుడు మరువక షోడశాక్షరి మహామంత్రము "మూలం లేని యీ గుర్తేరిగే శరీరం ఏమీ లేదు" అని జపించు చుండుము. అటువిధముగా జపించుచుండగా లేనిది యెప్పుడు లేకుండును-వున్న బట్టబయలు ఏకాలమనక నిశ్చయమగును- ఆపై లేనెరుక మాట తలంచకుండుటే యెరుక నిడిచిన నీతిమంతునకు చక్కని ఉపదేశము-అట్లు యెరుక ఎప్పుడు నిలువకపోయినదో ఇకవుండునది పరిపూర్ణము కాని ఎట్లు నిర్ధేశించుటకు సాధ్యముకాకుండును.

11. బోధ స్థితిపురుష లక్షణం

85. కం॥ అనహంకారుండ నిమిషుడు- గనుకనె విశ్వంబనేటి కల గాన
దహంబనువాడు సనిమిషుడు - గావున విశ్వంబనేటి స్వప్నో
ద్యోగాము బూనీ=చేయుచు- యావుద్యోగాముమానీ= యనునీ
స్వప్నోద్యోగమునకు - నేకారణమని- తానని మిషుడెన్నదనుకోడీ
మాట - నుద్యోగాముబూనీ=చేయుచు యావుద్యోగాముమానీ॥ 195

మహాద్వైత॥ కం॥నాకలలో నీవుజగములు - నీకలలో నేను జగము నిశ్చయము సుమీ -ఈకల నరులకే గాని చేకొనదది దేవతలకు చక్కగా వినరా = మేల్కను యెపుడు నిక్కముగనరా = మక్కువతోను ఈ మర్మాము నెరిగితే గ్రక్కునాన నిమిషత్వం ఘనముగ బొందేవు చక్కగా వినరా = మేల్కను యెపుడు నిక్కముగనరా=

కం॥ కను తెరచి చూడకలయగు-కనుమూసియు చూడకలయు
కన్నేకలయౌ- కనులోని యెరుక తొలిగితె, కనపడదిక లోన బయట-
కలవుండదప్పా= ఆమేల్కతొ ఎపుడు తెలివుండదప్పా=కలయనె తెరబోతె
కాంతి యేవుండాదు కలకాలం మేల్కలో నిలకడై యుందువు -
కలవుండదప్పా-మేల్కతొ యెపుడు తెలివుండదప్పా ॥

భావము : అనహంకారుడనగా రెప్పపాటులేనివారు అనిమిషులనబడుదురు - వారికి విశ్వమనె జగత్ తోచదుచూడదు - అహంబ్రహ్మాస్మి అను అహంకారము కలిగియున్నవాడు సనిమిషుడు అనగా రెప్పపాటుగలవాడు విశ్వమనే స్వప్న ప్రపంచము గనుచున్నాడు- తాను చేయుపనులన్నియు సత్యముగానె గుర్తెరిగి- అందుకు తానె కారణమని నిర్ణయించుకొని జననమరణ సంసార భాదలననుభవించుచున్నాడు- అహంకారములేని అనిమిషులు ఈ విశ్వవ్యవహార కార్యము లన్నియు జరుగుచున్నను- ఈ స్వప్నతుల్యమైన ప్రపంచ కారణ కార్యములకు నేను కర్తననిగాని నేను భోక్తననిగాని తలంపడు.

86 కం॥ ధ్వనిమొదలగు తన్మాత్రలు గనుగొనగా లేశమైన - గాన్పిం చని
చోటును బట్టబయలుగా గని - ధ్వనిముఖ తన్మాత్రలున్న దాన్నె
యెరుకగనూ=గనియీరెంట్లొ దేన్ని యెరుగకనూ= వునికి గలిగిన
యట్టి ఘనుని సన్నుతి జేయ -జనులాకు శక్యమంచనరాదు
వినరాదు-దాన్నె యెరుకగనూ=గనియీ రెంట్లొదేన్ని
యెరుగకనూ ॥ 198

భావము : శబ్దస్పర్శరూపరస గంధాదులు లేశమాత్రమైన గానిపించని చోటును బట్టబయలుగా గుర్తెరిగి-శబ్ద స్పర్శరూప రసగంధాదులతో తెలియబడుచున్న యెరుక- వున్న అచల పరిపూర్ణ పరబయలందున మూలం లేకనె వున్నట్లు తోచుచున్నందున -దానిని వున్నట్లుగా ఎరుగక- మరియీరెంట్లో వున్న బట్టబయలును లేని ఎరుకను రెంటిని తెలుసుకొన్నది లేనేరుకనే గనుక, స్థితి పురుషలక్షణములో అదివున్నదన్నా పాపమే - ఇది లేదన్నాపాపమే - ఏమీ లేదన్నా పాపమే- నిర్ణయమనె పాపం తగలకుండా మెదలవలె -కనుక ఈ రెంటిని తెలుసుకొనక అచలబోధస్థితిగల వారలను ఎరిగిస్తుతి జేయుటకు ఇతర జనులకు సాధ్యముగాదు.

తొహరా॥ కం॥ ధ్వనిమొదలగు తన్మాత్రలు కనుగొన గనిపించనియా చోటుసుమీ ఘనముగ బట్టబయలుగా గని మరి - ధ్వనిముఖతన్మాత్రలున్నసుమీ=పనిబడిదానిని యెరుగక రెంటిని గని దేనిని యెరుగకె పుడుసుమీ- ఉనికిగలిగిన యట్టి ఘనుని సన్నుతి జేయ - జనులకు శక్యము గాదు సుమీ॥

మహాద్వైత ॥కం॥ పరిపూర్ణ మెరుకలనియును యెరుగుచు నుంటేను నీవు యెరుకై యుందువ్-యెరుకను విడుచుట కివిరెండెరుగక నుంటేనుచాలు-ఎరుకుండాదన్నా=అపైమాట ఎరిగేదే దన్నా= పరిపూర్ణ మెరుకల పరిశోధించెడి మాయ సరిపుచ్చు కొంటేను సరిపాయ-సరిసరి ఎరుకుండదన్నా=అపై మాట నెరిగేదెదన్నా ॥

12. బోధపతనలక్షణం

87 కం॥ ప్రవిమల చిత్తుడు శిష్యుడు- సవినయమున దేశికునకు
శరణాగతుడై-త్రివిధ ప్రసాదముల గొని భవనాశ స్థితులు లేని-
పద్ధాతి వినినన్ = తిరిగిరాని పద్ధాతి గనినన్=భువిలో వాని సాటి
బోల్ప నెవ్వరులేరు = అవి రాళభక్తి నీవారీతి నుండేవీ - పద్ధాతి
వినినన్ = తిరిగిరాని పద్ధాతిగనినన్॥ 209

భావము : నిర్మలమైనచిత్తముగల శిష్యుడు మనోవాక్ కాయ సంయమిని గలిగి సద్గురుమూర్తికి శరణాగతుడై భవనాశ స్థితులులేని అనగా పుట్టుట చచ్చుట తిరిగి పుట్టుక లేకుండుటకుగాను సద్గురు ప్రసాదిత త్రివిధ ప్రసాదములను గొని జననమరణ భ్రాంతి రహితము నొందును - ఇందు పుట్టుక లేక పోవుటకు పరిపూర్ణ దర్శనమును-మరణము లేకుండుటకు యెరుక నిర్ణయమును - తిరిగి పుట్టుక లేకపోవుటకు యెరుకను విడిచే విధానము త్రివిధ ప్రసాదములుగా తెలియవలెను. - ఉపదేశకాలములో గురువు ద్వాదశి, షోడశి, పంచదశి మంత్రములను పదేశించును- ఇందు పరిపూర్ణ నిర్ణయమునకు ద్వాదశి మంత్రము యెరుక నిర్ణయమునకు షోడశి మంత్రము నెరిగించి యెరుక విడిపించుటకు

పంచదశి దృష్టాంత ద్రాష్టాంతికముల చేతనిరూపించును-అటుపైన సద్గురుముఖతా క్రమముగా ప్రబోధ వినవలయును- త్రివిధ ప్రసాదములను గొని భవనాశ స్థితులు లేని పద్ధాతి వినినన్- తిరిగి రాని పద్ధాతి గనినన్- భువిలో వానిసాటి బోల్పనెవ్వరు లేరు - సాంప్రదాయ పద్ధతిగా అదె ధర్మమైయున్నది. ఇతరత్రా **"గురుని శిక్షణలేకగురి యెట్లు కుదురురా- అజునికైన వాని అబ్బకైనా- తాళపుచెవి లేక తలుపెట్లు ఊదురా-విశ్వదాభిరామ వినురవేమా"**=అన్నారు పెద్దలు.

88 కం॥ ఉపనయనము గానిదె-తానుపనయనము మీది చదువు
నూహనుగొనినన్-విపరీతమగును దానను - చపలుడు బ్రాహ్మణుడు
గాడు చర్చించిచూడా = శూద్రుడు వాన్ని యర్చించరేదా=
వుపమాచే బోధట్ల ఊహించి నిక్కేటి కపటాచిత్తుడు-సాధుగణముతో
సమమౌనె చర్చించిచూడా =శూద్రుడువాన్ని యర్చించ రేదా॥ 210

భావము : మనుధర్మ శాస్త్ర ప్రకారము బ్రాహ్మణజాతిలో పుట్టినప్పటికి ఎనిమిదవఏట వడుగు చేసుకొనక యజ్ఞాపవీతము ధరించక పూర్వము శూద్రుడుగానే పరిగణింపబడుదురు- వడుగు చేసుకొన్నపుడు గాయిత్రి మంత్రోపదేశము చేసి యజ్ఞోపవీతము ధరింపజేయుదురు - అప్పుడు వేదములు స్వరయుక్తముగా చదివే విధానము తెలుపుదురు-అపుడు బ్రాహ్మణునిగా లెక్కింతురు- అట్లుగాక అనర్హుడు ఉపనయనముగాకనే ఉపనయనము జరిగిన తరువాత చేయదగు వేదమంత్ర ఉచ్ఛరణ నాకు దెలుసునని ఊహాపోహలచేత ఉచ్ఛరించిన శూద్రుడేయగును గాని బ్రాహ్మణుడు కాడు. అటులనే పరిపూర్ణ బోధ గురువు నాశ్రయించి అతని చేత వస్తునిశ్చయ పూర్వకముగా పరిపూర్ణము నెరిగి యెరుక నెరిగి యెరుకనిడి చేవిధానము గ్రహించకనే కుచ్చిత బుద్ధితో కపటనాటకము చేయుచు, పరిపూర్ణము నాకు తెలుసునని, అట్టి బోధ నేను తెలిపెదనని పరులకు బలవంతముగా ఉపదేశములు చేయుచు, శిష్యుల బంధవిముక్తుల చేయలేక, తాము తప్పుత్రోవల నడుస్తూ వుంటారు- అట్టివారు నిజగురుబోధ నెరిగిన సాధువులతో సమానులు గారు- శూద్రుడైనప్పటికిని నిజగురువుల సేవజేసి నిజమును నిలకడ కలిగినవాడు, నిజమెరుగని బ్రాహ్మణునికన్న శ్రేష్ఠుడు

89 కం॥ మంత్రముచే సంతెట్లగు- తంత్రము లేకున్నకాదు- తంత్రము
చేతన్-మంత్రము లేకను వదుగిల - మంత్రము తంత్రంబు రెండు-
మరిగూడుకొనీ = కార్యములన్ని జరిగించు పూనీ=మంత్ర తంత్రము
లాలొ మర్మామము గురుడెరుగ - మంత్ర తంత్రములాలొమరుగెరుగు
గురునీచే - మరిగూడుకొనీ=కార్యములన్ని జరిగించు పూనీ॥ 211

భావము : కేవలము మంత్రములచే సంతానలేమివారికి సంతానము కలుగునని అందుకు తాయెత్తులు, విభూతి మంత్రగాళ్లో సంగు నిమ్మకాయలు ప్రసాదములు స్వీకరించిన ఉపయోగ కారి కాగలదని నమ్మకము కలిగింతురు-పైవాటి వలన దోషనివారణ కాదు సంతానము కలుగదు-ఏమంత్రములైన తంత్రములు లేకుండా ఉపయోగముండదు. మంత్రములు కేవలము మనస్సు నందలి మనోనిర్భలత్వము పోగొట్టి ధైర్యము ప్రసాదించును- దీనికి తోడు తంత్రమును జతపరచిన సంతానము తప్పక కలుగును. తంత్రములు అనగా తనువులోని రక్త అణువుల దోషము నివారణకు సంపర్క పద్ధతిని ఉపక్రియలు ప్రవేశపెట్టిన సంతానము తప్పక కలుగును.

అటులనే మంత్రతంత్రములలో మర్మధర్మముల నెరిగిన అచల బోధ సద్గురువులచే ఉపదేశము పొందిన సంశయ నివారణ జరిగి భ్రాంతి రహిత మొదురు.

13. భద్రాద్యంకితం

90 కం॥ అలభద్రాచలమనిన, బయలుగా గుర్తెరుగవలయు - యెరుకను
విష్ణ్వందుల దోచి గురుని కృపచే- నిలువక విష్ణ్వేగిరిపోతె -
నిశ్చాయమదెరా=కృష్ణదాసు నిశ్చాయ మిదెరా=యిలమీద యెవ్వరైన
యీకందార్థముల లోపలి గూఢార్థము దెలియ - భ్రమను
జెందరువారు- నిశ్చాయ మదెరా=కృష్ణదాసు నిశ్చాయమిదెరా ॥213

భావము : శిష్యా ! ఈ సృష్టిలో తెలియబడుచున్న సకల రూపనామ క్రియలు గల్గియున్న దంతయు, యొకప్పుడు యేమిలేక నశించి తుడిచిపెట్టుకుపోయినప్పుడు, వాటితోపాటు రాక పోక నశించక శాశ్వతముగా భద్రముగా నుండునది బట్టబయలైనది భద్రాచలమని యెరుగుము= ఆభద్రాచలమైన పరిపూర్ణబయలందు లేకనే యెయెరుక

వుండి సృష్టిస్థితిలయములు జరుపుతుందో ఆ యెరుకనే విష్ణువని, రాముడని భావించుము- అచల ప్రబోధ సద్గురుమూర్తి కరుణా కటాక్షము కలిగిననాడు యెరుకనెడు విష్ణువు అందు నిలువక / లేక, వున్న పరిపూర్ణము నిశ్చయము అవును- శ్రీభాగవతుల క్రిష్ణదాసుగారి నిశ్చయబోధ యిదె సుమా= ఇలమీద యెవరైన యీ కందార్థములలో యున్న గూఢమైన భావ రహస్యముల అచల సద్గురుమూర్తి ద్వారా తెలిసికొందురో వారు ఏభ్రాంతుల జెందక నిశ్చలులై వుందురు.

91 కం॥ హటమున కుటిలాత్ముని జంపుటకై - భటకోటికాజ్ఞ భూపతి
యిడినన్-భటులటువలె జేసెటి లోపట - కుటిలుడు బడినపాట్లు-
పాటించి కనునా=అట్లనె గురుని నోటతావినెనా=యిటువంటి
బోధాను యెటువంటి నరుడైన - అటువెనుక తనచేష్టలెటువంటివో
వాట్ని - పాటించికనునా= అట్లనె గురుని నోటతావినెనా॥ 216

భావము : రాజు తన ఆంతర్యమున, కుటిలబుద్ధి గలిగిన లోక కంటకుడైన కపటాత్ముని చంపవలయునని నిశ్చయముగలిగి, తన భటులకు ఆజ్ఞాపించినపుడు- ఆ భటులు రాజాజ్ఞ ప్రకారము చంపుటకు నిర్జర ప్రదేశమునకు తీసుకవెళ్లి చంపుటకు అతనితలను, శిరశ్ఛేధన చేయుటుకు మొద్దుపై వంచు సమయమున- నీమనసులో చివరికోరిక చెప్పుము - నీయిష్టదైవమును స్మరించుకొనుము అని భటులు ఐదు నిముషములు సమయము నిచ్చిన ఆ కపటాత్ముడు గతములో చేసిన దుష్టపనులు గాని మొక్కుకొన్న మ్రొక్కులు, సేవించిన పుణ్యక్షేత్రములు వ్రతములు, తపములు, పాపపుణ్యములు, తనవారు ఏవరైన గుర్తుకు వత్తురా ! రారుగదా ! కొన్ని క్షణములలో తన ప్రాణములుగాలిలో కలిసిపోవు సమయమున తాను నేను అనే అహంరహితుడై గతానుభవము లేకుండును. జరుగబోవు విపత్తునందు మాత్రమే మునిగియుండును. అట్లనే గురునినోట అచలపరిపూర్ణబోధ విని, ఆసూచనలో తాను తన చిత్రములు భ్రాంతి మాత్రములని యెరిగిన శిష్యుడు అందులోని సత్యాసత్యములు గ్రహించి కర్మకాండ ఉపాసనాకాండల జోలి నొల్లక కేవలజ్ఞానమార్గము ద్వారా జ్ఞాన తీతమునందు నిలచి, కర్తృత్వకర్మా చరణ పరుడైయుండును.

14. గురుని లక్షణము

92 కం॥ పరిపూర్ణ మిదుగో యిదుగో యెరుకని చూపించి- లేనియెరుకను
లేందం చెరిగించిన గురుడే సరి - యెరుకను నిల్పేటిగురుడు-
యెందూకోయన్నా=తద్భోధ నీకెందుకోయన్నా= శరణన్నవారి
మస్తకమందు చెయిబెట్టి - తిరమూగ యెరుకాను తీసివెయ్యనివాడు-
యెందూకోయన్నా=తద్భోదనీకెందుకోయన్నా॥ 226

మహాద్వైత॥కం॥ పరిపూర్ణము ఈ బయలని యెరుకను ఈదృశ్యమైన ఈ జగమనియున్ ఎరిగింతురు సులభంబుగ - ఎరుకను విడిపించలేరు ఎరుగని వారే- ఈగురువులు ఎరుకలో వారే= నిరతాము తనయొక్క నిజరూపమును దెలిపి ఎరుకనేజగత్తందు ఎరిగించి = విడిపించ నెరుగానివారే=ఈ గురువులు ఎరుకలోని వారే॥

భావము : అచల పరిపూర్ణ బోధ ఇతర బోధల వలెగాక ప్రత్యక్షప్రమాణముగా ఘట మెదుట బెట్టి చూపినయటువలె బయలుండజూపి - చెప్పిచెప్పిగురుడు చేయి జూపి నోర్మూసె= శిష్యావిను ఇదుగో అచలపరిపూర్ణ పరబయలు-యిదుగా మూలము లేని యెరుకని రెంటిజూపి - లేనెరుక లేదని యెరుక భ్రాంతిని విడిపించినవాడై సద్గురువు - అందు యెరికే పరిపూర్ణమని యెరిగించి యెరుకను నిల్పేటిగురుడు అతని బోధలు నీకు పనికిరావు.

15. శిష్యునిలక్షణం

93 కం॥ గురుమూర్తి కెదుర హంకృతి - దొరకొన్నను దొంగ త్రోవ ద్రొక్కిన-
చెవులన్ గురునింద వినిన చేసిన - నరునకు పరిపూర్ణబోధ -
నలవీయె తెలియా=కూడదువాన్నితెలియాక కలియా = గురుడు
దెల్పని పుస్తక రీతిచే- పూర్ణమరసీతి నని యెంతో మురసీన యీా
బోధ- నలవీయె తెలియా= కూడదువాన్ని తెలియాక కలియా॥ 240

భావము : గురువు యెదుట విజ్ఞానముగల శిష్యుడు హుంకారముతో ఎప్పుడును మాట్లాడకూడదు - గురువును తిరస్కార భావముతో హుంకరించి నీవని ఏకవచనముతో పలికెడువాడు అరణ్యములో నిర్జలదేశమునందు బ్రహ్మరాక్షసుడై

పుట్టును. గురువు యొక్క ఆశ్రమమునందు శిష్యుడు దుష్టపనులను చేయుట, వ్రతాది నియమములను కలిగి యుండుట, స్వతంత్రముగా మాట్లాడుట, ప్రభుత్వము చేయుట కూడదు. ఇతరులు గురునింద చేసిన వినకూడదు, తాను చేయకూడదు-అట్టి వివేకహీనుని తెలియక సాంగత్యం చేయకూడదు. చేసిన వారికి వారి సాంగత్య దోషము వీరి కబ్బును- అట్టి వారికి పరిపూర్ణబోధ తెలియ బడదు- తెలుసునని నటించిన తెలియబడదు- గురుసేవ చెయ్యనివారికి, గురు ఆజ్ఞానుసారము గురు మార్గము ధర్మమునకు విరుద్ధము నడువరాదు- గురుడు తెల్పనిదే తాను శాస్త్రగ్రంథముల అధ్యయనము చేసి పరిపూర్ణమును గ్రహించితినని మురిసిన అది సాధ్యమా ? అట్టి వారి సాంగత్యము చేసినవారును అవేదోషములు పొంది పతనమౌదురు- త్రిమూర్తులు శపించినను గురుడు రక్షింపగలడు - గురుని శాపమునకు గురియైనవారిని త్రిమూర్తులు సైతము రక్షింపసమర్థులు కారు. కనుక భక్తులైనవారు గురుగీతయందలి ధర్మములకు విరుద్ధము కాకుండా నడచుకొని, గురునాజ్ఞకు బద్ధులై జనన మరణ భ్రాంతిరహితులు కాగలరు.

94 కం॥ జ్ఞానవైరాగ్య భక్త్య సమాన నదీస్నాన దేవమంత్ర పఠన - తధ్యాన
మఖ తంత్రములు - పరమానినిరతి గోరునట్టి -మనుజా
సంఘముకూ= బోధను దెల్పు మనిన వారలకూ = తాను
బోధించూట తగదు బోధించితె తానునేనను భ్రాంతి తలగె దేలా -
గట్టి మనుజా సంఘము కూ= బోధను దెల్పుమనినవారలకూ॥ 245

తొహరా॥ కం॥ జ్ఞానవైరాగ్య భక్తిమహానది - స్నానదేవ మంత్ర పఠనయుర
ధ్యానమఖ తంత్రములు పరసతిని - మానసమున గోరు వారికిర-
పూనికతొమరి బోధ దెల్పుమనె-మానవ సంఘము వారికిర -
తానుబోధించుట తగదు బోధించితె- తానునేననే భ్రాంతి తొలగదుర॥

భావము : జ్ఞానమును, వైరాగ్యమును, భక్తియును, నదీస్నానమును, దేవతా మంత్ర పఠనము దానికనుకూలమైన ధ్యానమును, యజ్ఞములును, తంత్రములును, పరస్త్రీసంగమమును గోరిన పామర జనులకు, అచలబోధ నెరిగించుమనినను వారికి తాను బోధించుట తగదు- ఒకవేళ తెలిపిన వారికి తాను నేననెడి భ్రాంతి తొలుగుట దుస్తరము.

16. గురుశిష్యోభయ లక్షణము

95 కం॥ హృదయగ్రంధి విడుటకై సదయత యీ బోధదెల్పజన దాగురుడై-
వదలక చిత్తములో గురుపదయుగళము దలుపవలదే-భక్తుడైన
పుడూ= భ్రాంతి రహితసక్తుడైనపుడూ=కుదురాదు యివి రెండు
గురు శిష్యులకు లేక - కదిలికె లేనట్టి ఘనబోధోక్త స్థితి -
భక్తుడైనపుడూ = భ్రాంతిరహిత సక్తుడైనపుడూ॥ 248

భావము : హృదయగ్రంధి విడుటకై అనగా నేత్ర మధ్యమున వాయుతత్త్వమనబడు చిద్బింధువునకే హృదయ గ్రంధి. అందున ఆకాశతత్వమనబడు కళ లేక తెలివిఅనేడు యెరుకచేత నిద్ర సంగమ భయ లజ్జశోక మోహ సంశయాదులు పుట్టుచున్నవి- ఇవియే సప్తావరణములు- ఈ సప్తావరణములు తొలగుటకై సద్గురుమూర్తి అచలపరిపూర్ణ బోధ బోధించవలెను. శిష్యుడు భక్తి ప్రపత్తులతో గురుపదములు చిత్తములో తలంచవలెను. గురుశిష్యులు బయలు పై లక్షణములు ఏవొక్కరికి లేకున్నను పరిపూర్ణ బోధస్థితి కుదురదని భావము.

96 కం॥ గురుగురు బోధలచే తను - పరిపూర్ణము నెరిగి యెరుక
బాసిన యతనిన్-గురుతెరుగ నొరులశక్యమె- యెరిగిన నరులిట్టి
బోధ - నెరిగేరోయన్నా=వారెరుగని మరుగుండదన్నా= చిరుతపా
పనిరీతి మరిపై శాచము భాతి- తిరుగూచునుండు వెక్కురుమాడ్కి
గురుడెట్లు - యెరిగేరోయన్నా=వారెరుగాని-మరుగుండదన్నా॥ 250

భావము : గురువులకు గురువైన సద్గురువుబోధించెడి అచలపరిపూర్ణ ప్రభోధ తెలుసుకొని లేనెరుక లేదని విడిచి క్షరాక్షరపురుషద్వయ దోషరహితుడై ప్రవర్తించ ఉత్తమ పురుషులను పామ రజనులు గుర్తెరుగజాలరు. ఉత్తమ పురుషుల లక్షణములు స్వచ్ఛందులగు అచలమార్గస్థులే ఎరుగగలరు-వారికి తెలియని రహస్యమంటూ ఏమీ వుండదు - అట్టి గురువు బాలునివలె, ఉన్మత్తునివలె పిశాచము సోకినవానివలె, జడునివలె వుండును= చిరుతపాపనికి మెడలో విలువైన ఆభరణములు ధరింపజేసిన దొంగలు అట్టి ఆభరణములను దొంగిలించిన ఆబాలుడు ఎలా చూస్తువుండి పోవునో=ఉన్మత్త స్థితిలో జాగ్రదావస్థ యందు జరుపు

సకల వ్యవహారములయందు స్వసంకల్పము లేక చేతనాచేతన ములందు సమానముగా బేధము లేకుండుట=ఎరుక మహోత్మ్యముల నెరిగించుచుండ వానిని నిరసించుట పిశాచపద్ధతి= జననమరణ భ్రాంతులకు లోబడియుండక పరిపూర్ణస్థితి కలిగియుండుట జడపద్ధతి.

97 కం॥ నేనెంత లెస్సజదివిన- దీనిని దెలియంగ గలరె దేశిక వర్యున్-
పూనిసేవించకుండిన-మానవులదియెట్లనన్న-మరివినవోయీ=
నామాటందు మనసుంచవోయీ=వానకాలములోని వర్షాము వొక
బిందు - పైన మిట్టను నిల్వదది నిశ్చయమెకద-మరివిన వోయీ =
నామాటందు మనసుంచవోయీ॥ 259

భావము : సద్గురుమూర్తి ఆజ్ఞానుసారము త్రికరణశుద్ధి కలిగి చతుర్విద శుశ్రూషలు యెవరైనను ప్రవర్తించకయుండు గురుసేవచేయనివారు-ఈ అచలబోధసిద్ధాంత గ్రంధము పారాయణము చేసినా-అది గ్రంధస్థ విషయముగానే యుండును. అందులోని గూఢార్థములు తెలియకబుద్ధికి గ్రాహ్యాము కాకుండును- అందువలన గ్రంధపఠన దోరణి విడచి,బోధ దృఢము కొరకు సద్గురువునాశ్రయించి భయభక్తులు వినయ విధేయతలుకలిగి, గురునాజ్ఞానుసారము, వారిముఖతా సద్బోధ విన్నప్పుడే, యీబోధలోని రహస్యములు గ్రహించె బుద్ధి కలుగును- యెట్లనగా వర్షకాలములో పడువర్షము నీరు మీట్టగా వున్న భూమిపై ఎట్లునిలువక పోవునో, గ్రంధములు ఎన్నిచదివినా గురువునోటిద్వారా విని దృఢపడిన వానితో సమానము కాదు=

17. గురుదత్తాభయదానం

98 కం॥ నీగురు బోధను నీచే బాగుగవిని - నిందసేయు భ్రష్టులమాటల్
లోగొని విడిచేవిది- నీకేగురుడీలాటి బోధ నెరిగించడోయీ=
యెరుకలోదె యెరిగించు నోయీ=ఆగురుబోధలనన్నీ నెదెలసుండి-
నాగురుబోధనే నయముగ నీకిస్తి - యెరిగించడోయీ=యెరుకలోదె
యెరిగించునోయీ= ॥ 264

భావము : కొందరు గురువులు నిన్ను మభ్యపెట్టి మీగురువుగారు మీకు సూచన ఎలాచేసారు- ఎలాబోధించారు. యెరుక విడుపు ఎలా చేసారు చెప్పుమని యుక్తితో ఒత్తిడి చేసి తెలుపుమందురు- ఆవిషయాలు చెబితె అందు ఏమైన లోపములున్న సరిచేయుదునని భ్రాంతిలోపడవేయుదురు- అలాంటి భ్రష్టులమాటలకు లొంగి గురుబోధమరుగులు విని, నీగురువు నీకు సరియైన బోధ చేయలేదు అని గురువుపైన గురుబోధ పైన వున్న విశ్వాసము పోగొట్టి నీవునికిని పాడుచేయుదురు-కనుక అట్టివారిమాటలు విని- యెంతో కాలముకష్టపడి సంపాదించుకొన్న మహత్తరమైన బోధను భ్రష్టులమాటలు విని విడిచిపెట్టు కొనకుము-నీకు యేగురుడు యిట్టి బోధ నెరిగించడుసుమా- ఆగురు బోధలన్ని నాకు తెలిసి-నాగురు బోధను నీకు బోధించితిని-ఎన్ని చెప్పినా గురుబోధమరుగుమాత్రము రహస్యముగా దాచుకొనుము.

21.గ్రంధపూర్తి

99 కం॥ కూడి గురుశిష్యులిద్దరు-వేడుకతో బయలువున్న విధమెరిగెరుకన్-
వీడిరిది లేనిదని మాటాడుట కిక యేమి దోచ- దది యేమొ
కానీ=వింటిరె మీరలిది యిందులోని = జాడ మీ కెరుకాని వేడితి
వినుమంచు -యీడీకి సరిముచ్చటాడూట - కికదోచదది
యేమొకానీ=వింటిరె మీరలిదియిందులోనీ॥ 289

భావము : ఓసూరిజనులారా ! యేతత్ అగ్రహ్యాం, అగోత్రం, అవర్ణం, నచక్షుర్గతి అనుశృత్యానుసారము - బృహద్వాసిష్ఠ అచలసిద్ధాంత పరమైన అచలబోధనుగురించి గురుశిష్యులిద్దరు ఒకచోట చేరి వేడుకగలిగి పరిపూర్ణ పరబయలు యెరుకల గురించి విచారణజేసి-ఉన్నపరబయలు వున్నట్లుగా నిలుపుకొని-లేనెరుకను లేనిదిగా గుర్తించిన మీదట - యిక యెరుకమాట లేకుండా బోవును - యెరుక యెప్పుడు లేక పోయినదో అది వున్నదనిగాని - యెరుకలేదనిగాని చెప్పువారు అక్కడ యెవరుందురు-ఇక అచట మాటాడుటకు మాటేరాక పోవును- అక్కడి యెరుక గతి యేమైనదో నాకు ఏమితోచకున్నందున- ఆరహస్యము తెలుపుకొరకు ఈ గ్రంధమును రచించి మీ ముందర బెట్టితిని- దీనిని ఆసాంతము చదివి యీ గ్రంధము యొక్క మూలగుట్టు తెలుయుమని ప్రార్థిస్తున్నాను.

100 కం॥ ఏ పురుషుడు గురువర్యుని శ్రీపాదము బట్టలేదొ సేలుగనాతండీ-
పుస్తకమును జూచిన-యేపట్టున నిలువకేగు-నిది నిజమయ్యా=
నరులార మీ మదిదెలియరయ్యా=యీ పరమగోప్యాము యెవరెరుగ
రోయయ్య-నాపల్కు మదిలోన నాటీనవారికె-యిది నిజమయ్యా =
నరులార మీమది దెలియరయ్యా ॥ **291**


భావము : యేపురుషుడుదైతె నేమి అచలసద్గురు సార్వభౌముని శ్రీపాదముబట్టలేదో అనగా వాచ్యార్థము సద్గురు చరణకమలములపై శిరస్సువంచి చతుర్విదశుశ్రూషాపద్ధతిని సేవలు చేయలేదో అతడు అమృతబోధను గ్రోలలేదు- లక్ష్యార్థము ఎట్లన గురువర్యుని శ్రీపాదము అనగా ఏకపాదము, అఖండపు గురుస్వరూపము, గురుపథము, కేవలాత్మ స్వరూపుడైన పరమ పురుష స్థానము నెరుగ జాలడు- ఇందుకు ఉత్తమ పురుషుడే యోగ్యుడు యెట్లనగా క్షర-అక్షర-ఉత్తమ - పరపురుషులలో సద్గురువు పరమపురుష కేవలాత్మ స్వరూపుడు - అతని శిక్షణలో శిష్యుడు మొదట క్షరాక్షరపురుషద్వంద్వ పదముల జాడదెలసి అనగా జీవేశ్వర రూపములైన తత్‌పదత్వంపదముల చేత లక్షింపబడిన ద్వంద్వ పదముల పురుష ప్రకృతలు, శివ శక్తులుగా దెలిసి - ఇది అవిద్యా మాయా వరణలతో రాకపోకలుగలిగి యున్నవని వీటి నుండి విముక్తి పొందుటకు ఉపాధి ద్వయదోష ఆవరణ రహితమౌపదవి ఉత్తమ పురుష స్థానమని ఇది సద్గురువు కృపాకటాక్షము ద్వారా మాత్రమే సాధ్యము-అందుకే లక్షణయుతులై వినువారికి కనువారికి తనలావెరిగించు-అనగా తన నిజస్వరూప జ్ఞానము కలిగించును. ఆస్వరూప నిజస్వరూపజ్ఞాన మెరుకపడనంతవరకు-జనన మరణభ్రాంతి తొలగదు. అప్పుడెవార లెప్పుడు గంటే అంతవరకు ఎన్నివిన్నా ఎన్నిచదివినా కీలుదెలియని చదువగును- బ్రహ్మానంద స్వరూపుడు, పరమసుఖమును ప్రసాదించువాడు, కేవలజ్ఞాన స్వరూపుడు క్షరాక్షర ద్వంద్వములకతీతుడు, తత్‌త్వం, పదములకతీతుడు అసిపదము చేతలక్షింపద గినవాడు, ఏకస్వరూడుడు, ఆఖండ గురుస్వరూపుడు అచలుడు, సర్వసాక్షియైన సద్గురువుచే-శిష్యుని ఉత్తమ పురుషునిగా ద్వయ దోషరహితునిగా తీర్చిదిద్ది, పరమపురుషుని జాడయెరుకజేయును. గురుని శిక్షణలేక నిజగురుబోధ యందలిగురికుదరదు- అందుకే నిత్యానిత్య వివేక జ్ఞానములేనివారు

ఈ పుస్తకమును యెవరైన చదివినా, తాను చదువుకొన్న అందలిఅంతఃరార్థము గ్రహించలేక ఆదరిదాపులలో నిలువకుండా పోవుదురు. ఎందుకనగా ఇది పరమగోప్యమైనది. దీనిని యెవ్వరు యెరుగజాలరు- సద్గురువుద్వారా జ్ఞానోదయము నొందిన వారికే, గురుసూచన పోందిన వారికే ఇందలిగోప్యము తెలియును. ఇతరులు దెలియలేరనిభావము.

22. గ్రంథసమాప్తి

101 కం॥ ఎరుక నెరుంగని బయలులో - గురుదును శిష్యుందు వారి
గొడవయునే-మీ కెరిగించినవన్నియు- మీరెరిగిన వన్నియును-
మీర లేనునుల్లక్కీ= వుల్లక్కి తానెప్పుదుల్లక్కీ=మరియింక
మాటాడ మాటె లేదాయాను - సరిపాయ సరిపోతె
సరిపాయసరి - మీరలేనునుల్లక్కీ=ఉల్లక్కి తానెప్పుదుల్లక్కీ ॥292

భావము : మూలంలేని యీగుర్తెరిగే శరీరమేమిలేని అచల పరిపూర్ణ పరబయలందు గురువును శిష్యుదును వారిరువురి యొక్క సంవాదమును, నేమీకెరిగించినవన్నియు, మీరలెరిగిన వన్నియు, మీరు నేను అంతావుత్తదేనని లేనెరుకయొక్క గొడవలేనని తెలియవలెను- సర్వము స్వప్నతుల్యమని తెలిసిన యెడల అంతా లేనిదిగానే తెలియును- అక్కద మాట్లాడుటకు నేనుగాని, వినేదానికి మీరుగాని ఇద్దరము మూలము లేని వారమని తెలుసుకొని సరిపుచ్చుకొంటే సరిపోవును.



కందపద్యములు

102 కం॥ ఈకల కందములను వినుదో కలనరులార-మీకు వొప్పిదమైనన్-
నేకల గనుక రచించితి-యాకల మోక్షమును జెందనగు నివి
వినినన్ ॥ 1

భావము : ఓకల నరులారా స్వప్నతుల్యమైన ప్రపంచసంబంధమనుజులారా తమకు ఈ స్వప్న ప్రపంచమందు పుట్టితిమి, వ్యవహరించుచుంటిమి- చనిపోవుదుము అనె భ్రమచే పీడింపబడుచున్నారు- ఈనామరూ పాత్మికమైన ఈ ప్రపంచము స్వప్నమని నమ్మి వ్రాయబడిన మీ కంద పద్యములను స్వప్నమన్న నమ్మకముతో మీరు చదివిన ఎడల కంద పద్యములను స్వప్నమన్న నమ్మకముతో మీరు చదివిన ఎడల పుట్టితిమి మృతినొందుదుము తిరుగా పుట్టుదుము అనె భ్రమ మోక్షముజెందును అనగా నశించును.

శృతి=**నిత్యానిత్య విచారాదనిత్య సంసార దుఃఖ విషయ సమస్తక్షేత్ర మమతాది సమస్తబంధ సంకల్పక్షయోమోక్షః=** ఈనాడు రూపాత్మకమైన ప్రపంచము స్వప్న మన్నందులకు శృతి=**స్వప్నే ప్రతీయమానాని రూపానియథాతదా సర్వచరాచరం**=సర్వసార పూర్ణోపనిషత్=

103 కం॥ మాటలేనట్టిబయలున మాటగలిగె ననుట వినుట మాయగ
దయ్యా- మాటమాయైతె మానెను-మాటను మాట్లాడి
మనముమానుద మవలన్ ॥ 2

భావము : మాటలేనట్టి బయలందు మాటకలిగినదనుట వినుట రెండు మాయెగదయ్యా శృతి= **"ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసతీత్"** అను ఐతరే యోపనిషత్ ప్రామాణికము ప్రకారము మొదట సృష్టి లేని బ్రహ్మమందు సృష్టి కలిగిన దనడమే తప్పు - కలిగినదన్నమాట తప్పయినప్పటికిన్ని- సృష్టిని గురించి అనగా మన పుట్టుకను గురించి విచారణ చేసిన పిమ్మట-మనము పుట్టలేదనె నిశ్చయము గురుముఖతా నిశ్చయమైన వెనుకను- మనము పుట్టనే లేదని నమ్ముదము.

104 కం॥ కదలడట పరమ పురుషుడు - కదిలిక మాయయట యిట్టి కదిలిక కేదో మొదలన పెద్దలు బల్కిరి-కదలనిదే కలదు లేదు కదలిక యనుచున్॥31

భావము : కదలిక లేనివాడు పరమపురుషుడట అనగా చావుపుట్టకలు లేనిది **"షడూర్మిరహితంశివం"** చూడర యీ బ్రహ్మము ఎడతెగక నున్నది యాడజూచిన బ్రహ్మమూ- చూడరాయీ బ్రహ్మమెప్పుడు జోడులేనిది, నామరూపము నాడు నేడనరాక నిరతము గూఢముగ గురురూపమైనది= ధరణిలో భాగవతకృష్ణుడు పరమపదమును సీతారామస్వామి చేగని - సరగునను వినులక్ష్మణాఖ్య తిరిగి జన్మమురానె రాదనె=పరబ్రహ్మ సూర్యుని వంటిది స్వయం ప్రకాశము, నేను లేనిది దేహం లేనిది, నేనునూ ఉపాదుల నెరుగనిది- యెరుక మరుపులు లేనిది- నామమురూపము లేనిది - యేమి అనుకోనిది- ద్వంద్వము త్రిపుటులు కానిది ఉపమాన రహితమైనది - ఇదె నిజగురు ఉపదేశము- మూలంలేని యీ గుర్తెరిగే శరీరం ఏమీలేదూ=నేను నీవుతాను లేనిది- అని భాగవత కృష్ణ ప్రభు వాక్యము =గురుస్వరూపమునే మొదట లెస్స వుండ జూడవలె- అది గురుడూ సూచనచేయవలెను. శిష్యుడు లెస్సవుండజూడవలె- యెరిగిన యెరుక గురుదక్షిణ ఇవ్వవలెను- అంతవరకు ప్రయోజనములేదు= చావుపుట్టుకలు లేనిది పరమ పురుషుడగు అచల పరిపూర్ణ పరబ్రహ్మమని - చావు పుట్టుకలు కలది ఆత్మ సంబంధమైన ప్రపంచమనిన్ని-ఆత్మను మొదలు ఏమని పరమ పురుషునందు విచారించగా జగద్రూపకమైన ఆత్మమూలము యేమిలేదని - పరబయలే సత్యమని- మూలము లేకనె వచ్చిన నీలీలలు నీవెజూచుకొని నీవెమురుతువు-నీకీబయయలున్నదని దెలసితె సూచనైతె- నీలెమిని నీవెరింగి నిలువవుకుణ్ణా అన్నారు పెద్దలు.

105 కం॥ పురుగుక్కు స్థంభంబును కొరికినదన-వీతిహోత్రుగొని మ్రింగె చెదల్ -ధర నవినను మాయాసతి హరినీ-చీకాకుగయొనర్చె ననవినదగునే ॥ 32

భావము : పురుగు ఉక్కు స్తంభమును తొల్చినదనుట-అగ్నికిచెదలు పట్టి అగ్నిని మ్రింగిన దనుట ఈ ధరన్ నిజమైనచో-హరిని మాయాసతి చీకాకు యొనర్చె ననుట నమ్మవచ్చు-యదార్థమైన అచలపరిపూర్ణ పరబయలగు పరమపురుషుని- మాయాసతియగు మూల ప్రకృతియగు ఆత్మయందు ప్రతి ఫలింపజేసుకొని నామరూపములతో ఉపాదికితెచ్చి ఈ జగద్రూపకమైనదని నమ్మవచ్చును- ఇవి నమ్మకూడని మాటలు.

106 కం॥ హరియందు దోచు విశ్వము - నరస్వప్నము వంటిదనిరి
నానాజనముల్- సురస్వప్నమువంటిదియనె - స్థిరమతిశివరామ
నామ దీక్షితులు ధరన్ ॥ 33

భావము : హరియందు దోచు విశ్వము నరస్వప్నము వంటిదన్నారు నానా జనముల్- హరియనగా శుద్ధబ్రహ్మము నందు లేనిదెవున్నట్లుగా కనబడుచున్న ప్రపంచమును జనులకు కలిగిన స్వప్నము వలెనని ఆత్మానాత్మ విచారణ పరులన్నారు- అనగా పరిపూర్ణమందు లేక తోచిన యెరుకను నరస్వప్నము వంటిదన్నారు అనేకులు- నరస్వప్నమునకు స్మృతియో సంస్కారమో ఏదో ఒక మూలముండును- పరిపూర్ణమందు యెరుకకుమూలములేదు- దానిని సురస్వప్నము వంటిదన్నారు శ్రీ శివరామ దీక్షితులు- ఆత్మానాత్మవిచారణ పరులగు పామరజనులకు శరీరము కలదు గానీ వారికి స్వప్నము రావడము సహజము- దేవతలకు అనగా అశరీరవునికి గలిగిన అచలపరిపూర్ణభావజ్ఞులకు శరీరమేలేదు గనక స్వప్నమురాదు- వారు మొదట సృష్టిలేదనే నిశ్చయంగలిగి, నరస్వప్నమువలె ప్రపంచమున్న దనుకొనరు.

107 కం॥ సురలందు దోచు స్వప్నము - హరియందున దోచువిశ్వమా-
సురలహరిన్ యెరిగిన-కల విశ్వము తామరుగవె
తమలేమినెరిగి యతిబిడియమునన్ ॥ 34

భావము : ఆశరీరులగు దేవతలందున వున్నట్లుగాతోచు స్వప్నము - అచల పరిపూర్ణపరబయలందు దోచు విశ్వమున్నూ - ఆదేవతలను పరిపూర్ణమును తెలుసుకొనిన- ఆస్వప్నమున్నూ ఆవిశ్వమున్నూ అశాశ్వతమని తెలిపి- తమ వునికి భ్రాంతి మాత్రమని - బిడియముతో నశించిపోవునని భావము- దేవతలకు శరీరమే లేనందున స్వప్నమే లేదనియు - ఏకమేవ అద్వితీయం బ్రహ్మ అనుశృతి ప్రకారము ఒక్క బ్రహ్మపదార్థము తప్ప రెండవదైన ప్రపంచము లేదనియు తెలుసుకొన్న - స్వప్న ప్రపంచములు రెండు - అతిబిడియము చేత తమవునికి లేక పోవుట నిశ్చయము తెలిసి తాము నశించునని భావము

108 కం॥ కల నీకు జగముకంతట గలబయలుకు-గలిగియున్న ఘనమగు
తిప్పల్ కలయగని - మేలుకని యాకలవలె మేలుకనుజూచి -
కదలుముళ్లక్కీ ॥ 44

భావము : శిష్యానికే స్వప్నముచే జగత్తుతో చుచున్నది - అంతటానిండియున్న పరిపూర్ణ పరబయలందు స్వప్నతుల్యమైన నీవున్నూ జగత్తునూలేవు-నీకున్న జగత్తుకున్నూ గల విశేషకష్ఠముల కలయగని లేనట్టుగా నిశ్చయము పొందుటే మెలుకువ మేలుక అనగా కలలేనిఛందము విధము నీవును సద్గురు కటాక్షమున మెలుకువ పొంది ఆకలరీతిగా నీవులేనని లేక పోవుటమే ధృడము. "శృతి" **బ్రహ్మావిశ్వం ద్వయం మిధ్యా ఇతి నిశ్చయమేనహి**

109 కం॥ బయలెపుడు పుట్టి గిట్టదు-బయలెప్పుడు ముట్టుకోదు
బ్రహాండంబున్-బయలెప్పుడు నన్నెరుంగదు- బయలెప్పుడు
జేయబోదు పనులెవ్వైనన్ ॥ 60

భావము : బయలెప్పుడు పుట్టిగిట్టదు=అనగా పిపీలికాది బ్రహ్మము వరకు, బ్రహ్మము తప్ప, సర్వమూ అన్ని పుట్టిగిట్టు చున్నవని తెలియుచున్నది- బ్రహ్మమూ మాత్రము స్వయంభూః తనకై తానేతోచినదని అదె దైవమని పరబ్రహ్మమని అన్నారు- అదె సృష్ఠి చేయుటకు విరాట్‌రూపము జగదాకారము ధరించి అందు విశ్వాండ పిండాండములందుజీవజఢచేతనములుగా మారినదని అట్లుపుట్టినది గిట్టక మానదు- అచల ఋషుల చేత నిర్ణయింపబడిన బ్రహ్మము మాత్రము పుట్టగిట్టబోదని తెలియవలెను.

కం॥"దేహాకారముగానిది ఆహంభావములేనిది అఖిలజనులుదా"

భావము : 2. బయలెప్పుడు ముట్టుకోదు బ్రహ్మాండంబున్=దీని నిర్ణయమెట్లనగా మతాచార్యులు నిర్ణయించిన దైవము అష్ఠప్రకృతులచే, పిండ బ్రహ్మాండములు నిర్ణయించి వాటియందుతానుండి ముట్టుకొని బ్రహ్మాండమునకు సత్తానిచ్చి సృష్ఠిస్థితి లయాదుల చేయుచున్నాడని, తానధిష్ఠానముగా నుండి నామరూపరహితమై కండ్లు లేకనే చూడగలదని, శ్రోత్రములు లేకనెవినగలదని, నోరులేకనె మాట్లాడగలదని అనేక శృతుల ద్వారా తెలియజేశారు- అచలఋషులచే నిర్ణయింపబడిన పరిపూర్ణ పరబయలు బ్రహ్మాండమునంటుకోవడముగాని, సత్తా ఇచ్చుటగాని, అధిష్ఠానముగా వుండుట గాని చేయబోదు.

కం॥ "సామర్థ్య మేమిజూపదు- కామక్రోధాదికములగలియదనిశమే బాము"

భావము : 3. బయలెప్పుడు నన్నెరుంగదు-కం॥ నేనెవ్వడనను జీవుడు - నేనేనను శివుడు యీరెండునకన్ తానుందు అచలము

4. బయలెప్పుడు చెయ్యబోదు పనులెవ్వైనన్=పిండాండాధిష్ఠానమైన ప్రత్యగాత్మ స్వరూపుడు జీవుడు, జ్ఞానేంద్రియములచే విషయ పంచకము తెలుసుకొని అంతః కరణమునందుంచి అంతఃకరణ స్వప్రకాశంబైన తెలివిచే యుక్తా యుక్తముల నెరిగి, కర్మేంద్రియములచే విషయ నిర్ణయము చేయజాలక 84 లక్షలరకముల జీవోపాదులయందు జనించుచుందును. బ్రహ్మాండాదిష్ఠాన స్థానమున పరమాత్మ స్వరూపుడైన ఈశ్వరుడు జీవుల కర్మాను సారము ఫలము లిచ్చుటకు 24 గంటలకాలము కర్మాచరణము నందుంటున్నాడు- అచల పరిపూర్ణ పరబయలు ఇట్టి పనులెవ్వియుగూడా చేయబోదు.

110 కం॥ బయలనిన నిత్యవస్తువు-బయలన నొక రీతినుండు-
బ్రహ్మాండములో - బయలనినకండ్లబడనిది- బయలన
బ్రహ్మాండమవలబరగెడిది సుమీ ॥ 61

భావము : 5. బయలనిన నిత్యవస్తువు - కాలత్రయసాక్షిగా, అవస్థాత్రయసాక్షిగా, ప్రత్యగాత్మ నిత్యము నిలకడలేక రాత్రింబవళ్లు తిరిగినటుల, ఏనుగు తొండము ఎప్పటికి కదులునటుల చలించుట వల్ల అనిత్యమనిచెప్పబడును- అచలపరిపూర్ణబయలు ఎట్టి మార్పులు చెందక యేవుపాదిలో చేరక కదిలికయేలేక అచలమై నిత్యమై వున్నదిగాన బయలనిన నిత్యవస్తువు.

6. బయలన నొకరీతినుండు బ్రహ్మాండము లోనన్=జీవజగదో పాదులకు మూలమైన గురుపరమాత్మ విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృతులుగాను బ్రహ్మాండము నందును- విశ్వతైజస ప్రాజ్ఞులుగా పిండాండమందు పరిణామము పొందుచూ, అనేకరీతులుగా, బ్రహ్మాండములో రాత్రి పవలు తిరుగునటుల బహురీతులుగా నుండును. అచలపరిపూర్ణపరబయలు ఏమార్పులు చెందక ఏకరీతిగవుండును.

7. బయలనిన కండ్లబడనిది=అంతఃకరణ పరిణామమగు శ్రోత్రత్వక్ చక్షుజిహ్వా ఘ్రాణములచే శబ్ద స్పర్శరూప రస గంధ విషయవస్తు సముదాయమునే తెలుసుకొనగలదు - తన్మాత్రరహితమైన అచల పరిపూర్ణ పరబయలునెట్లు

తెలుసుకొన గలదు. దానికి జ్ఞానేంద్రియములు గాని దాని సూక్ష్మపరిణామమైన అంతఃకరణముగాని దాని మూలమైన గుర్తు చేతన బ్రహ్మముతో గాని తెలుసుకొన సాధ్యము కాదు.

8.బయలన బ్రహ్మాండమవల బరగెడిది సుమీ=బయలన బహి ప్రదేశము అదిభూమికి బయట, జలమునకుబయట, అగ్నికిబయట, వాయువునకుబయట, ఆకాశమునకు బయట సూత్రాత్మ, సూత్రాత్మకుబయట అధిష్ఠాన చేతన బ్రహ్మము బయలుగా వున్నదని, ఒకదానిచుట్టూ ఒకటిబయలుగా వున్నది - ఈ బయలుగా వున్నది- కావున బయలు అనునది బ్రహ్మాండములో అంతటాములుగ్రుచ్చుటకు సంధులేక యీ బయలుగా వున్నది ఈ బయలుకే గురుమూర్తి సూచన జేయునది- చూపించెబయలు కాదు ఇది. ఇది ఒకదాని బయటనున్న మరియొక దానిలోపట యున్నది- కావున శిష్యునికి సంశయ రహితముచేయుటకు అతనికి మొత్తము ఆవరణలు ఖండించి తీసివేసి, బ్రహ్మాండమవలకు తీసుకొని వెళ్లి సూచనజేయును- కనుక ఇంతవరకుమనము అనుకొన్ని బయలు బ్రహ్మాండములో వున్నది- ఈ బయలు వుత్పత్తి స్థితిలయాదులకు మూలకారణమగుచున్నది. కావున గురుమూర్తి దయకు పాత్రుడైన శిష్యుని తన గురుసత్తాచే ఉపాయముచే బ్రహ్మాండమువలకు తీసుకొని వెళ్లి నిజబయలు సూచన జేయును.

111. కం॥ బయలనిన నేను లేనిది-బయలనిన నుపాధిగానబడనిది
యెపుడున్ - బయలనిన పలుకులేనిది - బయలిట్టిదియనుచు
దెలియబడదెవ్వరికిన్ ॥ 62

భావము : 9. బయలనిన నేనులేనిది=కం॥పిండ బ్రహ్మాండంబులు రెండును యా ఖండములు నాల్గుగూడి యఖండంబగు యెరుకరూపు అట్టి అహంరహితమే పరిపూర్ణ పరబయలు

10 బయలన ఉపాదిగానబడనిది=యెరుక జీవుడుగానున్న పిండాండ ఆవరణలో స్థూలశరీరము ఉపాదిగా కర్మలు చేయుచున్నాడు. విశ్వాండములో ఈశ్వర రూపమున పంచభూతముల సమూహముతో సృష్టిస్థితిలయ విస్తీర్ణ ఆకర్షణలు

చేయుచున్నాడు. బ్రహ్మాండములో బ్రహ్మము పంచాకాశ ఆవరణములు ఉపాదులుగా పొంది సాక్షిరహావముగానుండి యెవరెవరి కర్మ అనుసారము ఫలములనిచ్చుచున్నాడు అతీతగురుపదమందు స్వయం ప్రకాశముగా ప్రకాశిస్తూ వుత్తమ పురుషుడై సర్వసాక్షియైవుంటున్నాడు-పరిపూర్ణ పరబయలు కేవల నిరావరణమై ఏవుపాదులుగాక కేవల నిశ్శబ్దమై ఈ వుత్తబట్టబయలై యున్నది.

11 బయలనిన పలుకులేనిది="**ఆకాశగుణశ్శబ్ధో నిశ్శబ్ధో బ్రహ్మముచ్యతే**" ఆకాశము శబ్దగుణము కలది- ఈ శబ్దముపరా పశ్యంతి మధ్యమ వైఖరి అని నాలుగు విధములు ఇందు పరావాగ్రూపమైన బ్రహ్మము లేనిదె. ఇట్టి శబ్దరహితమె పరిపూర్ణ పరబయలు.

12.బయలిట్టిది యనుచు తెలియబడదెవ్వరికిన్=కర్మజ్ఞాన నిర్మితములగు మహాపురుషులకు సైతము పరిపూర్ణ పరబయలు ఇట్టిదని తెలియబడదు.

112. కం॥ ముడిబడి కర్మము జ్ఞానము విడువక - నారెండు వెలసె విశ్వ మననదే - కడువేడ్క బయలుగనెనా ఘడియైనను నిల్వలేక కల్లైపోవున్ ॥ 67

భావము : జ్ఞానకర్మల యొక్క ముడి అనగా శిరస్సుపై భాగమునుండి పెద్ద మెదడు పై భాగములు క్రిందికి ఆజ్ఞాచక్రమునకు వచ్చుటలో జ్ఞానము మనసు బుద్ధి చిత్త అహంకారములతో కూడిక జ్ఞానమనబడును- హృదయమునుండి క్రింది భాగమునకు వచ్చునని కర్మమార్గము, వాక్కుపాణి పాద గుహ్యాగుదములను కర్మేంద్రియములు. ఈముడి నాళ్లముడి. దీని ప్రతిబింబమే నేత్రము - ఈవిషయములు అనగా బ్రహ్మ "**అహంబహుశ్యం**" అను బ్రహ్మాసంకల్పము ఈ స్పందనములనుండి కలిగిన సప్తరంగులు - మనము భుజించిన ఆహారము జీర్ణమై సప్తధాతువులుగ మారి దేహికావరణమైదేహ మాయెను. పాదాది మస్తక పర్యంతముల నిండి ప్రకృతి బేధంబుల ప్రభలమైనది.

అనగా ఆరెంటి మధ్య ప్రదేశము అనికాదు అఖండము అనగా ఎచ్చట తెంపులేకుండా ఏకానేకములు కాకుండా సంపూర్ణముగా వున్నది - పరిపూర్ణ పరబ్రహ్మము అనగా యెరుకవున్నచోటున కూడా యెరుకలేక పరిపూర్ణమే నిండివున్నది - దానిని నీవు యెరుకతో వుండగానే గురుబోధచేత - దృష్ట ద్రాష్టాంతికములచేత యెరుకలేని వుత్తపరిపూర్ణమే వున్నదని దృఢపరుచుకొని నీవులేవని లేకుండవలెనని, ఇది కేవలము గురుసూచన మాత్రము తెలియవలెను. అన్యదా అలవికానటువంటిది.

కం॥ "గురుశిష్యుల లక్షణములు -గురుశిష్యుల బోధరీతి - గురుగీతార్థం"

కం॥ "కోటివిధంబుల జెప్పిన చేటోదవేటి తనదుపూర్వ"

"శృతి॥ యాదృశీ భావనయత్ర-తాదృశీభవతి నిశ్చయమ్"

ఆచార్యుని కరుణయే తీర్థము

ఆచార్యుని సమ్మతమే ప్రసాదము

114 కం॥ ప్రకటమగు బింబమందున, ముకురము ముకురస్థ బింబములు
లేవెపుడున్-ముకురంబు వలన బుట్టును-ముకురస్థము
దానివలన ముకురము దోచున్ ॥ 138

భావము : ముకురము =అద్దము, అనగా అంతఃకరణ సంబంధమైన శరీరములున్నూ = ముకురస్థబింబములు - శరీరములోపట బయట వ్యాపించియున్న ఆత్మచైతన్యమున్నూ=ఎప్పుడున్ =యేకాలమందును, ప్రకటమగు=అంతటను వ్యాపించినిండియున్న= బింబమందున=శరీరముల వలన, ముకురస్థము=అంతరాత్మ, పుట్టును=తోచును, దానివలన = అంతరాత్మవలన, ముకురము=అద్దమనెశరీరము తోచును.

అంతట నిండియున్న పరిపూర్ణమందు శరీరాత్మలు యేకాలమందును లేవు=శృతి=**ఈశ్వరత్రయ రాహిత్యం-లోకత్రయ మభావతః-నాత్మంచరాహిత్యం-తుర్యశాస్త్రేషుశాసనాత్=** శరీరము గలిగిన చోట ఆత్మకలుగు చున్నది- ఆఆత్మ వలన శరీరము తెలియుచున్నది.

శృతి= జ్ఞానమధ్యే జగద్భ్రాంతి - పూర్ణమధ్యేజగన్నహిః
నహిజ్ఞానాధికం సర్వం- జ్ఞానమాత్మస్వరూపకం = తుర్యఉపనిషత్

ముఖ్యమైనవి కొన్ని

115 కం॥ ఈ చెప్పిన గురుబోధను-తాచెవినిడి బయలుగాంచి తనలేమి -
నిజంబై చనియె శిష్యు-డప్పుడు లేచెను గురుడవల మాటలేదా
మీదన్ ॥ 253

భావము : అచల పరిపూర్ణబోధలోని మర్మధర్మములు సద్గురువుచే చెవినిడిన సచ్ఛిష్యుడు పరమానంద భరితుడై ఉత్తబట్టబయలైన పరశివతత్త్వములో తన ఉనికి లేదని గుర్తించి నేను అసత్యమని నిశ్చయించుకొని వెళ్లిపోయెను. అటుతరువాత వెంటనే గురుడు ఏమియు మాటలాడక మౌనముతో తాననెయావరణమును విడిచి తానులేకుండెను.

116 కం॥ పాటసుమీభక్తులకిది- బాటసుమీబోధజెంద భ్రమరాకుండన్-
కోటసుమీ - కందములనుతోట సుమీ దీన్ని తొలగ ద్రోయక
వినుడీ ॥ 258

భావము : భక్తజనులందరికి పాడుకొనుటకు సంతోషముకలుగ జేయుటకుపాటవంటిది-జననమరణ భ్రాంతి రహితము నొందుటకు చక్కని బాటవంటిది-తిరిగి భ్రాంతిలోమునగ కుండుటకు కోటవంటిది-కందపద్య ఫణితిచే తృప్తిని కలుగజేయు తోటవంటిది ఈ కందపద్యములు - కనుక ఈ పద్యములను నిరసించక సద్గురుని నోట విని చదువుకొనవలెనని భావము

117 కం॥ పరమహంసాశ్రమధరుని-పరిపూర్ణపుబోధ వాని పనులు
సమమె-వార్నెరిగెరుగక నుతి నిందలు గరపిన-తత్పలము
ప్రజలకగు నిజముసుమీ ॥ 253

భావము : పరమహంసాశ్రమధరుని, పనులు పరిపూర్ణప్రబోధజేయు అశరీరుని పనులు సమమౌనా-కావుగదా ! అయితె లోకములోని ఇతరమార్గస్థులందరు పరమహంసా శ్రమధరుని గుర్తింపుజేసి నుతించి, వారివేష ఆడంభరణములకు భ్రాంతిజెంది పరిపూర్ణప్రబోధ గురువులు వేషధారులుగా కాక రాజయోగ

ధర్మపద్ధతిలో వుండుటను. జూచి వారిని గుర్తించక, వీరలేమి గురువులని నిందింతురు. పవిత్ర అంతఃకరణ శుద్ధిగలిగిన వీరల ఉనికిని ఎరగక కించపరచిన-తత్ఫలము ప్రజలకగును. ఇది ముమ్మాటికి నిజము అని భావము.

118 కం॥ ప్రతి దినము జదివి యెవరీ-ప్రతినర్చన చేతు రట్టీప్రజలకు
బోధ- స్థితి కుదురగలదు-గురుకృప కతిపాత్రులు వారు వారి
కడ్డము గలదె ॥ 260

భావము : ప్రతి దినము నెవరీ అచలబోధ చదివి అట్టి ప్రబోధనిర్ణయము ప్రకారము ప్రతి నర్చన జేతురో అనగా కర్తృత్వ రహిత కర్మాచరణ పరులై యుందురో అట్టి వారికి అచలబోధ స్థితి కుదురగలదు.

అట్టివారికి పరిపూర్ణము పట్టువడి గురుకృపకు అతి పాత్రులై ఇహపర సంసార బంధముల నంటక జననమరణభ్రాంతుల కతీతుడై యుండునని భావము.

సమాప్తము

